ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
ప్రకాశం
శుక్రవారం 12, ఏప్రిల్ 2024


భక్తి శ్రద్ధలతో రంజాన్



శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు

ముస్లింలకు అతి ముఖ్యమైన రంజాన్ పండుగను వారు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. బుధవారం సాయంత్రం నెలవంక దర్శనంతో గురువారం రంజాన్ పర్వదినంగా ముస్లిం పెద్దలు నిర్ణయించారు. దీంతో ఉదయం నుంచే జిల్లావ్యాప్తంగా మసీదులు, దర్గాల వద్దకు ముస్లింలు పెద్దసంఖ్యలో చేరుకుని ప్రార్థనలలో పాల్గొన్నారు. ఆయా మసీదులు, దర్గాలకు చెందిన ఇమాంలు వారితో ఖురాన్ పఠనం చేయించారు. ఈ సందర్భంగా చిన్నా పెద్దా వయోభేదం లేకుండా అందరూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అదేవిధంగా పేద ముస్లింలకు వారి శక్తికొద్దీ దానాలను చేశారు.

-ఒంగోలు (కల్చరల్)



ఒంగోలు ఈద్గాలో నమాజ్ చేస్తున్న ముస్లింలు

దర్శిలో డిష్యుం..డిష్యుం

వైసీపీ నాయకుల మధ్య వివాదం

అభ్యర్థి సమక్షంలోనే మాజీ ఎంపీటీసీపై దాడి

దర్శి ఏప్రిల్ 11 : మండలంలోని జముకులదిన్నె గ్రామ వైసీపీ నాయకుల మధ్య వివాదం ముదిరి గురువారం గొడవకు దారితీసింది. దర్శిలోని వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సమక్షంలోనే ఈ ఘటన జరిగింది. స్థానికుల కథనం మేరకు.. ఎన్నికల విషయమై చర్చించేందుకు జముకులదిన్నె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గోరంట్ల చినకోటేశ్వరరావు, గోగినేని శ్రీనివాసరావు, మాగం రామారావు, బీరం వెంకటేశ్వరరెడ్డి తదితరులు దర్శిలోని వైసీపీ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ బూచేపల్లి ఇరు వర్గాలతో మాట్లాడుతుండగా వెంకటేశ్వరరెడ్డి అనే యువకుడు ఎంపీటీసీ మాజీ సభ్యుడు గోరంట్ల చినకోటేశ్వరరావుపై దాడిచేశారు. ఈ ఘటనతో నాయకులు ఉలిక్కిపడ్డారు. అభ్యర్థి శివప్రసాద్ రెడ్డి అతనిని మందలించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈఘటన తీవ్ర చర్చనీయాంశమైంది.

ఇదేం పోలీసింగ్

బరితెగించిన అధికారపార్టీ నాయకులు

వంతపాడుతున్న పోలీసులు, అధికారులు

దాడులకు పాల్పడిన వారిపై దాటవేత ధోరణి

బాధితులపైనే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

రిమ్స్‌లో అద్దాలు పగులకొట్టడంపై మరో కేసు


ప్రభుత్వ ఆస్పత్రి వర్గాలపైనా వైసీపీ ఒత్తిళ్లు

ఒంగోలు(క్రైం), ఏప్రిల్ 11 : ప్రచారంలో వలంటీర్ ఎందుకున్నారని ప్రశ్నించినందుకు సామాన్య కుటుంబాన్ని చితకబాది కౌంటర్ ఎటాక్ చేయడం నగరంలో చర్చనీయాంశంగా మారింది. బాధితులతోపాటు వారికి అండగా ఉండేందుకు వచ్చిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఒంగోలులో బుధవారం రాత్రి జరిగిన దౌర్జన్యకాండపై పోలీసులు తీసుకున్న చర్యలు విమర్శలకు తావిస్తున్నాయి. కొందరు పోలీసు అధికారుల ఒంటెత్తు పోకడలు, అధికారపార్టీ స్వామిభక్తి పారాయణం మితిమీరిపోయాయని అనడానికి రిమ్స్ రగడే ఉదాహరణ. వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు కావ్యారెడ్డి ప్రచార నిమిత్తం స్థానిక సమతానగర్ వెళ్లారు. అక్కడ హేమశ్రీ అపార్ట్‌మెంట్‌లో సీహెచ్ ప్రభావతి ఇంటికి వెళ్లగా వారి వెంట



రిమ్స్‌లో వైసీపీ మూకలదాడిలో గాయపడిన వారి వద్ద వివరాలు సేకరిస్తున్న పోలీసులు

వలంటీర్ సుజనప్రియ ఉన్నారు. వలంటీర్‌గా పనిచేస్తున్న మీరు రాజకీయ పార్టీల ప్రచారానికి ఎలా వచ్చారని కుటుంబం ప్రశ్నించింది. దీంతో వలంటీర్ 'నా ఇష్టం నేను ప్రచారం చేస్తాను, నేను పోస్టుకు రాజీనామా చేశాను. అయితే ఏంది' అంటూ ఆమె దురుసుగా సమాధానం ఇచ్చింది. అంతేకాదు మీకు పథకాలు ఎలా వస్తాయో చూస్తానంటూ ప్రభావతిని బెదిరించింది. అయితే తాము ఉద్యోగులమని, ఏ పథకం తమకు రాదని చెప్పడంతో పక్కనున్న వారు రెచ్చిపోయారు. అదేసమయంలో 38వ వార్డు కార్పొరేటర్ భర్త గోలి తిరుపతిరావు, వైసీపీ నేత గంటా రామానాయుడు, వర్దు శేషయ్య, తమ్మినేని మాధవి, బాంబుల సాయితోపాటు సుమారు ముప్పై మంది అనుచరులు ఒక్కసారిగా ఆ కుటుంబంపై దాడిచేసి గాయపరిచారు. అదేసమయంలో అక్కడకు చేరుకున్న టీడీపీ నాయకుడు మేడికొండ మోహన్‌రావుపైనా వైసీపీ మూకలు విచక్షణారహితంగా దాడిచేసి గాయపరిచారు.



రిమ్స్‌లో గొడవపై మరో కేసు

బాధితులకు చికిత్స చేయించడానికి వారిని తీసుకుని దామచర్ల రిమ్స్‌కు వెళ్లారు. కొద్దిసేపు తరువాత తమ కార్యకర్తలకు దెబ్బలు తగిలి ఆసుపత్రిలో ఉన్నారని బాలినేని శ్రీనివాసరెడ్డి తన అనుచరులతో అక్కడకు చేరుకున్నారు. దీంతో ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. బాలినేని, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి దౌర్జన్యంగా వార్డులోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. వందల సంఖ్యలో తన అనుచరులతో దూసుకురావడమే కాకుండా అక్కడ క్యాజువాలిటీ ప్రధాన ద్వారం వద్ద ఉన్న అద్దాలను పగులగొట్టారు. ఈ మేరకు జీజీహెచ్ సూపరింటెండెంట్ నాయక్ ఒంగోలు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్యాజువాలిటీ వద్ద అద్దాలు పగలడానికి కారణం వైసీపీ, టీడీపీ నాయకులు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా తమ విధులకు ఆటంకపరిచారని తెలిపారు.

ఒంగోలులో వైసీపీ రౌడీ రాజకీయం రోజు రోజుకు శ్రుతిమించుతోంది. బుధవారం రాత్రి నగరంలో టీడీపీ నాయకులతోపాటు, సామాన్యులపైనా దాడి చేసి, నానా బీభత్సం చేశారు. ఏకంగా రిమ్స్‌లోనే వీరంగం సృష్టించారు. పైగా ఆ పార్టీ నేతలు తిరిగి తెలుగుదేశం పార్టీ వారిపైనే కౌంటర్‌గా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించారు. దీనికి పోలీసులు వత్తాసు పలుకుతూ వారు ఫిర్యాదు ఇచ్చిందే తడవుగా కేసు నమోదు చేయడం విమర్శలకు తావిస్తోంది. ఇదంతా చూస్తుంటే దొంగే.. దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి

విచారణాధికారిగా దిశ డీఎస్పీ

సమతానగర్ వద్ద జరిగిన ఘటనపై ఇరువర్గాలు ఇచ్చిన కేసులు నమోదు చేశామని ఎస్పీ జి.సుమిత్ సునీల్ తెలిపారు. ఈ రెండు కేసులు సమగ్ర విచారణ కోసం దిశ డీఎస్పీని ప్రత్యేక అధికారిగా నియమించామన్నారు. అదేవిధంగా రిమ్స్ వద్ద జరిగిన ఘటనపై అక్కడ విధులలో ఉన్న డాక్టర్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒంగోలు వన్‌టౌన్‌లో కేసు నమోదు అయిందని, ఆ కేసుకు సంబంధించి చీమకుర్తి సీఐని విచారణాధికారిగా నియమించినట్లు పేర్కొన్నారు.

గాయపడ్డ వారిని పట్టించుకోకుండా..

దాడి విషయం తెలిసి ఒంగోలు టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. వారిని వెంటబెట్టుకొని ఎస్పీ సుమిత్ గరుడ్‌ని కలిసి దాడి గల కారణాలను వివరించారు. వైసీపీ నాయకుల వలన తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని ప్రభావతి కోరారు. అనంతరం రిమ్స్‌లో చేరి అవుట్ పోస్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే సమతానగర్‌లో దాడి చేసిన వైసీపీ మూకలు ముందుగానే రిమ్స్‌కు చేరి అడ్మిట్ అయ్యాయి. టీడీపీ నాయకులైన మేడికొండ మోహన్‌రావు, క్యాట్ రాము, దుర్గ, ప్రభావతి, మంత్రి శ్రీనివాసరావు, మరి కొందరు వచ్చి వలంటీర్ సుజన ప్రియ మరో ముగ్గురు యువకులపై దాడిచేసి కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు.. రక్తగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి కంటే ముందుగా వలంటీర్ సుజనప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాధితులపైన ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడం విమర్శలకు తావిస్తోంది. బుధవారం రాత్రి జరిగిన ఘటనపై మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. వలంటీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 36మంది టీడీపీ నాయకులపైన ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. అదేవిధంగా రక్త గాయాలతో ఆసుపత్రికి వెళ్లిన ప్రభావతి, మోహన్‌రావులు ఇచ్చిన ఫిర్యాదులకు సంబంధించి 30మంది వైసీపీ వారిపై దాడి కేసు నమోదు చేశారు. బాధితులు తీవ్రంగా గాయపడిన సరే వారి ఇచ్చిన ఫిర్యాదును కేవలం కొట్లాట కేసుగా పెట్టారు. అందుకు కౌంటర్‌గా వలంటీర్ ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్సీ, ఎస్టీ కేసుగా ఒంగోలు తాలూకా పోలీసులు నమోదు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఒంగోలు ఘటనపై ఎస్ఈసీ సీరియస్

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం



ఘటనలపై ఎన్నికల ప్రధాన అధికారి మీనాకు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నేతలు

వైసీపీకి అండగా నిలిచిన సీఐలు

భక్తవత్సల్‌రెడ్డి, లక్ష్మణ్‌లు

మీనాకు ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు

సింగరాయకొండ, ఏప్రిల్ 11 : ఒంగోలులో టీడీపీ నేతలపై వైసీపీ మూకల దాడి, రిమ్స్ వద్ద బుధవారం రాత్రి చోటుచేసుకున్న ఘటనలపై ఎస్ఈసీ సీరియస్ అయ్యారు. ఆ మేరకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆ దాడిని నియంత్రించడంలో ఒంగోలు తాలూకా, వన్‌టౌన్ సీఐలు భక్తవత్సల్ రెడ్డి, మర్రి లక్ష్మణ్‌లు వైఫల్యం చెందారని.. పైగా వైసీపీ నాయకులకే వారు అండగా నిలిచారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు టీడీపీ ఒంగోలు నియోజకవర్గ రిప్రజెంటేటర్ పొనకల అనిల్‌కుమార్ ఫిర్యాదు చేశారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన ఇరువురు సీఐలను విధుల నుంచి తొలగించాలని, దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు. గురువారం సింగరాయకొండ హైవేపై జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్ తనిఖీ చేయటానికి వచ్చిన మీనాను ఒంగోలు టీడీపీ బృంద సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఈసీకి ఆ వరుస ఘటనల గురించి వివరించారు. సమతానగర్‌లోని చప్పిడి ప్రభావతి కుటుంబ సభ్యులపై, అనంతరం మేడికొండ మోహన్‌రావుపై వైసీపీ చేసిన విచక్షణారహిత దాడిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ దాడిలో గాయపడిన వారిని తీసుకొచ్చి రిమ్స్‌లో వైద్యం చేయిస్తున్న తరుణంలో 400 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు రిమ్స్‌లోకి చొచ్చుకొచ్చారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ పోలీస్ సిబ్బంది ఉన్నా వారిని నియంత్రించలేదని, అలాగే సీఐలు భక్తవత్సల్ రెడ్డి, లక్ష్మణ్ దగ్గర ఉండి వైసీపీ మూకలను లోపలకు పంపించారని మీనాకు వివరించారు. ఆసుపత్రి అద్దాలను పగలగొట్టి, టీడీపీ నాయకులను అసభ్యకరంగా తిడుతూ రెచ్చగొట్టేలా నానా దుర్భాషలాడుతున్నా ఆపే ప్రయత్నమూ చేయలేదన్నారు. రిమ్స్ లోపల తమ పార్టీ నేతలు ఉన్న సమయంలోనే వైసీపీ నేతలను లోపలకు పంపించారని చెప్పారు. విధి నిర్వహణలో వైఫల్యం చెందిన ఇరువురిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మీనా స్పందిస్తూ జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సమిత్ సునీల్‌తో ఒంగోలు ఘటనపై మాట్లాడామన్నారు. ఎన్నికల స్టేట్ స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపిక్ మిశ్రా ఘటనపై పూర్తి విచారణ చేపడతారని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. టీడీపీ నేతలు కామేపల్లి శ్రీనివాసరావు, ఉండవల్లి రాము, బొద్దిపూడి శివప్రసాద్ పాల్గొన్నారు.

ఓట్ల కోసం మహిళలను అడ్డుపెట్టుకుంటారా

ఓటమి తెలిసి సానుభూతి కోసం ఇంతలా దిగజారాలా...!

బాలినేని విమర్శలపై మీడియా సమావేశంలో దామచర్ల ధ్వజం

పాల్గొన్న ఎంపీ మాగుంట

ఒంగోలు (కార్పొరేషన్), ఏప్రిల్ 11 : ఓటమి తప్పదన్న భయంతో ప్రజల్లో సానుభూతి పొందేందుకు ఆడవాళ్లను అడ్డుపెట్టుకుని దిగజారుడు రాజకీయాలు చేయడం బాలినేనికి అలవాటుగా మారిందని, మహిళలను అవమానించి, కించపరిచి మాట్లాడటం టీడీపీ సంస్కృతి కాదని టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ స్పష్టంచేశారు. ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎంపీ మాగుంటతో కలిసి మాట్లాడారు. ఒంగోలులో బుధవారం జరిగిన గొడవలకు వైసీపీ మూకలే కారణమన్నారు. సమతానగర్‌లో బాలినేని కోడలు ఇంటింటి ప్రచారం చేస్తున్న సంగతి కూడా తమకు తెలియదని చెప్పారు. తాము 21వ డివిజన్‌లో పార్టీ చేరికల్లో ఉండగా, తమ పార్టీ నాయకుడు మేడికొండ మోహన్‌రావుపై ఉద్దేశపూర్వకంగా దాడి చేశారని ఆయన అన్నారు. స్థానిక హిమశ్రీ అపార్ట్‌మెంట్‌లోకి ప్రచారం కోసం వైసీపీ శ్రేణులు వెళ్లగా, వారితోపాటు వలంటీర్ ఉండటాన్ని అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే ప్రభావతి గుర్తించి ప్రశ్నించారన్నారు. దీనిని అవమానంగా భావించిన వారు ప్రభావతి కుటుంబ సభ్యులపై దాడి చేయడంతో గందరగోళ పరిస్థితి నెలకొందని చెప్పారు. విషయం తెలుసుకున్న మోహన్‌రావు వారిని పరామర్శించేందుకు వెళ్లగా, ఒక్కసారిగా వైసీపీ కార్యకర్తలు ముప్పై మంది దాడి చేశారని ఆ విషయాన్ని అక్కడున్న వారందరూ గుర్తించారన్నారు. వాస్తవాలు తెలియకుండా నోరు పారేసుకుని మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. రౌడీయిజం చేస్తే ఓట్లు రాలుతాయని భ్రమలో బాలినేని ఉన్నాడని ఆయన అన్నారు. గత ఎన్నికల సమయంలో కమ్మపాలెం ఘటన వైసీపీ ట్రాప్ అని అన్నారు. రెచ్చగొట్టి ఘర్షణకు దారితీసేలా చేశారన్నారు. ఘటన జరిగే సమయంలో తాను ఒంగోలులో లేనని, తాను ఉంటే తమ పార్టీ వారికే సర్దిచెప్పి పంపేవాడినని చెప్పారు, అప్పుడు గొడవలు సృష్టించి, టీడీపీపై నిందలు మోపి, జనాన్ని నమ్మించి సానుభూతి పొందిన బాలినేని మరోసారి అదేతరహా కుల రాజకీయాలు చేస్తే ప్రజలు నమ్మబోరని ధ్వజమెత్తారు. సమతానగర్, రిమ్స్ వద్ద జరిగిన ఘర్షణలో వైసీపీ చేసిన అరాచకం ప్రజలు గమనించారన్నారు. తమ పార్టీ వాళ్లు బాలినేని కోడలిని అవమానపరిచారు అని నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమన్నారు. మహిళలను గౌరవించే సంస్కృతి తమదని చెప్పారు. అవసరమైతే తాను కూడా ఘటన జరిగిన ఇంటి వద్దకొస్తానని, తమపై చేస్తున్న ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు కూడా వాస్తవాలను గుర్తించాలని, ఇలాంటి గూండా పార్టీలకు ఓటు వేస్తే భవిష్యత్‌లో ఎదురయ్యే పరిణామాలు ఎలా ఉంటాయో ఒక్కసారి ఊహించుకోవాలని ఓటర్లకు సూచించారు. సమావేశంలో మునిసిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



టీడీపీ శ్రేణులపై వైసీపీ మూకల దాడి వీడియో చూపిస్తున్న జనార్దన్, పక్కన ఎంపీ మాగుంట

ఓటమి భయం వైసీపీని వెంటాడుతోంది

ఒంగోలులో ఘటనపై నారా లోకేష్ ట్వీట్



ఒంగోలు (కార్పొరేషన్), ఏప్రిల్ 11 : వచ్చే ఎన్నికల్లో పరాజయ భయం వైసీపీని వెంటాడుతోందని, అందుకే ఓ వైపు ఫేక్ ప్రచారాలు, మరోవైపు దాడులకు తెగబడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం తన ట్విటర్ ద్వారా పేర్కొన్నారు. ఒంగోలులో వైసీపీ ఎమ్మెల్యే బాలినేని, ఆయన అనుచరులైన వలంటీర్ల ఎన్నికల ప్రచారాన్ని నిలదీసిన టీడీపీ అభిమానులపై దాడికి దిగడం దుర్మార్గమైన చర్య అన్నారు. సమతానగర్ వాసులపై బాలినేని గ్యాంగ్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అక్రమాలు నిలదీస్తాం, నిబంధనలు ఉల్లంఘిస్తే నిలబెడతాం. సమాధానం చెప్పే దమ్ములేని పిరికిపందలే మహిళలు అని కూడా చూడకుండా ఇలా దాడులకు తెగబడతారని ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఎన్నికల అధికారులు బాలినేని గ్యాంగ్‌పై కేసు నమోదు చేయాలని, దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని లోకేష్ తన ట్విటర్ అకౌంట్ ద్వారా డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న అబ్జర్వర్ మిశ్రా, పక్కన కలెక్టర్, ఎస్పీ

ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు

స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్‌మిశ్రా

ఒంగోలుక్రైం,ఏప్రిల్ 11 : ప్రజలు ఓటుహక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా పేర్కొన్నారు. గురువారం శాంతిభద్రతల అదనపు డీజీపీ శంఖబ్రత బాగ్చీ, గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిలు కలిసి ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నోడల్ అధికారులు, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నియోజకవర్గాల నైసర్గిక స్వరూపం, భౌగోళిక పరిస్థితులు, పోలింగ్ స్టేషన్ల వివరాలు తెలియజేశారు. అనంతరం మిశ్రా మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా చూడాలని కోరారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈవీఎంల రవాణా భద్రత, సిబ్బంది సౌకర్యాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ ఆర్.గోపాలకృష్ణ, ఏఎస్పీలు కె.నాగేశ్వరరావు, శ్రీధర్‌రావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు పాల్గొన్నారు.

నేడు ఇంటర్ ఫలితాలు

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 11 : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్ష ఫలితాలు శుక్రవారం ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి ఫలితాలను విడుదల చేస్తారు. బోర్డు చరిత్రలో రికార్డు స్థాయిలో మూల్యాంకనం ముగిసిన వారానికే ఫలితాలు ప్రకటిస్తున్నారు. ఈ ఏడాది మూల్యాంకన కేంద్రాల్లోనే ఏ రోజుకా రోజు మార్కులు స్కాన్ చేయడంతో త్వరితగతిన ఫలితాలు విడుదలకు మార్గం సుగమమైంది. ఏప్రిల్ 4న మూల్యాంకనం ముగియగా 12న ఫలితాలు ప్రకటిస్తున్నారు.


పేర్నమిట్ట 41వ డివిజన్‌లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న విజయ్‌కుమార్


ఒంగోలులో ముస్లింలకు శుభాకాంక్షలు చెబుతున్న ఎంపీ మాగుంట


చీమకుర్తి ఈద్గా మైదానంలో నమాజ్ చేస్తున్న ముస్లింలు

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు


ఒంగోలు నగరం కొణిజేడు బస్టాండు దగ్గర ఉన్న ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

పెద్దసంఖ్యలో ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

శుభాకాంక్షలు అందజేసిన రాజకీయ నాయకులు

ఒంగోలు(కల్చరల్), ఏప్రిల్ 11: ఒంగోలు నగరంలో రంజాన్ పండగను ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక కొణిజేడు బస్టాండు దగ్గర ఉన్న ఈద్గాలో వందలాది మంది ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇమాం మొహమ్మద్‌హుస్సేన్ ఖురాన్ పఠనం చేసి నమాజ్ చేయించారు. ఈద్గా డెవెలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రార్థనలకు తగిన ఏర్పాట్లు జరిగాయి. ఎన్నికల సమయం కావటంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం, కేంద్ర పోలీసు బలగాల సహాయంతో ఈద్గాకు వెళ్లే మార్గాలలో, ఈద్గా వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈద్గాను సందర్శించి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మస్తాన్ వలి, ఆరిఫ్, తాతా ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సైతం ఈద్గాను సందర్శించి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పారు.

దావత్ పంపిణీ

రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక కొణిజేడు బస్టాండ్ ఈద్గా దగ్గర మాంటిస్సోరి హైస్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు దావత్ పంపిణీ చేశారు. ఖర్జూర, ద్రాక్ష, పుచ్చకాయ వంటి పలురకాల పండ్ల ముక్కలతో కూడిన దావత్‌ను అందజేసి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శబరీనాథ్, ప్రిన్సిపాల్ నూరుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ నరేష్, రాజేష్, బాషా, రవికిరణ్, జయవర్ధన్, మురళి పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు: రంజాన్ పండగను మండలంలోని ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించారు. మద్దిపాడులో మజీద్ మౌలానా ఎండీ ఫయాజ్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే వెల్లంపల్లి, ఇనమనమెళ్లూరు, పెద్దకొత్తపల్లి, గురవారెడ్డిపాలెం, రాచవారిపాలెం, గార్లపాడు గ్రామాల్లో ముస్లింలు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సంతనూతలపాడు మండలంలో..

సంతనూతలపాడు: మండలపరిధిలోని పలుగ్రామాల్లో గురువారం రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పేర్నమిట్ట 41 డివిజన్ ఉత్తరబజారులోని మసీద్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో టీడీపీ కూటమి అభ్యర్థి బీఎస్.విజయ్‌కుమార్, జనసేన పార్టీ సమన్వయ కర్త కందుకూరిబాబు పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి తోఫాను అందించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌పవన్, కె.ఆంజనేయులు, వాసు, శ్రీమన్నారాయణ, క్రిష్ణ, రాము, పూర్ణచంద్ర, అంకబాబు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. సంతనూతలపాడులోని ఈద్గా వద్ద రంజాన్ సందర్భంగా ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి : రంజాన్ పర్వదిన వేడుకలను గురువారం అత్యంత భక్తిశ్రద్దలతో ముస్లింలు నిర్వహించుకున్నారు. చీమకుర్తి పట్టణంలోని ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు జరిపారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


ప్రార్థనల్లో పాల్గొన్న చిన్నారులు


టోపీలను కొనుగోలు చేస్తున్న ముస్లింలు


చిన్నారులకు బహుమతులను అందజేసిన నిర్వాహకులు

అలరించిన చిన్నారుల నృత్యాలు

ఒంగోలు(కల్చరల్), ఏప్రిల్ 11 : శ్రీరామనవమి సందర్భంగా ప్రారంభమైన వసంత నవరాత్రి ఉత్సవాలు ఒంగోలు నగరంలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక నిర్మల్‌నగర్‌లో శ్రీరామనవమి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సీతారామచంద్రులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక గురువారం రాత్రి స్థానిక అంజయ్య రోడ్ ఆక్స్‌ఫర్డ్ హైస్కూలు, నిర్మల్‌నగర్ సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా వారు పలు భక్తిగీతాల ఆలాపన, నృత్య ప్రదర్శన ప్రదర్శించి ప్రేక్షకుల కరతాళధ్వనులందుకున్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు తాటిపర్తి గోపాలరెడ్డి, కార్యదర్శి పి.భాస్కరరావు, మహదేవ్‌ప్రసాద్, రాఘవరావు, ఆలపాటి వెంకటేశ్వర్లు, సాంస్కృతిక ప్రతినిధులు పి.మాధవి, కృష్ణవేణి పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించారు.

64 మద్యం బాటిళ్ల పట్టివేత

మద్యం దుకాణం సూపర్‌వైజర్‌పై కేసు


మద్యంబాటిళ్లతో ఎస్ఈబీబి సీఐ మారయ్యబాబు

చీమకుర్తి, ఏప్రిల్11 : ఎస్ఈబీ అధికారుల గురువారం చీమకుర్తి ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో మర్రిచెట్లపాలెం, వెల్లంపల్లి గ్రామాల్లో అనధికారికంగా మద్యం బాటిళ్లను స్టాక్ చేసి విక్రయాలు జరుపుతున్న వారిపై దాడులు నిర్వహించారు. ఎస్ఈబీ సీఐ ఇ.మారయ్యబాబు ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు చేపట్టి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. 54 మద్యం బాటిళ్లను స్వాధీన పరుచుకున్నారు. వెల్లంపల్లి మద్యం దుకాణం సూపర్‌వైజర్ కోటేశ్వరరావుపై కూడా కేసు నమోదు చేసినట్లు మారయ్యబాబు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా 50బాటిళ్లను ఒకే వ్యక్తికి విక్రయించటం నేరమని చెప్పారు. దీంతో సూపర్‌వైజరును విధులనుంచి కూడా తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైన్స్ షాపు సిబ్బంది అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేపడితే కఠిన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

మల్లవరంలో రెండు కేసుల మద్యం స్వాధీనం

మద్దిపాడు, ఏప్రిల్ 11: మద్దిపాడు మండలం మల్లవరంలో రెండు కేసుల మద్యం సీసాలను ఎస్ఈబీ అధికారులు పట్టుకున్నారు. మంత్రి మేరుగ నాగార్జున మల్లవరం పర్యటన సందర్భంగా వైసీపీ నాయకులు మద్యం కేసులు తీసుకొస్తుండగా వాటిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బాబు తెలిపారు. దీంతో స్థానిక వైసీపీ నాయకులు తీవ్ర అసంతృప్తికి లోనయినట్లు సమాచారం.

ఉత్సాహంగా ఎడ్ల బలప్రదర్శన పోటీలు

గిద్దలూరు, ఏప్రిల్ 11: కేఎస్.పల్లి గ్రామంలో శ్రీపోలేరమ్మ మహాకుంభాభిషేక మహోత్సవం సందర్భంగా రెండుపళ్ల విభాగంలో ఎడ్ల బల ప్రదర్శన పోటీలను గురువారం నిర్వహించారు. బేస్తవారపేట మండలం ఖాజీపురం గ్రామానికి చెందిన వేగినాటి ఓసూరారెడ్డి వృషభాలు 3300 అడుగుల దూరం బండను లాగి ప్రథమ స్థానం సాధించగా, కొమరోలు మండలం పాముూరుపల్లి గ్రామానికి చెందిన కామూరి రమణరెడ్డి, గోపు రమణరెడ్డి ఎద్దులు సైతం 3300 అడుగులు బండను లాగి మొదటి స్థానంలో నిలిచాయి. తర్వాత స్థానాల్లో కడప జిల్లా కలసపాడుకు చెందిన వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా అప్పన్నపల్లి గ్రామానికి చెందిన షేక్ పకీర్‌భాషా, కంభం మండలం యర్రబాలెం గ్రామానికి చెందిన ఎల్లయ్య శివయ్య నంద్యాల జిల్లా రామతీర్థం గ్రామానికి చెందిన మండ్ల వెంకటేశ్వర్లు వృషభాలు తర్వాతి స్థానంలో నిలిచాయి. నిర్వాహకులకు విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.


బండను లాగుతున్న ఎద్దులు

అన్ని వర్గాల అభివృద్ధికి అండగా ఉంటా!

టీడీపీ కూటమి ఎస్ఎన్‌పాడు అభ్యర్థి విజయ్‌కుమార్ • పిడతలపూడి, తొర్రగుడిపాడులో భారీగా తెలుగుదేశంలో చేరికలు


పిడతలపూడిలో పార్టీలో చేరినవారితో విజయ్‌కుమార్


పార్టీలో చేరిన తొర్రగుడిపాడువాసులతో బీఎస్

చీమకుర్తి, ఏప్రిల్ 11 : త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న తనను సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి అండగా ఉంటానని కూటమి అభ్యర్థి బీఎస్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. తొర్రగుడిపాడు గ్రామంతోపాటు చీమకుర్తి పట్టణంలో గురువారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొర్రగుడిపాడు గ్రామంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన దాదాపు 30కుటుంబాలు వైసీపీని వీడి విజయ్‌కుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అదేవిధంగా పిడతలపూడి గ్రామంలో 20కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. వీరందరికి కండువా కప్పిన బీఎస్ పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. చీమకుర్తి పట్టణంలోని శిద్దావారివీధి, పాతబస్టాండ్, దిన్నేపురం తదితర ప్రాంతాల్లో విజయ్‌కుమార్ ఇంటింటా తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. మహిళలు, నాయకులు బీఎస్‌కు ఘనస్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు ఆడకా స్వాములు, మన్నం ప్రసాద్, గొట్టిపాటి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, పూనాటి వెంకట్రావు, రావిపాటి రాంబాబు, శిద్దా సుధాకర్, నర్రా నాగరాజు, నూరంపల్లి హనుమంతరావు, యడ్లపల్లి రామబ్రహ్మం, కాట్రగడ్డ రమణయ్య, సింగారెడ్డి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతో పోలింగ్ నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి ముఖేస్‌కుమార్‌మీనా


కలెక్టర్ దినేష్‌కుమార్‌తో మాట్లాడుతున్న ముఖేష్‌కుమార్‌మీనా

మద్దిపాడు, ఏప్రిల్ 11: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పక్కా ప్రణాళికతో నిర్వహించటంలో అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి ముఖేష్‌కుమార్ మీనా పేర్కొన్నారు. గురువారం ఆయన గుండ్లాపల్లి పరిశ్రమ కేంద్రం వద్ద చెక్‌పోస్టును కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగదు, మద్యం, ఇతర వస్తువులపై నిరంతర నిఘా పెట్టాని, రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రభావితం చేయకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాలని చెప్పారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి రూ.50 వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామన్నారు. అంతకుమించి నగుదు ఉంటే తగిన ధ్రువ పత్రాలు ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు రూ.100 కోట్ల విలువైన మద్యం, నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. సింగరాయకొండ వద్ద కూడా తనిఖీలు ఏర్పాటు చేశామన్నారు. రాజకీయ పార్టీలు సృష్టించే అల్లర్లపై పోలీస్ యంత్రాంగం పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌కు సంబంధించి అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బంది ప్రతి అంశాన్ని వీడియో తీయాలని సూచించారు. ఎస్ఐ మహేష్‌ను వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జేసీ గోపాలకృష్ణ, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, కావలి ఆర్డీవో శీనానాయక్, మద్దిపాడు తహసీల్దార్ అనురాధ, ఎంపీడీవో శంకర్ పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావుపూలేకు ఘన నివాళి

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 11 : బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మాజ్యోతిరావు పూలే అని డీఆర్వో ఆర్.శ్రీలత అన్నారు. బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులోని మార్కెట్‌సెంటర్‌లో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి ఎం.అంజల, ఆర్డీవో సుబ్బారెడ్డి, దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు బంకా చిరంజీవి, మాలమహానాడు నాయకుడు కాకుమాను రవి తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్థానిక కూరగాయాల మార్కెట్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.రఘురాం, కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, జేవీవీ జిల్లా ప్రధానకార్యదర్శి జయప్రకాష్, జె.సంజీవరావు, అట్లూరి ప్రసాద్, సీహెచ్.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఉన్న మంచిపుస్తకం కార్యాలయం వద్ద జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్‌రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బి.సుబ్బారావు, దాసరి సుందరం, కరవది సుబ్బారావు, ధరణికోట లక్ష్మీనారాయణ, పేరయ్య, చప్పిడి కోటేశ్వరరావు, కత్తి కళ్యాణ్, దర్నాసి చిరంజీవి, రెబ్బవరపు ఉదయ్, లింగ వెంకటేశ్వర్లు, సుబ్బారావు, పాలడుగు రమేష్, జి.వీరభద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి: జ్యోతిరావుపూలే జయంతిని గురువారం చీమకుర్తిలో ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బీసీ సంక్షేమసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల మల్లిఖార్జునరావు, పేరం శ్రీనివాసరావు, కొత్రపు రాఘవరావు, పిన్నిక శ్రీనివాస్ తదితరులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బొంతా ఏసుదాసు తదితరులు నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.


పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీఆర్వో శ్రీలత, దళిత, ప్రజాసంఘాలు


చీమకుర్తిలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

అవీ..ఇవీ..

నేడు ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్

13,14 తేదీల్లో నియోజకవర్గాలకు తరలింపు

ఎన్నికల అధికారుల ఏర్పాట్లు

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 11: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఈవీఎంలు) మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం చేపట్టేందుకు జిల్లా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈవీఎంల ఇంజనీర్ల పర్యవేక్షణలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎంల ర్యాండమైజేషన్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ సమక్షంలో నిర్వహించనున్నారు. మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం నియోజకవర్గాల వారీగా కేటాయించిన ఈవీఎంలను ప్రత్యేక వాహనాల్లో తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈనెల 13,14వ తేదీల్లో ఈవీఎంలను నియోజకవర్గాలకు తరలించి అక్కడ భద్రపర్చనున్నారు. అక్కడ కూడా మరోసారి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

నేటి నుంచి ఓపెన్ ఇంటర్ మూల్యాంకనం

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 11 : ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ఒంగోలులోని సెయింట్ తెరిస్సా హైస్కూలులో శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఐదు రోజుల పాటు మూల్యాంకనం జరగనుంది. మూల్యాంకనానికి మొత్తం 24,912 జవాబుపత్రాలు వచ్చాయి. మూల్యాంకనానికి ఏపీ మోడల్ స్కూళ్ళు, కేజీబీవీలు, జడ్పీ హైస్కూళ్లలో ఇంటర్ బోధిస్తున్నవారు, పీజీ విద్యార్హతలు ఉన్న వారిని, 25 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 125 మంది అసిస్టెంట్ ఎగ్జామినసర్లను నియమించారు. మూల్యాంకనం ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2నుంచి 5గంటల వరకు జరుగుతుంది. జిల్లా విద్యాశాఖాధికారి సుభద్ర క్యాంపు ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు. మూల్యాంకన విధులకు నియమితులైనవారందరూ తప్పని సరిగా హాజరుకావాలని, కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు జిల్లా కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం


రస్నా పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

ఒంగోలు(కల్చరల్), ఏప్రిల్ 11: అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కొత్తపట్నం బస్టాండు దగ్గర చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత ఐదు సం వత్సరాలుగా స్నేహితులందరం కలిసి పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చటానికి చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. మొదటి రోజు రస్నాను పంపిణీ చేశారు. ఇకనుంచి వేసవి ముగిసేంతవరకు మంచినీరు పంపిణీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పాతూరి మురళీకృష్ణ, బైపానేని సాయిపవన్, బైపనేని తిరుమలదేవి, బొల్లినేని రామాంజనేయులు, భూమారం చౌదరి, సూరవరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పీర్లమాన్యం యూపీహెచ్‌సీకి గుర్తింపు

సంతనూతలపాడు, ఏప్రిల్ 11: పేర్నమిట్ట పీర్లమాన్యంలోని అరుణోదయ కాలనీలో గల యూపీహెచ్‌సీలో ఇటీవల నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్స్ వారు తనిఖీచేశారు. ఆసుపత్రిలో వసతులు, రోగులకు ఇస్తున్న సేవలు, మౌలిక వసతులు పరిశీలించారు. 83శాతం సంతోషం వ్యక్తం చేస్తూ సర్టిఫికెట్ ఇచ్చినట్లు గురువారం ఆసుపత్రి వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నితిన్ భరద్వాజ, డాక్టర్ కల్పనాశంకరన్, డాక్టర్ వరుణ్‌తేజ్, మేనేజర్ క్రిష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాస్, యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆధునిక శస్త్రచికిత్స


మాట్లాడుతున్న వైద్యులు

ఒంగోలు(కార్పొరేషన్) ఏప్రిల్ 11: ఒంగోలు నగరంలోని ఉపాస్, యశోద హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో గుండెకు అరుదైన శస్త్ర విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్లు సత్యశ్రీధర్, చివుకల శ్రీధర్ వెల్లడించారు. గురువారం స్థానిక ఉపాస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఒంగోలుకు చెందిన విశ్వనాథశర్మ తీవ్రమైన గుండెనొప్పితో ఉపాస్‌లో చేరగా, ప్రాథమిక వైద్య పరీక్షల్లో డాక్టర్ చివుకుల శ్రీధర్ అయోర్టిక్ డిసెక్షన్ ప్రాణాంతకమైన సమస్యగా గుర్తించారన్నారు. సమస్య తీవ్రతను గుర్తించిన అనంతరం ఆయనను హైదరాబాద్‌లోని సోమాజిగూడలో గల యశోద హాస్పిటల్‌కు తరలించి అక్కడ డాక్టర్ సత్యశ్రీధర్ పర్యవేక్షణలో వైద్యం అందించినట్లు తెలిపారు. రోగి ప్రాణాపాయ స్థితిని గుర్తించి శస్త్రచికిత్స చేయగా 24గంటల్లోనే సాధారణ స్థితికి చేరుకుని ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో ఉపాస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనీల్, వైద్యులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

• ఎస్ఈబీ జేసీ అరుణ్‌రావు

ఒంగోలు క్రైం, ఏప్రిల్ 11: ఎన్నికల నియమావళిలో భాగంగా విచ్చలవిడిగా మద్యం, నాటుసారా, గంజాయి లాంటి మత్తు పదార్థాలు అక్రమ రవాణాతో పాటు విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని ఎస్ఈబీ జాయింట్ కమిషనర్ బత్తుల అరుణ్‌రావు ఆదేశించారు. గురువారం ఒంగోలులోని ఎస్ఈబీ కార్యాలయములో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆయా ఎస్ఈబీ పోలీసుస్టేషన్‌లో నమోదు అయిన కేసులు, అక్కడ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాటుసారా తయారీ, రవాణాను అరికట్టాలని ఆదేశించారు. సారా కాచే పాత నేరస్థులపై నిఘా ఉంచాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం దిగుమతి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఒంగోలు ఎస్ఈబీ స్టేషన్‌ను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. సమావేశంలో ఈఎస్ రవికుమార్, మార్కాపురం ఏఈఎస్ దుర్గాప్రసాద్, ఏఈఎస్ జి.నరసింహరావు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో మహిళల జీవితాలు అస్తవ్యస్తం : ఐద్వా


సమావేశంలో మాట్లాడుతున్న రమాదేవి

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 11: సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న మద్యపానం, మత్తు పదార్థాలతో మహిళల జీవితాలు, కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతున్నాయని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి ఆందోళన వ్యక్తం చేశారు. ఒంగోలులోని దారావారికుంట ప్రాంతంలో గురువారం మునిసిపల్ మహిళా కార్మికుల సమావేశం నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వస్తే దశల వారీగా సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తానని గత ఎన్నికల సమయంలో వాగ్దానం చేసి తరువాత విస్మరించారని ఆరోపించారు. మద్యాన్ని నిషేధించకపోగా విచ్చలవిడి అమ్మకాలకు గేట్లు తెరిచారని విమర్శించారు. ఇటీవలకాలంలో డ్రగ్స్ పదార్థాల వినియోగం అధికంగా పెరిగిందన్నారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున డ్రగ్స్ మన దేశంలోకి, రాష్ట్రంలోకి దిగుమతి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా యువత డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో మహిళలు తమను హామీల పేరుతో మోసం చేస్తున్న వారికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, తేళ్ళ విజయ, బి.దివ్య, కుందా అక్కమ్మ, కె.మరియమ్మ, వి.నాగమ్మ, కె.రాణి, ఎస్.శిరోమణి, కెజియారాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏ సస్పెన్షన్

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 11 : రాచర్ల మండలం సోమిదేవిపల్లి వీఆర్‌ఏ భూపని వెంకటస్వామిని అధికారులు సస్పెండ్ చేశారు. గత నెల 20న వెంకటస్వామి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి వైసీపీని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో విచారించి వీఆర్‌ఏను సస్పెండ్ చేశారు.

గిద్దలూరులో చోరీ

గిద్దలూరుటౌన్, ఏప్రిల్ 11: గిద్దలూరు పట్టణంలోని కొప్పువారివీధిలో నివసిస్తున్న సూరె రామచంద్రుడు ఇంటిలో చోరీ జరిగింది. రామచంద్రుని కుటుంబం ఇంటికి తాళాలు వేసి సంజీవరాయునిపేట గ్రామానికి వెళ్లిన సందర్భంగా బుధవారం రాత్రి దొంగలు ఇంటి తలుపు పగులగొట్టి 9 తులాల బంగారు నగలు, కిలో వెండి ఆభరణాలు, రూ.20వేల నగదు చోరీ చేశారు. గురువారం ఇంటికి వచ్చిన రామచంద్రరావు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.



సింగరాయకొండ జాతీయ రహదారి పక్కన ఉన్న జిల్లా సరిహద్దు చెక్ పోస్టును పరిశీలిస్తున్న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా

వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా

సింగరాయకొండ, ఏప్రిల్ 11 : జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. గురువారం పాతసింగరాయకొండ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై పెరల్స్ డిస్టలరీ వద్ద ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును ఆయన పరిశీలించారు. చెక్‌పోస్ట్ వద్ద ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.. ఎన్ని షిఫ్టులు పనిచేస్తున్నారు.. రోజుకు ఎన్ని వాహనాలు తనిఖీ చేస్తున్నారు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంటైనర్లను తనిఖీలు చేస్తున్నారా, ఇప్పటి వరకు ఏమైనా నగదును సీజ్ చేశారా.. అని చెక్‌పోస్ట్ సిబ్బందిని ప్రశ్నించారు. లేదని తెలపడంతో ప్రతి కంటైనర్‌ను కూడా ఖచ్చితంగా తనిఖీ చేయాలని ఎస్ఈసీ ఆదేశించారు. వాహనాల తనిఖీలను వీడియో రికార్డింగ్ చేయించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా రూ. 100 కోట్ల విలువైన నగదు, మద్యం, ఇతర సామగ్రిని సీజ్ చేసినట్లు ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, జేసీ ఆర్. గోపాల్‌కృష్ణ, నియోజకవర్గ ఆర్వో కుమార్, కందుకూర్ సబ్ కలెక్టర్ విద్యాధరి, కావలి ఆర్డీవో సీనానాయక్, తహసీల్దార్ భవానీ శంకర్, ఎంపీడీవో నగేష్‌కుమారి, సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై టి. శ్రీరామ్ పాల్గొన్నారు.



టంగుటూరులో పూలే విగ్రహం ముందు నిలబడి నివాళ్లులర్పిస్తున్న టీడీపీ నాయకులు

ఘనంగా పూలే జయంతి

కొండపి, ఏప్రిల్ 11 :జాతీయ బీసీ ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో కొండపిలో మహాత్మా జ్యోతీరావుపూలే 197వ జయంతి వేడుకలు గురువారం ఉదయం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పూలే చిత్రపటానికి జాతీయ అధ్యక్షుడు యనమల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు కె. సోమరాజు, ముసలయ్య, టి. రాంబాబు, బ్రహ్మాచారి, సురేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

టంగుటూరులో..

టంగుటూరు : పూలే ఒక సామాజిక విప్లవకారుడని మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు చెప్పారు. గురువారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లోఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ బాలకోటయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు బెల్లం కోటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు రాంబాబు, మాజీ ఉపసర్పంచ్ మక్కెన కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పూలేకు మంత్రి సురేష్ నివాళి

సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతీబాపూలే జయంతి కార్యక్రమాలను వైసీపీ ఘనంగా నిర్వహించింది. టంగుటూరు బస్టాండ్ సెంటర్ వద్దనున్న పూలే విగ్రహానికి రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పూలమాల వేసి నివాళులర్పించారు.

స్ఫూర్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో...

స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని పూలే విగ్రహానికి ఆ సంస్థ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విగ్రహం ముందు కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ సలహాదారు, ఆదాయపన్ను అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు, గొర్రెల పెంపకం దారుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొట్లా రామారావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డపాటి అరుణమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బొడ్డు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నీటిని పంట పొలాలకు మళ్లిస్తే చర్యలు

పర్చూరు, ఏప్రిల్ 11: వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా మంచి నీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపేవిధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య పేర్కొన్నారు. సాగర్ కాలువ ద్వారా మంచినీటి అవసరాల కోసం విడుదల చేస్తున్న నీటి విషయంపై అధికారులకు గురువారం పలు సూచనలు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల సారథ్యంలో మంచినీటి చెరువులను నింపేవిధంగా ఆదేశాలు జారీచేసినట్టు చెప్పారు. పర్చూరు మండలానికి సంబంధించి సాగర్, కొమ్మమూరు కాలువల పరిధిలో 18 చెరువులు ఉన్నాయన్నారు. నీటిని పంట పొలాలకు మళ్లించకుండా ఆయా గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు, పోలీస్ సిబ్బంది నేతృత్వంలో కమిటీలను ఏర్పాటుచేసినట్టు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా పంట పొలాలకు నీటిని మళ్లిస్తే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



ప్రమాదానికి కారణమైన లారీ, పక్కన రేణుక మృతదేహం

మోటార్‌సైకిల్‌ను ఢీ కొట్టిన లారీ..

● మహిళ మృతి

అద్దంకి, ఏప్రిల్ 11: మలుపు తిరిగే లారీ మోటార్‌సైకిల్, ట్రాక్టర్‌లను ఢీ కొట్టడంతో భార్య మృతి చెందగా, భర్తకు గాయాలయ్యాయి. మరో వ్యక్తికి కూడా బలమైన గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. అద్దంకి మండలం కలవకూరు పంచాయతీ పరిధిలోని గుర్రంవారిపాలెంకు చెందిన భార్యాభర్తలు పాలపర్తి రేణుక, సుబ్బారావు శింగరకొండ వద్ద భవనాసి చెరువులో గురువారం ఉదయం చేపలు పట్టుకొని అద్దంకి పట్టణంలోకి మోటార్‌సైకిల్‌పై వస్తూ ద్వారకా నగర్ సమీపంలో నామ్ రోడ్డుపై ఆగారు. పట్టణంలో నుంచి వచ్చిన లారీ ద్వారకానగర్ వద్ద మరలా పట్టణంలోకి వచ్చేందుకు మలుపు తిరుగుతూ మోటార్‌సైకిల్‌తో పాటు సమీపంలో ఉన్న ట్రాక్టర్‌ను కూడా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో భార్య పాలపర్తి రేణుక (36) అక్కడికక్కడే మృతి చెందగా, భర్త సుబ్బారావు, ట్రాక్టర్ సమీపంలో నిలబడి ఉన్న ముండ్లమూరు మండలం ఉమామహేశ్వరపురం అగ్రహారంకు చెందిన గుజ్జుల శ్రీనుకు గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన శ్రీనును ఒంగోలు వైద్యశాలకు తరలించారు.

దళితుల సంక్షేమం టీడీపీతోనే..

అంబేద్కర్ నగర్‌లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వామి



ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో హారతి అందుకుంటున్న ఎమ్మెల్యే స్వామి, జయంత్‌బాబు, చంద్ర, విజయకుమార్, బెజవాడ

టంగుటూరు, ఏప్రిల్ 11 : దళితుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చెప్పారు. టంగుటూరు అంబేడ్కర్ నగర్‌లో గురువారం నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ సామాజిక వర్గాల పిల్లల నుంచి పెద్దల వరకు అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం తీవ్రంగా పాటుపడిందని, వారి భవిష్యత్ ప్రణాళిక సాధనకు కృషి చేసిందని చెప్పారు. షెడ్యూల్ కులాల పిల్లల విద్యాభ్యాసానికి ప్రత్యేక సొసైటీని నెలకొల్పి కృషి చేసిందన్నారు. పెరిగిన ఎస్సీ జనాభా కోసం అప్పటి వరకు ఉన్న 14శాతం రిజర్వేషన్లను 15శాతానికి పెంచింది టీడీపీ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అరాచకాలను అరికట్టేందుకు కోర్టులోని కేసులు త్వరగా పరిష్కరించేలా టీడీపీ ప్రభుత్వం 22 మొబైల్ కోర్టులు, 23 ప్రత్యేక కోర్టులను మంజూరు చేసిందన్నారు. దళితులకు అదనపు రక్షణ కల్పించేందుకు 2001లోనే జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నియమించి, ఆ కమిటీ ప్రతిపాదించిన 42 సిఫార్సులను యథాతథంగా అమలు చేసింది టీడీపీ ప్రభుత్వమేనని చెప్పారు. దళిత యువతను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, సబ్‌ప్లాన్ నిధుల వినియోగం, భూమి కొనుగోలు పథకం, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల నియామకం, ఎస్సీ, ఎస్టీ కారుణ్య నియామకాలు, ప్రమోషన్లలో రిజర్వేషన్లు, భవన నిర్మాణ కార్మికులకు ప్రోత్సాహకాలు, జగ్జీవన్ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం అమలు పరిచి దళితుల ఉద్ధరణకు పాటుపడినట్లు తెలిపారు. 50 ఏళ్లు నిండిన డప్పు కళాకారులకు రూ.3వేలు పెన్షన్ ప్రవేశపెట్టి, చర్మకారులకు నెలకు రూ.1000తోపాటు టూల్ కిట్‌లకు రూ.10వేలు, వర్కింగ్ క్యాపిటల్ కింద రూ.20వేల సాయం అందించింది గత టీడీపీ ప్రభుత్వమేనన్నారు. చంద్రన్న పెళ్లి కానుక ద్వారా రూ.40వేలు, ఎస్సీ కులాంతర వివాహాలకు రూ.75వేలు కేవలం అందించి మహిళా పక్షపాతిగా నిరూపించారన్నారు.

ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కామని విజయకుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నేత బెజవాడ వెంకటేశ్వర్లు, తెలుగుయువత నేత అబ్బూరి అభిషేక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, ఎస్సీ నాయకుడు జక్కుల శ్రీను, ఈశ్వరరావు పాల్గొన్నారు.



ముస్లింలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

మైనార్టీలకు అండగా టీడీపీ

ప్రత్యేక ప్రార్థనల్లో కొండపి ఎమ్మెల్యే స్వామి

కొండపి, ఏప్రిల్11: ముస్లిం మైనార్టీలకు అండగా టీడీపీ కూటమి నిలుస్తుందని కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి హామీనిచ్చారు. గురువారం ఉదయం కొండపిలోని ఈద్గాలో రంజాన్ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే స్వామి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో కూటమి ఆధ్వర్యంలో ముస్లింలకు టీడీపీ ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. దుల్హాన్ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా రంజాన్ తోఫా అందించామన్నారు. కొండపిలో ఈద్గా నిర్మాణం, కబరస్తాన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈదఫా అధికారంలోకి వచ్చాక ముస్లింలకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. కొండపిలోని ఈద్గా, కబరస్తాన్‌లకు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో ముస్లిం విద్యార్థులకు ఉర్దూ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హామీఇచ్చారన్నారు. ముస్లింలు బీజేపీ కూటమిపై అపోహలు పెట్టుకోవద్దన్నారు. 2014 మాదిరిగానే కూటమి ఆధ్వర్యంలో టీడీపీ అధికారంలోకి రాగానే ముస్లింలకు అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతాయని స్వామి హామీనిచ్చారు. కార్యక్రమంలో తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్ ఖాఈషా, పార్టీ ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్య చౌదరి, పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డపాటి యల్లమంద నాయుడు, పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల నారాయణస్వామి, నన్నూరి సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న 20 కుటుంబాలు

ఎమ్మెల్యే స్వామి, పూర్ణచంద్రరావు సమక్షంలో చేరిక



టీడీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే స్వామి, దామచర్ల పూర్ణచంద్రరావు

సింగరాయకొండ, ఏప్రిల్ 11 : సింగరాయకొండ, మూలగుంటపాడు, నర్రావారిపాలెం వైసీపీకి చెందిన 20 కుటుంబాల వారు ఆ పార్టీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ మూలగుంటపాడు కార్యాలయంలో గురువారం వైసీపీ నేత, పాతసింగరాయకొండ దేవస్థాన ట్రస్టు బోర్డు సభ్యుడు గోకరాజు పాపయ్యనాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టీడీపీ సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ సింగరాయకొండ మండలంలో గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్పా వైసీపీ ఐదేళ్ల పాలనలో తట్టెడు మట్టి కూడా వేయలేదన్నారు. పార్టీలో చేరిన వారిలో నున్నా రామకృష్ణ, గోరంట్ల వెంకటేశ్వర్లు, బి.చిన్నా, జి.మధు, టి.రామచరణ్, జి.గోపి పలు కుటుంబాల వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, షేక్ సంధానీబాషా, సన్నెబోయిన శ్రీనివాసులు, కూనపరెడ్డి సుబ్బారావు, చిగురుపాటి గిరి, వెంకటేశ్వర్లు, ఇమ్మిడిశెట్టి రామారావు పాల్గొన్నారు.

నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపాలి

● రాష్ట్ర అభ్యున్నతే కూటమి లక్ష్యం

● ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, ఏప్రిల్ 11: నిరంకుశ అవినీతి పాలన అంతం కోసం ప్రజలందరూ ఏకం కావాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వైసీపీ నిరంకుశ, విధ్వంస ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామన్నారు. గురువారం మార్టూరు మండలం ఇసుకదర్శిలోని క్యాంపు కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.క్ష రాష్ట్ర ప్రగతి, అభ్యున్నతి, భావితరాల భవిష్యత్తు కోసం మూడు పార్టీలు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు పోటీ పడాల్సిన అధికార పార్టీ నేతలు డబ్బు సంపాదన కోసం, ఆధిపత్యం కోసం పోటీపడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నామంటూ ప్రకటనలను గుప్పిస్తూ పది రూపాయలు ఇచ్చి వేల రూపాయలను పన్నుల రూపంలో కాజేస్తూ ప్రజలను గుల్లచేస్తుందన్నారు.

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెద్దపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డికి రాజకీయ జీవితం లేకుండా ఇంటికి సాగనంపాలన్నారు. సమన్వయంలో పనిచేసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ఎన్‌డీఏ కూటమి ఆవశ్యకత ఉందన్నారు. పర్చూరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఏలూరి సాంబశివరావును మూడోసారి కూడా గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలూరికి జనసైనికుల మద్దతు

కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు జనసైనికులు మద్దతు తెలిపారు. గురువారం ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఇన్‌చార్జ్ పెద్దపూడి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో దుద్దుకూరు గ్రామం నుంచి పలువురు టీడీపీలో చేరారు. పార్టీలో చేరినవారిలో కంచర్లపల్లి వేణు, పసుపులేటి రాంబాబు, వేరువాపోలయ్య, కంచనపల్లి హరిష్, వెంకట్రావు, కొక్కిరాల కృష్ణ, గుద్ది దుర్గా వెంకటేష్, తదితరులు ఉన్నారు. ద్రోణాదుల గ్రామానికి చెందిన జనసైనికులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి మద్దతు తెలిపారు. మద్దతు తెలిపినవారిలో పసుపులేటి వెంకటరావు, పసుపులేటి శ్రీనివాసరావు, కోటగిరి రామకృష్ణ, హరిదాసుల శ్రీనివాసరావు, కోటగిరి శ్రీనివాసరావు ఉన్నారు.

టీడీపీలోకి ఊళ్లకు ఊళ్లు

» హనుమంతునిపాడు, సీఎస్‌పురం మండలాల్లో భారీగా చేరికలు

» వైసీపీని వీడిన వందలాది కుటుంబాలు

» ఉగ్ర కోసం ఒక్కటైన మామా, అల్లుడు



వైసీపీని వీడి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన మహ్మదాపురం గ్రామస్థులు

కనిగిరి, ఏప్రిల్ 11 : కనిగిరి నియోజకవర్గంలో వైసీపీని వీడి కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో వందలాది కుటుంబాలు చేరుతున్నాయి. డాక్టర్ ఉగ్ర ఎంతో వ్యూహంగా అడుగులు వేస్తున్నారు. పాతవారిని కలుపుకొని పోతూనే కొత్తవారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. కనిగిరి ప్రాంతాభివృద్ధి జరగాలంటే ఉగ్ర గెలవడం ఎంతో అవసరమని భావించిన రాజకీయ ఉద్ధండులు కూడా డాక్టర ఉగ్ర చెంతకు చేరుతున్నారు. ఆయన గెలుపుకు కృషి చేస్తామని బాహాటంగా ఏ పదవులు ఆశించకుండా సంపూర్ణ మద్దతు ప్రకటించడం రాష్ట్రంలోనే కనిగిరి నియోజకవర్గం ప్రత్యేక చర్చగా మారింది. దీంతో వైసీపీ క్యాంపు టెంట్‌లో గుబులు మొదలైంది. నాలుగు నెలలుగా స్వచ్ఛందంగా వేలాది కుటుంబాలు వైసీపీని వీడి ఉగ్రకు మద్దతు పలుకుతున్నాయి. చేరినవారంతా బాధ్యతగా గ్రామాల్లో తిరుగుతూ టీడీపీ పథకాలపై ప్రచారం చేస్తున్నారు.

హనుమంతునిపాడు, సీఎస్‌పురంలో ..

హనుమంతునిపాడు మండలంలోని మహ్మదాపురంలో బుధవారం రాత్రి మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి (ఎస్టీఆర్) ఆధ్వర్యంలో వైసీపీని వీడి ఉగ్ర సమక్షంలో 100 కుటుంబాలు, సీఎస్‌పురం మండలంలోని 73 కుటుంబాలు టీడీపీలో చేరాయి. అదేవిధంగా సీఎస్‌పురం మండలంలోని రేగచెట్లపల్లి గ్రామానికి చెందిన 10కుటుంబాలు, లక్ష్మీనరసాపురం గ్రామానికి చెందిన 63కుటుంబాలు వైసీపీని వీడి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి డాక్టర్ ఉగ్ర పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

ఉగ్ర గెలుపునకు కృషి చేస్తాం

సుదీర్ఘ అనుభవం ఉన్న రాజకీయ నేత మాజీ ఎంపీపీ, పోతు కొండారెడ్డి బుధవారం రాత్రి డాక్టర్ ఉగ్ర సమక్షంలో వైసీపీని వీడి టీడీపీకి మద్దతు ఇస్తూ ఆయన గెలుపుకు కృషి చేసామని ప్రకటించారు. టీడీపీలో బలమైన నేతగా ఉన్న మండలపార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, పోతుకొండారెడ్డి మామా అల్లుళ్లు కాగా ఒకే ప్రాంతానికి చెందిన వారు కావడం విశేషం. ప్రస్తుతం మామా అల్లుళ్లు ఒక్కటై డాక్టర్ ఉగ్ర గెలుపునకు కృషి చేస్తామని ముందు కొచ్చారు.



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

వైభవంగా రంజాన్ ప్రార్థనలు

కొండపి, ఏప్రిల్ 11 : రంజాన్ సందర్భంగా కొండపిలోని జాళ్లపాలెం రోడ్డులోని ఈద్గాలో ముస్లింలు గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇమాంసా షేక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. కార్యక్రమంలో రఫీ, కరీముల్లా, షఫీ, మస్తాన్, సల్మా, బాబి పాల్గొన్నారు.

ముస్లింలకు టీడీపీ నాయకుల రంజాన్ శుభాకాంక్షలు

టంగుటూరు, ఏప్రిల్ 11 : రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం ముస్లింలకు టీడీపీ మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ముస్లింలు స్థానిక మసీదు వద్దకు చేరుకొని ప్రార్థనలు ముగించుకొని అక్కడి నుంచి ఊరేగింపుగా ఫైర్ స్టేషన్ సమీపంలోని ఈద్గా వద్దకు వచ్చారు. ఈద్గా వద్దకు చేరుకున్న టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు కామని విజయకుమార్, పార్టీ సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, తెలుగుయువత అధ్యక్షుడు అబ్బూరి అభిషేక్ ముస్లింలకు స్వీట్లు పంచిపెట్టి అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

నేడు టీడీపీ కూటమి ఆత్మీయ సమ్మేళనం

కొండపి, ఏప్రిల్ 11 : కొండపిలోని కామేపల్లి రోడ్డులోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నియోజవకర్గ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం గురువారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని నియోజకవర్గ టీడీపీ కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొంటారని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీల ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, గ్రామపార్టీల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొనాలని కోరారు.

జాళ్లపాలెం మఠం ఆదాయం రూ. 9,14,958

కొండపి, ఏప్రిల్ 11 : ఉగాది పండుగ సందర్భంగా మండలంలోని జాళ్లపాలెం వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఆదాయం 9,14,858 రూపాయలు వచ్చిందని మఠం ఈవో కొండారెడ్డి తెలిపారు. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆరు హుండీలలో 6,17,782 రూపాయలు, విరాళాల ద్వారా 2,05,614 రూపాయలు, రశీదులు ద్వారా 91,562 రూపాయలు మొత్తం 9,14,958 రూపాయలు ఆదాయం వచ్చిందని ఈవో వివరించారు.

అందుకే నేను ఎమ్మెల్యేగా పోటీచేస్తున్నా..



మాట్లాడుతున్న సుజాత

టంగుటూరు, ఏప్రిల్ 11 : "ఆ నలుగురు నాపై అన్యాయంగా దాడి చేశారు. నాపై దాడి చేసి, ఉద్యోగం పీకివేయడంతో నా బతుకు వీధిపాలైంది. ఇందుకు మూలకారకుడు మంత్రి ఆదిమూలపు సురేష్. అందుకే కొండపి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేస్తున్నా" అని విజ్జం సుజాత చెప్పారు. టంగుటూరు అంబేడ్కర్‌నగర్‌లోని స్వగృహంలో గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. టంగుటూరులోని బీసీ గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్ట్ హిందీ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న తనపై అన్యాయంగా దాడి చేశారని వాపోయారు. తాను గత ఏడాది ఫిబ్రవరి 14న అరగంట ఆలస్యంగా పాఠశాలకు వచ్చానని, అదే రోజు పథకం ప్రకారం మా పాఠశాల వంటపని వారు నలుగురు నాపై మూకుమ్మడిగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై జరిగిన దాడి వెనుక ప్రిన్సిపాల్ కొమ్ము రాజారావు, గురుకుల పాఠశాల భవనం యజమాని ఉన్నారని తెలిపారు. దాడికి ప్రధాన కారణం పాఠశాలల్లో జరిగే ప్రతి సమావేశంలో తాను విద్యార్థుల పక్షం వహించి పాఠశాలలో మౌలిక వసతులపై ప్రశ్నించేదానినని, దానినే వారు పెద్దనేరంగా భావించారని గుర్తు చేశారు. తనపైనే దాడి చేసి తిరిగి తనపైనే ప్రిన్సిపాల్ కౌంటర్ కేసు నమోదు చేయించాడని తెలిపారు. తనపై జరిగిన దాడి, నిందితులకు రక్షణ కల్పిస్తున్న మంత్రి సురేష్ వ్యవహారాన్ని ఎన్నికల ప్రచారంలో ఎండగడతానన్నారు.

టీడీపీలో బీసీ కుటుంబాల చేరిక

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నారాయణరెడ్డి
- చింతగుంటలో విఘ్నేష్‌రెడ్డి విస్తృత ప్రచారం



విజేయకేతనం చూపుతున్న నారాయణరెడ్డి, కార్యకర్తలు

మార్కాపురం రూరల్, ఏప్రిల్ 11: మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో 50 బీసీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఆ పార్టీ నాయకులతో పాటు, గురువారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో వీరు టీడీపీలో చేరారు. టీడీపీ తీర్థం పుచ్చుకున్న వారిలో గుమ్మ అవులయ్య, గుమ్మ పెదపాపయ్య, గుమ్మ అచ్చయ్య, మేకల ఆవులయ్య, మేకల పెద్దన్న, మేకల రాజులు, మేకల చిన్న పెద్దన్న, మేకల చిన్న కొండయ్య, మేకల పెద్ద కొండయ్య, మేకల ఆవులయ్య మేకల పెద్దరాజయ్య, మేకల బాలయ్య, గుమ్మ వెంకట రామయ్య, మేకల పెదరాజయ్య, గుమ్మ చిన్న కొండయ్య, కోడె కాశీ, మేకల పెద్దన్న, మేకల చిన్న కొండయ్య, మేకల పెద్దరాజు, మేకల వెంకటరాజు, మేకల చిన్న వెంకటరాజు, మేకల నాగరాజు, గుమ్మ లక్ష్మయ్య, గోపి దేశ్ పెద్దిరాజు, పొడతరపు తిరుపతయ్య, మేకల రాజులు, మేకల పెద్దన్న, మేకల చిన్న పెద్దన్న, మేకల పెదరాజయ్య నాలుగు పేర్లు, మేకల చిన్న కొండయ్య మేకల చిన రాజయ్య, మేకల పెద కొండయ్య మేకల చినకొడయ్య, మేకల చిన రాజయ్య, మేకల పెదకొండయ్య, మేకల చినకొండయ్య తదితరుల కుటుబాలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కందుల నారాయణరెడ్డి, మాగుంట శ్రీనివాసరెడ్డితోనే మార్కా పురం ప్రత్యేక జిల్లా ఏర్పాటు సాధ్యం అని ప్రత్యేక జిల్లాతోనే తమ బతుకులు బాగుపడతాయని అన్నారు. కార్యక్రమంలో కొట్టాలపల్లి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

కొనకనమిట్ల : ఉమ్మడి పార్టీల అభ్యర్థులు అధిక మెజార్టీలతో గెలిపించాలని మార్కాపురం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు విఘ్నేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని చింతగుంట గ్రామంలో ఇంటింటికి మన కందుల, ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమం కందుల విఘ్నేష్‌రెడ్డి నిర్వహించారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులైన కందుల నారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. టీడీపీ నాయకులు మండలపార్టీ అధ్యక్షులు బాబురావు, పలువురు నాయకులు ఇంటిటికి తురుగుతూ ఆరు గ్యారెంటీల గురించి ప్రచారం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కందుల విఘ్నేష్‌రెడ్డి

అవీ.. ఇవీ..

ఉత్సాహంగా ఎడ్లబలప్రదర్శన పోటీలు



కే.ఎస్.పల్లెలో జరుగుతున్న ఎడ్ల బలప్రదర్శన పోటీలు

గిద్దలూరు, ఏప్రిల్ 11 : మండలంలోని కే.ఎస్.పల్లి గ్రామంలో శ్రీపోలేరమ్మ మహాకుంభాభిషేక మహోత్సవం సందర్భంగా రెండుపళ్ల విభాగంలో ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. బేస్తవారపేట మండలం ఖాజీపురం గ్రామానికి చెందిన వేగినాటి ఓసూరారెడ్డి వృషభాలు 3300 అడుగుల దూరం బండను లాగి ప్రథమ స్థానం సాధించగా కొమరోలు మండలం పాముూరుపల్లి గ్రామానికి చెందిన కామూరి రమణరెడ్డి, గోపు రమణరెడ్డి వృషభాలు సైతం 3300 అడుగులు బండను లాగి మొదటి స్థానంలో నిలిచాయి. తర్వాత స్థానాల్లో కడప జిల్లా కలసపాడుకు చెందిన వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా అప్పన్నపల్లి గ్రామానికి చెందిన షేక్ పకీర్‌భాషా, కంభం మండలం యర్రబాలెం గ్రామానికి చెందిన ఎల్లయ్య, శివయ్య నంద్యాల జిల్లా రామతీర్థం గ్రామానికి చెందిన మండ్ల వెంకటేశ్వర్లుల వృషభాలు తర్వాతి స్థానంలో నిలిచాయి. నిర్వాహకులకు విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. వివిధ జిల్లాలకు చెందిన 25 జతల వృషభాలు పోటీలో పాల్గొన్నాయి.

ఆంగ్ల వ్యాకరణంపై ఉచితంగా శిక్షణ

గిద్దలూరు, ఏప్రిల్ 11 : పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థులకు ఆంగ్ల వ్యాకరణంపై ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు 'గ్రీన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ' అధ్యక్షులు బిజ్జం సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న తమ కాంప్లెక్స్‌లో ఈ నెల 12 నుంచి 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఉచితంగా ఇంగ్లీషు గ్రామర్ కోచింగ్ ఇప్పించడమే కాకుండా మెటీరియల్ కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఇంటర్ చేరబోయే విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

వ్యకికి రక్తదానం

గిద్దలూరు, ఏప్రిల్ 11 : పట్టణంలో ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న వ్యక్తికి అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో పట్టణానికి చెందిన దిలీప్‌కుమార్‌రెడ్డి రక్తదానం చేసి ఆదుకున్నాడు. 14వ పర్యాయం రక్తదానం చేసిన దిలీప్‌కుమార్‌రెడ్డి పలువురు అభినందించారు.

నాన్నను ఆదరించండి..అభివృద్ధి చేస్తాం

- ఎరిక్షన్‌బాబు కుమారుడు అజిత్, కుమార్తె చెల్సియా



ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ చల్సియా

పుల్లలచెరువు, ఏప్రిల్ 11: ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో టీడీపీ ప్రచారం జోరుగా సాగుతోంది. గురువారం స్థానిక ఎర్రగొండపాలెం పట్టణంలోని చెంచు పాముల కాలనీ, ఐడియా షోరుం బజార్, డేవిడ్‌మేరీ స్కూల్ బజార్‌లో ఎరిక్షన్ బాబు కుమార్తె చెల్సియా, కుమారుడు అజిత్, టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బాబుసూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై.పాలెం నియోజకవర్గంలో తమ తండ్రి ఎరిక్షన్‌ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ గెలుపు తప్పనిసరన్నారు. ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, టీడీపీ నాయకులు గోళ్ల సుబ్బారావు, వేగినాటి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింలకు ఎరిక్షన్‌బాబు శుభాకాంక్షలు



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎరిక్షన్‌బాబు

పుల్లలచెరువు : రంజాన్ పర్వదినం సందర్భంగా ఎర్రగొండపాలెం పట్టణంలోని పెద్ద మసీదులో ముస్లింలకు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్‌బాబు శుభాంక్షలు తెలిపారు. గురువారం పట్టంలోని పెద్ద మసీదులో ముస్లిం పెద్దలను కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, టీడీపీ మండలాధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి. శనగా నారాయణరెడ్డి. షేక్ జిలాని ,పట్టణ టీడీపీ అధ్యక్షుడు షేక్ మ్యాక్స్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

కొప్పువారి వీధిలో చోరీ

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 11 : పట్టణంలోని కొప్పువారివీధిలో నివసిస్తున్న నూరె రామచంద్రుడు ఇంటిలో చోరీ జరిగింది. రామచంద్రుని కుటుంబం ఇంటికి తాళాలు వేసి సంజీవరాయునిపేట గ్రామానికి వెళ్లిన సందర్భంగా బుధవారం రాత్రి దొంగలు ఇంటి తలుపు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న 9 తులాల బంగారు నగలు, కిలో వెండి ఆభరణాలు, రూ.20వేల నగదు చోరీకి గురైనట్లు గురువారం ఇంటికి వచ్చిన రామచంద్రరావు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఐ సోమయ్య చోరీకి గుంరైన ఇంటిని పరిశీలించి దొంగల కోసం గాలింపు చేపట్టారు.

42 మద్యం సీసాలు సీజ్

బేస్తవారపేట, ఏప్రిల్,11: మండలంలోని పెద్ద ఓబినేనిపల్లె గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై బి.నరసింహారావు దాడులు నిర్వహించారు. గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతుండటంతో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకోని అతని వద్ద ఉన్న 42 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎవరైన అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై బి.నరసింహారావు తెలిపారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

గిద్దలూరు, ఏప్రిల్ 11 : రాచర్ల మండలం అనుమలపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీ జి.ఆంజనేయులు(55) గుండెపోటుతో మృతిచెందాడు. ఉపాధి పనికి వెళ్లి పనిచేస్తూ గుండెపోటుకు గురై ఒక్కసారిగా పడిపోయాడు. దీంతో సాటి కూలీలు ఉపాధి సిబ్బందికి తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్ రంగారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరంగయ్య వెంటనే స్పందించి తమ ద్విచక్ర వాహనంపై ఆంజనేయులును రాచర్లలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. ఆంజనేయులుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

- స్తంభాన్ని లారీ ఢీకొట్టడంతో ఘటన



రోడ్డుమలుపులో స్తంభాన్ని ఢీ కొట్టిన లారీ

గిద్దలూరు, ఏప్రిల్ 11 : పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని లారీ అదుపుతప్పి ఢీ కొంట్టిది. ఈ ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకొంది. లారీ ఢీకొనడంతో స్తంభం ఒకవైపుకు ఒరిగి విద్యుత్ సరపరా నిలిచిపోయింది. దాంతో విద్యుత్‌లేక ఈ ప్రాంత వాసులు రాత్రంతా ఇబ్బందులు పడ్డారు. ముస్లింలు పండుగ సమయంలో విద్యుత్ లేకపోవడంతో ఇక్కట్లకు గురికాగా గురువారం ఉదయం విద్యుత్ సిబ్బంది సరపరాను పునరుద్ధరించారు.

అగ్ని ప్రమాదంలో గడ్డివామి దగ్ధం

- 70 వేల ఆస్థినష్టం

పెద్ద దోర్నాల, ఏప్రిల్ 11: ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డివామి దగ్ధమైన ఘటన మండలంలోని జమ్మిదోర్నాల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బోయపాటి చిన్న బత్తీరయ్య గడ్డివామి దగ్ధమైంది. విద్యుత్తు తీగలకు సమీపంలో గడ్డివామి ఏర్పాటు చేయడంతో జంపర్లు లూజు కనెక్షన్ వల్ల నిప్పురవ్వలు ఏర్పడి గడ్డి తగలబడిందని ప్రాథమికంగా తెలిసింది. పెద్దఎత్తున మంటలు వ్యాపించడంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చినట్లు బాధితుడు తెలిపాడు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఇటీవలే నాలుగు ట్రాక్టర్ల వరిగడ్డి, జొన్న చొప్ప కలిపి వామిగా వేశానని రూ.70 వేలు నష్టపోయినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

వీఆర్ఏ సస్పెన్షన్

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 11 : రాచర్ల మండలం సోమిదేవిపల్లి వీఆర్ఏ భూపని వెంకటస్వామిని అధికారులు సస్పెండ్ చేశారు. గత నెల 20వ తేదిన వెంకటస్వామి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి వైసీపీని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో విచారించి వెంకటస్వామిని సస్పెండ్ చేశారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తాం : ఆర్వో



ఆర్వో డి.నాగజ్యోతి

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 11 : ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామమని రిటర్నింగ్ అధికారిణి డి.నాగజ్యోతి అన్నారు. విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం మొత్తం మీద 284 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో 56 కేంద్రాలు సమస్యాత్మకంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. అక్కడ ఎన్నికలు సజావుగా జరిగేందుకు చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశారు. 80 సంవత్సరాల పైబడిన వారికి ఇంటి వద్దనే ఓటు వేసే సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన పదిమంది వలంటీర్లను తొలగించామని, ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. నియమావళిని ఉల్లంగించినట్లు వస్తున్న ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా విచారించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్

- టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డి



గ్రామాల్లో పర్యటిస్తున్న అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 11 : టీడీపీ ప్రవేశపెట్టిన రంజాన్‌తోఫా, దుల్హన్ లాంటి పథకాలను రద్దు చేసింది జగన్‌రెడ్డి కాదా అని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మండలంలోని తిమ్మాపురం, వెల్లుపల్లి, జయరాంపురం, ఎన్.బయనపల్లి, చంద్రారెడ్డిపల్లి, కొంగళవీడు, తంబళ్ళపల్లి, తిరుపతిపల్లి, గుమ్మళ్ళపల్లి, పొదలకొండపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఏ గ్రామానికి వెళ్లినా, ప్రజలు ఎదురేగి పూలమాలలు వేసి శాలువాలు కప్పుతూ మంగళ హారతులతో స్వాగతం పలుకడం విశేషం. రంజాన్ పర్వదినం అయినప్పటికీ ముస్లింలు అశోక్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం సంక్షోభాన్ని మిగిల్చిందని అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే వలంటీర్లకు రూ.10వేల గౌరవేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. వృద్ధులకు రూ.4వేల ఫించన్, వికలాంగులకు రూ.6వేల ఫించన్ ఇంటి వద్దకే వచ్చి ఇస్తామన్నారు. గత ఎన్నికల్లో తనపై గెలిచిన వ్యక్తులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. తాను ఓటమి చెందినప్పటికీ గిద్దలూరులోనే ప్రజల మధ్య నివాసం ఉన్నానని, పక్క నియోజకవర్గాలకు పారిపోయే వ్యక్తిని కానని అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. రానున్న ఎన్నికలు గిద్దలూరు వాసికి, పక్క నియోజకవర్గ వాసికి పోటీ అని, అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధిని గతంలో చేసి చూపించిన తనకు ఓట్లు వేసి గెలిపించాలని, ఎంపీ అభ్యర్థిగా మాగుంటను గెలిపించాలని కోరారు. మైనారిటీల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి బెల్లంకొండ సాయిబాబా, మండల టీడీపీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ బుడత మధుసూదన్, ఆయా గ్రామాల టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

లాకులు బిగించి.. మట్టితో నింపేసి

సాగర్ నీటిని దిగువకు పంపేందుకు అధికారుల కసరత్తు

త్రిపురాంతకం, ఏప్రిల్ 11: సాగర్ కుడి ప్రధాన కాలువ ద్వారా పలు గ్రామాలకు తాగు, సాగు నీరు వెళ్లే మేజర్లలో త్రిపురాంతకం ఎన్నెస్పీ అధికారులు మట్టితో నింపారు. తాగు నీటి అవసరాలకోసం ఈ నెల 8న నాగార్జునసాగర్‌లో నీటిని విడుదల చేశారు. శుక్రవారం ఉదయం నాటికి సాగర్ జలాలు జిల్లా సరిహద్దుకు చేరే అవకాశం ఉంది. ఈ నీరు నేరుగా దిగువకు పంపించాలని అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.దీంతో సబ్ డివిజన్ పరిధిలో 12 మేజరు ఉండగా ఆయా మేజర్ల నుంచి నీరు కిందకు పోకుండా చూస్తున్నారు. మేజర్లకు నీరు విడుదల చేసే లాకులను బిగించి మట్టితో ఆ తూములను కూడా నింపుతున్నారు. తద్వారా నీరు లీకేజీ లేకుండా దిగువకు పోతుందని అధికారులు భావిస్తున్నారు.

చెరువులు నింపాలని వినతి

త్రిపురాంతకం మండల పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య ప్రారంభమై నెల రోజులైంది. అయినప్పటికీ, అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదు. దీనికి తోడు నాలుగు రోజుల నుంచి పలు గ్రామాల ప్రజలు తమ గ్రామాల్లో తాగునీటి సమస్యను తీర్చేందుకు సాగర్ జలాలతో చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేస్తున్నారు. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని అధికారులకు విన్నవించారు. కానీ ఇక్కడి తాగునీటి సమస్య పరిస్థితిని ఉన్నతాధికారులకు నివేదించాల్సిన అధికారులు అసలు సమస్యను పట్టించుకోవడం లేదు. ఇక్కడి ప్రజలకు తాగునీటి సమస్యను మరింత జఠిలం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తమ ప్రాంతం నుంచి తాగునీరు దిగువకు పోతున్నా.. ఆ నీటితో తాము గొంతు తడుపుకోలేక పోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని నాన్ నోటిఫైడ్ చెరువులతో పాటు కుంటలకు సాగునీటిని విడుదల చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



మట్టితో నింపిన లాకులు

అశోక్‌రెడ్డితోనే నియోజకవర్గ అభివృద్ధి

ఎన్నికల ప్రచారంలో ఆయన సోదరి గీత

బేస్తవారపేట, ఏప్రిల్ 11: గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన సోదరి గీత ప్రజలను అభ్యర్థించారు. గురువారం ఆమె బేస్తవారపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. గాంధీ బజార్, నెహ్రూబజార్, జగనామకుల వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిచారు. గతంలో టీడీపీ హాయంలో ముత్తుముల అశోక్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో అశోక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిని గెలపించి అభివృద్ధిని సాధించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మూప్పూరి రాము, సైదులు, సుబ్రహ్మణ్యం, అరుణ్ కుమార్, రోషన్‌బాబు, జలగం అనిత తదితరులు పాల్గొన్నారు.



బేస్తవారపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గీత

ఎన్నికలు పూర్తయితేనే రెవెన్యూ సేవలు..!

- పెద్ద సంఖ్యలో పెండింగ్ అప్లికేషన్లు
- ఆన్‌లైన్‌లో ఎక్కించాలంటే లంచం
- కార్యాలయానికి రాని తహసీల్దార్

కొమరోలు, ఏప్రిల్ 11: ఎన్నికలు పూర్తయ్యే వరకు మండలంలో రెవెన్యూ సేవలు అందే పరిస్థితి కనిపించడం లేదు. ఎవరికైనా అత్యవసరంగా పనులు కావాల్సి వస్తే పెద్ద మొత్తంలో కప్పం కట్టాల్సి వస్తోంది. కార్యాలయానికి రావాలంటే కారుకు డీజిల్ కొట్టించాలని ముందుగానే మామూళ్ల వసూలు చేస్తున్నారు.

ఎన్నికల ముందు తహసీల్దార్‌గా ఉన్న రమాదేవిని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బదిలీ చేశారు. అనంతరం బేస్తవారిపేట తహసీల్దార్ ఇన్‌చార్జ్‌గా వచ్చారు. అయితే తాను ఎన్నికల విధుల కోసం మాత్రమే వచ్చానని మిగిలిన విధులు చేయనని చెప్పారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో ఇక్కడే ఉన్న డిప్యూటీ తహసీల్దార్ మల్లిఖార్జునరావుకు ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగిస్తూ, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఆయన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కార్యాలయానికి ఎప్పుడు వస్తారో..? ఎప్పుడు వెళ్తారో..? కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులకు అవసమైన ఈడబ్ల్యూఎస్, ఓబీసీ, కులం, ఆదాయం వంటి ధ్రువపత్రాల కోసం సచివాలయాల్లోనూ దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్లు, బ్యాంకుల్లో రుణాల కోసం 1బీల కోసం దరఖాస్తు చేస్తున్న రైతులు ఆయన కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. ఆయన కార్యాలయానికి రావాలంటే ముందుగానే కారుకు డీజిల్ కొట్టాలని పలువురు వీఆర్‌వోలు రైతులకు చెబుతుండడం గమనార్హం. దీంతో డబ్బులు ఇవ్వని రైతులు, విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రస్తుతం రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒక సర్వే నెంబరులో ఒక భాగం రిజిస్టర్ అయితే ఆ సర్వే నెంబరు మొత్తం రెడ్‌మార్కు పడి 1బీ రావడం లేదు. ఈ విష యం తెలియని రైతులు తమ పొలం ఆన్‌లైన్‌లో లేదని రెవెన్యూ అధికారులకు తెలియజేసినా, ఎలాంటి ప్రయోజనం కనిపించడం లేదు. ఈ సమస్యపై ఎవరైనా రైతు లు వీఆర్‌వోల వద్దకు వెళితే.. కారులో పెట్రోలు పోయించండి, రేపు కార్యాలయంలో ఫక్షన్ వుంది అంటూ డబ్బు లు డిమాండ్ చూస్తూ ఇబ్బందులు పెడుతున్నారు.

స్థానికంగా ఉండని అధికారులు

కొమరోలు మండలంలో పనిచేస్తున్న మండల అధికారులు, గ్రామస్థాయి అధికారులు విధిగా స్థానికంగా ఉండాలి. ప్రభుత్వం వారికి డీఏ, హెచ్‌ఆర్ఏ అలవెన్సులు ఇస్తుంది. వాటిని అనుభవిస్తున్న తహసీల్దార్ గిద్దలూరులో నివాసం ఉంటున్నాడు. ప్రజలెవరైనా సమస్యలపై వస్తే వారిని అక్కడికే పిలిపించుకొని పంచాయతీలు చేస్తూ, కాలం వెలిబుచ్చుతున్నారు. ఇక విద్యార్థులకు, మాముళ్లు ముట్టజెప్పని రైతులకు సమస్యలు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రస్తుత తహ సీల్దార్ తీరుపై విచారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కొమరోలుకు రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించాలని సూచిస్తున్నారు.



తహసీల్దార్ కార్యాలయం

భక్తి శ్రద్ధలతో రంజాన్

- మతపెద్దల ఆధ్వర్యంలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- ఉపవాస దీక్షల విరమణ

మార్కాపురం వన్‌టౌన్, ఏప్రిల్ 11: ఈద్ ఉల్ ఫితర్(రంజాన్) పర్వదినాన్ని ముస్లింలు గురువారం సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తక్బీర్ చదువుతూ, ఈద్గాల వద్దకు చేరుకున్నారు. కంభం రోడ్డులోని పెద్ద ఈద్గా, నాగులవరం రోడ్డు, తర్లుపాడు రోడ్లలోని ఈద్గాలలో ఈద్ నమాజ్ చదివారు. ఇమామ్‌లు ప్రత్యేక నమాజ్‌లు ఖుద్బా చదివి, ధార్మిక సందేశం ఇచ్చారు. అనంతరం సర్వమానవాళి సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ముస్లింలు ఈద్గాల వద్ద, మసీద్‌ల వద్ద పేదలకు దానధర్మాలు చేశారు. టీడీపీ నియోజకవర్గ పోల్ మేనేజ్మంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి ఈద్గాలలో పాల్గొని ప్రార్థనలు చేశారు.

పొదిలి: పవిత్ర రంజాన్ పండుగను గురువారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే న్నలు, పెద్దలు బగ్గవలం వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న ఈద్గావద్దకు వచ్చి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం మతపెద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేశం సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు చేశారు.

శీతల పానియాలు ఏర్పాటు

పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల పాత, కొత్త యూనియన్ ఫోటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్‌ల ఆధ్వర్యంలో శీతలపానియాల స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలకు ఏటా మాదిరిగానే ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు యూనియన్ అధ్యక్షుడు యద్దనపూడి బ్రహ్మం, రావూరి శ్రీకాంత్‌లు మజ్జిగ ప్యాకెట్‌లు, లస్సీప్యాకెట్‌లు అందజేశారు.

పెద్ద దోర్నాల : రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలను తీసుకున్న ముస్లింలు నెలవంక సందర్శన అనంతరం పండుగను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఈద్గా వద్దకు ముస్లింలు ఐక్యంగా వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు దాన ధర్మాలు చేశారు.

త్రిపురాంతకం : ముస్లింలు రంజాన్ పండుగను గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని వెల్లంపల్లి, దూపాడు, మేడపి గ్రామాలతో పాటు మండల కేంద్రమైన త్రిపురాంతకంలో ముస్లింలు రంజాన్ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొని దాన ధర్మాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

కంభం : కంభం, అర్ధవీడు మండలాల్లో ముస్లింలు గురువారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ రంజాన్ పండుగ సామరస్యానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక. పవిత్ర దివ్యఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాసదీక్షలు చేసిన ముస్లింలు పలువురు పేద ముస్లిం కుటుంబాలకు జకాత్, ఫిత్రా వంటి దానధర్మాలు చేస్తారు. బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ఉపవాస దీక్షలు విరమించారు. గురువారం ఉదయం ఈద్‌గా వద్దకు చేరుకున్న ముస్లింలు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మతగురువు ఆరీఫ్ ఖురాన్ పఠనం చేశారు. గిద్దలూరు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

గిద్దలూరు : రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా జరుపుకున్నాయి. ఈద్గాల వద్దకు వెళ్లి సామూహికంగా ప్రార్థనలు చేశారు. రంజాన్ పర్వదిన ప్రాముఖ్యత గురించి మత బోధకులు వివరించారు. పట్టణంలోని నంద్యాల రోడ్డులో, కొంగళవీడు రోడ్డులోని ఈద్గాల వద్ద ముస్లింలు సామూహికంగా ప్రార్థనలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనల కార్యక్రమం నిర్వహించారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.




మార్కాపురం, త్రిపురాంతకంలో ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన ముస్లింలు




దోర్నాలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు, మార్కాపురంలో నమాజ్ చదువుతున్న భక్తులు

దర్శిలో టీడీపీ కూటమి ప్రచార జోరు

- డాక్టర్ లక్ష్మికి ప్రజల బ్రహ్మరథం
- ఆశీర్వదించండి అందరికీ న్యాయం చేస్తామని హామీ


డాక్టర్ లక్ష్మికి హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

దర్శి, ఏప్రిల్ 11 : టీడీపీ కూటమి దర్శిలో జోరుగా ప్రచారాన్ని నిర్వహిస్తోంది. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పట్టణంలోని గురువారం 9, 11 వార్డుల్లో ప్రచారం చేశారు. తొలుత దర్శి - పొదిలి రోడ్డులోని సాయిబాబా గుడిలో పూజలు చేసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావుతో కలిసి లక్ష్మి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. ఆమెపై పూలు చల్లి మహిళలు స్వాగతం పలికారు. ఆప్యాయంగా పలుకరించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ మీరు చూపిస్తున్న ఆదరణ మరువలేనన్నారు. టీడీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దర్శి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని, అందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పుల్లలచెరువు చిన్న తెలుగు మహిళా ఎం.శోభారాణి, దేవతి మహానంద, నారపుశెట్టి మధు, నారాయణ, దత్తు, మోహన్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాడపాకుల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు తిండి నారాయణరెడ్డి, జనసేన పార్టీ సీహెచ్ కొండయ్య, పసుపులేటి చిరంజీవి, కుప్పాల పాపారావు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి 20 కుటుంబాలు

టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత్‌సాగర్, టీడీపీ జిల్లా యువ నాయకుడు మాగుంట రాఘవరెడ్డి, దర్శి నియోజకవర్గ టీడీపీ మాజీ ఇన్‌చార్జి పమిడి రమేష్ సమక్షంలో మండలంలోని దేవవరం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. టీడీపీ నమ్మకంతో వచ్చిన అన్నివర్గాల వారికీ న్యాయం చేస్తామని నేతలు హామీ ఇచ్చారు.

టీడీపీలో చేరిన 50 కుటుంబాలు

కురిచేడు : మండలం దొడ్లపాడు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు గురువారం టీడీపీలో చేరారు. కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో వారంత చేరారు. దొడ్లపాడు గ్రామానికి చెందిన బేతంశెట్టి బ్రహ్మయ్య, సమిడిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్పంచ్ భర్త జ్యోతి వెంకటయ్య, అమికాలు, రమేష్, ఉగ్గయ్య, పాలంకయ్య ఏడుకొండలు, కృపయ్య వారి అనుచరులు టీడీపీలో చేరారు. వారిని డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, పమిడి రమేష్, మాగుంట రాఘవరెడ్డి కండువాలు వేసి పా ర్టీలోకి ఆహ్వానించారు. వారిని పార్టీలో చేర్పడంలో మండల పార్టీ అధ్య క్షుడు పిడతల నెమిలయ్య, కాట్రాజు నాగరాజు కృషి చేశారు.

మార్గ'దర్శి'గా మారుస్తాం

దొనకొండ : దర్శి నియోజకవర్గ ప్రజల బాగోగుల కోసం నిరంతరం కృషి చేసి, దర్శిని ప్రకాశం జిల్లాలో మార్గదర్శిగా నిలుపుతానని దర్శి నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దొనకొండలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని చేశారు. దొనకొండకు చేరిన లక్ష్మి, పమిడి రమేష్, మాగుంట రాఘవరెడ్డికి టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. పమిడి రమేష్ రాకతో టీడీపీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో వచ్చారు. బాణసంచా కాల్చుతూ, పూలవర్షం కురిపించి స్వాగతం పలికారు. అనంతరం ప్రచారం జోరుగా సాగింది. ఈసందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఇంటికి తాగునీరు, పొలానికి సాగునీటిని అందిస్తామన్నారు. విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు మెరుగుపర్చుతామన్నారు. టీడీపీ పరిశ్రమల కారిడార్‌కు శ్రీకారం చేస్తే దానిని వైసీపీ గాలికి వదిలేసిందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే దానిని పూర్తి చేసి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మాగుంట రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో ఉత్సాహం ప్రారంభమైందని జూన్ 4న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారన్నారు. ఇదే ఉత్సాహంతో కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, నాయకులు వీరపనేని వెంకన్నచౌదరి, దర్శి నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పులిమి రమణాయాదవ్, వల్లపునేని వెంకటస్వామి, కొమ్మతోటి సుబ్బారావు, వడ్లమూడి చెన్నయ్య, కొత్తం రఘునాదరెడ్డి, తోటా కోటేశ్వరరావు, కామేపల్లి నారాయణమ్మ, దుగ్గెపూడి కోటేశ్వరరావు, షేక్ ముసామియా, షేక్ తోహిద్, సింగమనేని హనుమంతు, నిమ్మకాయల సుబ్బారెడ్డి, ఫణిదపు వీరాంజనేయులు, కుందుర్తి లక్ష్మణ్, వైకె చౌదరి, అంకాల మల్లి, పోతిపోగు చెన్నయ్య, మరికొందరు నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

దళితులకు అండ

తాళ్లూరు : రానున్న టీడీపీ ప్రభుత్వం దళితులకు అండగా ఉంటుందని కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భరోసా ఇచ్చారు. మండలంలోని టీడీపీ ఎస్సీ సెల్ నేతలు గురువారం దర్శి వెళ్లి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్‌ను కలిసి మద్దతు తెలిపారు. దళితుల ఇబ్బందుల, ఎస్సీ కాలనీలో సమస్యలను లక్ష్మికి విన్నవించారు. వైసీపీ పాలనలో దళితులు దగాపడ్డారని వివరించారు. టీడీపీ ప్రభుత్వం దళితులకు అండగా ఉండి, న్యాయం చేయాలని కోరారు. దీనిపై డాక్టర్ లక్ష్మి స్పందిస్తూ వచ్చేది టీడీపీ ప్రభుత్వమని, తాను గెలవగానే మీ సమస్యలను పరిష్కరిస్తామని, మీకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో దర్శి టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు రావినూతల పరిశుద్ధరావు, అనపర్తి సుబ్బారావు, చాట్ల డానియేల్, పాలెపోగు రాజు, ఎఫ్రాయిమ్, లక్ష్మయ్య, పాలెపోగు స్వామి దాసు, వెంకట్రామయ్య పాల్గొన్నారు.



లలిత్‌సాగర్, రాఘవరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన దేవవరం గ్రామస్థులు.. దొనకొండలో డాక్టర్ లక్ష్మి, రాఘవరెడ్డి ప్రచారం

టీడీపీలోకి ఊళ్లకు ఊళ్లు

- హనుమంతునిపాడు, సీఎస్‌పురం మండలాల్లో భారీగా చేరికలు
- వైసీపీని వీడిన వందలాది కుటుంబాలు
- ఉగ్ర కోసం ఒక్కటైన మామాఅల్లుడు


వైసీపీని వీడి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన మహ్మదాపురం గ్రామస్థులు

కనిగిరి, ఏప్రిల్ 11 : కనిగిరి నియోజకవర్గంలో వైసీపీని వీడి కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో వందలాది కుటుంబాలు చేరుతున్నాయి. డాక్టర్ ఉగ్ర ఎంతో వ్యూహంగా అడుగులు వేస్తున్నారు. పాతవారిని కలుపుకొని పోతూనే కొత్తవారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. కనిగిరి ప్రాంతాభివృద్ధి జరగాలంటే ఉగ్ర గెలవడం ఎంతో అవసరమని భావించిన రాజకీయ ఉద్ధండులు కూడా డాక్టర ఉగ్ర చెంతకు చేరుతున్నారు. ఆయన గెలుపున కృషి చేస్తామని బాహాటంగా ఏ పదవులు ఆశించకుండా సంపూర్ణ మద్దతు ప్రకటించడం రాష్ట్రంలోనే కనిగిరి నియోజకవర్గం ప్రత్యేక చర్చగా మారింది. దీంతో వైసీపీ క్యాంపు టెంట్‌లో గుబులు మొదలైంది. డాక్టర్ ఉగ్రపై నమ్మకంతో నాలుగు నెలలుగా స్వచ్ఛందంగా వేలాది కుటుంబాలు వైసీపీని వీడి ఉగ్రకు మద్దతు పలుకు తున్నాయి. చేరినవారంతా బాధ్యతగా గ్రామాల్లో తిరుగుతూ టీడీపీ పథకాలపై విస్తృత ప్రచారాన్ని చేస్తున్నారు.

హనుమంతునిపాడు, సీఎస్‌పురంలో ..

హనుమంతునిపాడు మండలంలోని మహ్మదాపురంలో బుధవారం రాత్రి మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి (ఎస్టీఆర్) ఆధ్వర్యంలో వైసీపీని వీడి ఉగ్ర సమక్షంలో 100 కుటుంబాలు, సీఎస్‌పురం మండలంలోని 73 కుటుంబాలు టీడీపీలో చేరాయి. అదేవిధంగా సీఎస్‌పురం మండలంలోని రేగచెట్లపల్లి గ్రామానికి చెందిన 10కుటుంబాలు, లక్ష్మీనరసాపురం గ్రామానికి చెందిన 63కుటుంబాలు వైసీపీని వీడి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి డాక్టర్ ఉగ్ర పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.

ఉగ్ర గెలుపునకు కృషి చేస్తాం : మామాఅల్లుడు

సుదీర్ఘ అనుభవం ఉన్న రాజకీయ నేత మాజీ ఎంపీపీ, పోతు కొండారెడ్డి బుధవారం రాత్రి డాక్టర్ ఉగ్ర సమక్షంలో వైసీపీని వీడి టీడీపీకి మద్దతు ఇస్తూ ఆయన గెలుపుకు కృషి చేసేందుకు సిద్ధమయ్యారు. అదేవిధంగా టీడీపీలో బలమైన నేతగా ఉన్న మండల పార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, పోతుకొండారెడ్డి మామాఅల్లుడు కాగా ఒకే ప్రాంతానికి చెందిన వారు కావడం విశేషం. ఎంపీటీసీ ఎన్నికల్లో పోతుకొండారెడ్డి వైసీపీ తరుపున పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, టీడీపీ తరఫున తక్కెళ్లపాడు పంచాయతీ హోరాహోరీగా తలపడ్డారు. ప్రస్తుతం మామా అళ్లుళ్లు ఒక్కటై డాక్టర్ ఉగ్ర గెలుపునకు కృషి చేస్తామని ముందు కొచ్చారు. దీంతో చినఅలవలపాడు, లింగారెడ్డిపల్లి, కొత్తపల్లి, తక్కెళ్లపాడు, కంచర్లవారిపల్లి, నారపరెడ్డిపల్లి, కార్తీకపురం గ్రామాలకు చెందిన 2800 మంది ఓటర్లు టీడీపీ వైపునకు వచ్చినట్లే. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇరు వర్గాల నాయకులు ఒక్కటై ఉగ్ర విజయానికి కృషి చేసేందుకు సిద్ధం కావడం అతిశయోక్తి కాదు.

టీడీపీలో 18 కుటుంబాల చేరిక

పామూరు : తూర్పుకట్టకిందపల్లి గ్రామానికి చెందిన 18 కుటుంబాలు కనిగిరి లోని ఉగ్ర క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి టీడీపీలో చేరారు. వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఉగ్ర ఆ హ్వానించారు. అందరూ ఐక్యతతో టీడీపీ కూటమి అభ్యర్థుల విజయానికి శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, నీరుకట్టు మాల్యాద్రి, ఉప్పలపాటి హరిబాబు, తుమ్మ అంజనేయులు, అల్లు వెంకటేశ్వర్లు, మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ తోనే పేదల అభివృద్ధి

పామూరు, (సీఎస్‌పురం) : వైసీపీ పాలనలో పెరిగిన ధరల భారంతో అల్లాడుతున్న అన్నివర్గాల ప్రజలకు టీడీపీతో ఊరట లభిస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర ఆదేశాల మేరకు బోయమడుగుల పంచాయతీలోని తుంగోడు, పిల్లిపల్లి, బోయమడుగుల, బాలపల్లి, వెంకటాయచెరువులో గురువారం బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాలపై ప్రచారం చేశారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాగిశెట్టి చిన మాలకొండయ్య, రామకృష్ణంరాజు, కోనంకి వెంకటకొండయ్య, బత్తుల వెంకటాద్రి, తిరుపతయ్య, వెంకటస్వామి, మల్లికార్జున, అల్లూరయ్య, వెంకటేశ్వర్లు, సీహెచ్ తిరుమలయ్య, పాశం వెంకటేశ్వర్లు, జోసెఫ్, రమేష్, నారు తిరుమలనాయుడు పాల్గొన్నారు.

ప్రతి పథకం ప్రజా సంక్షేమం కోసమే

పీసీపల్లి : చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు ప్రజా సంక్షేమం కోసమని టీడీపీ నాయకులు అన్నారు. మండలంలోని తలకొండపాడు, మెట్లవారిపాలెం గ్రామాలలో గురువారం బాబు ష్యూరిటీ..భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర భవిష్యత్, ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. ఇంటింటికీ వెళ్లి గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్, చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే రూ.4వేల పింఛన్ ఇస్తారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, ఆడపిల్లల చదువుకు కళలకు రెక్కలు పథకం కింద ఏటా రూ.15000 అందజేస్తారన్నారు. కార్యక్రమంలో వీరపనేని పెద్దన్న, కసిరెడ్డి ఓబులరెడ్డి, పోలినేని మాలకొండయ్య, దేవరపు కొండపనాయుడు, నెలకుర్తి మాల్యాద్రి, ము ప్పూరి మాల్యాద్రి, వీరనారాయణ, ఉప్పుగుండ్ల చినశివరామయ్య, వేమూరి శ్రీను, ఎలీషా, గుంటగాని జోసెఫ్, మూలె సత్తిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




వేదికపై కూర్చున్న కొండారెడ్డి, పిచ్చాల.. టీడీపీలో చేరిన తూర్పుకట్టకిందపల్లి గ్రామస్థులు.. తలకొండపాడు గ్రామంలో శ్రేణుల ప్రచారం


పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఉగ్ర

పూలేకు నివాళి

బహుజనుల బాంధవుడు : డాక్టర్ ఉగ్ర

కనిగిరి, ఏప్రిల్ 11: బహుజనుల బాంధవుడు మహాత్మా జ్యోతీరావ్‌పూలె అని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. పూలె జయంతి సందర్భంగా గురువారం కారు స్టాండు వద్ద పూలె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలె తన బాల్యం నుంచి అంటరానితనం నిర్మూలనకై పోరాడరన్నారు. విద్య ద్వారానే అంటరాని తనం నిర్మూలన సాధ్యమని నమ్మి బాలికలకు చదువు అవసరమని చాటిచెప్పారన్నారు. భార్య ద్వారా పాఠశాలను స్థాపించి బాలికలకు చదువు నేర్పించిన మహాత్మా పూలె అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, వీవీఆర్ మనోహరరావు (చిరంజీవి), శ్రీనివాసరెడ్డి, షేక్ ఫిరోజ్, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, ఐవీ నారాయణ, పల్లా మాలకొండరావు, గిఫ్ట్ ఆర్టికల్స్ కొండలు, ఏనుగు శ్రీనివాసులురెడ్డి, కాసుల శ్రీరాంయాదవ్ పాల్గొన్నారు.

పామూరు : సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతీరావుపూలే అని విశ్రాంత బ్యాంకు మేనేజర్ తాళ్లూరి సాల్మన్‌రాజు కొనియాడారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డుమెంబర్ షేక్ నాయబ్‌రసూల్, శేషంమోషే, భాస్కర్, జ్యోతిరాజు, ఈర్ల కోటేశ్వరరావు, ఓం ప్రకాష్, మస్తాన్‌రావు, యశ్వంత్‌పాల్, గంధం ఏసుదాస్, ఏలియా, వెంకటనారాయణ, సునీల్ పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలతో పేదలకు మేలు

టీడీపీ మండల పార్టీ కన్వీనర్ పిచ్చాల

కనిగిరి : సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకెంతో మేలు చేకూరనుందని టీడీపీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి అన్నారు. మండలంలోని కలగట్ల గ్రామంలో గురువారం సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పిచ్చాల మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలన్నారు. ఒక్క చాన్స్ అంటూ వచ్చి రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిన జగన్‌రెడ్డికి ఒక్క చాన్స్‌తోనే ఇంటికి పంపాలన్నారు. కనిగిరిలో ప్రధానంగా నెలకొన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుల సైకం మాలకొండారెడ్డి, నారపరెడ్డి(యడవల్లి) శ్రీనివాసులురెడ్డి, సిద్దాటపు వెంకటరెడ్డి, టీకాల పెద్దన్న, కలగట్ల గ్రామపార్టీ అధ్యక్షులు, బూత్‌ఇంచార్జిలు, కన్వీనర్‌లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రెండు ప్రాంతాల్లో మద్యం పట్టివేత

దొనకొండ, ఏప్రిల్ 11 : మండలంలోని రెండు గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఉన్న మద్యం సీసాలను పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ సంపత్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని చందవరంలో ఆవులమంద గ్రామానికి చెందిన పాలపర్తి నారాయణ వద్ద ఉన్న 54 బాటిల్స్, దొనకొండ ప్రధాన సెంటర్‌లో కట్టకిందపల్లి గ్రామానికి చెందిన కాటే చెన్నకేశవులు వద్ద 30 మద్యం బాటిల్స్ అనుమతులు లేకుండా ఉండడంతో ఇద్దరినీ అదుపులోకి తీసుకొని బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతి

ముండ్లమూరు, ఏప్రిల్ 11 : ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని తమ్మలూరు గ్రామంలో గురువారం జరిగింది. అందిన వివరాల మేరకు పూరిమిట్లకు చెందిన సర్పరూప గోపి (17), అదే గ్రామానికి చెందిన చొప్పరపు అయ్యప్ప ట్రాక్టర్ నడుపుతూ తమ్మలూరు వెళ్తున్నారు. అకస్మాత్తుగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో ట్రాక్టర్‌ను నడుపుతున్న గోపి అక్కడికక్కడే మృతిచెందగా అయ్యప్ప తీవ్రగాయాలైనట్లు సమాచారం. మృతి చెందిన గోపికి తల్లితండ్రులు లేరు.

ఘనంగా రంజాన్


ముస్లింలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్న డాక్టర్ ఉగ్ర


దొనకొండలో నమాజ్ చేస్తున్న ముస్లింలు

- ప్రార్థనల్లో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతం
- డాక్టర్ ఉగ్ర


ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కనిగిరి, ఏప్రిల్ 11: రంజాన్ ప్రార్థనల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పొదిలి రోడ్డులోని ఈద్గా వద్ద గురువారం జరిగిన రంజాన్ వేడుకల్లో ఆయన ముస్లింలతో కలిసి పాల్గొన్నారు. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు చెప్పారు. ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరించి వారిని ఆలింగనం చేసుకున్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ విశిష్టత అని ఉగ్ర పేర్కొన్నారు. తోటి వారి పట్ల ప్రేమ, దయతో ముస్లింలు మెలగడమే కాకుండా వారి కష్టాలను పంచుకునే గొప్ప మనసున్న వారని అభినందించారు. కనిగిరి ప్రాంతం సుభిక్షంగా, ప్రజలంతా ఆరోగ్యంగా..ఆనందంగా ఉండాలని అల్లాహ్‌ను ప్రార్థించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ చినమస్తాన్, షేక్ ఫిరోజ్, జంషీర్, అహ్మద్, గుడిపాటి ఖాదర్, రోషన్‌సంధాని, జిలాని, నజిముద్దీన్, బడేబాయి, జానీ, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, తమ్మినేనివెంకటరెడ్డి పా ల్గొనగా, మున్సిపల్ చైర్మన్ గఫార్, వైసీపీ నాయకులు కూడా పాల్గొన్నారు. టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్రతోపాటు, వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ పాల్గొన్నారు. వారు ఎదురెదురుగా తారసపడడంతో ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం ఫొటోలు తీసుకోవడం ఆకర్షణగా నిలిచింది.

పామూరు : రంజాన్ వేడుకలను (ఈదుల్ ఫితర్) ముస్లింలు భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. నెల రోజులు ఉపవాసాలను పాటించిన ముస్లింలు బుధవారం సాయంత్రం ఆకాశంలో నెలవంక దర్శనం కావడంతో గురువారం రంజాన్ పండుగను చేసుకున్నారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో తెల్లవారుజాము నుంచే మసీద్‌లలో ప్రార్థనలు చేశారు. సీఎస్‌పురం రోడ్‌లోని ఈద్గా వద్ద, పెద్ద మసీద్‌లో పెష్ ఇమామ్ షేక్ కరిముల్లా సాహెబ్ ప్రార్థనలు చేశారు. ప్రపంచ మానవాళికి రంజాన్ వెలుగునిచ్చిందని, శాంతి, దయ, కరుణ బోధించడమే ఇస్లాం ధ్యేయమని మతపెద్దలు తెలిపారు. వగ్గంపల్లి మోపాడు, లక్ష్మీనరసాపురం నుచ్చుపోద, కందులవారిపల్లె ఈద్గాలవద్ద ప్రార్థనలు చేశారు. అనంతరం శ్మశానం లో పూర్వీకుల సమాధుల వద్ద దువా చేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈద్గాల వద్ద భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు

దర్శి, ఏప్రిల్ 11 : మండలంలో రంజాన్ వేడుకలను ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని కురిచేడు రోడ్డులోని ఈద్గాలో ప్రార్థనలు చేశారు. టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, భర్త డాక్టర్ లలిత్‌సాగర్ ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు.

దొనకొండ : మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెలరోజులు గడిపిన ముస్లింలు గురువారం మసీద్‌ల వద్ద సామూహిక ప్రార్థనలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం చిన్నాపెద్దలు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. అనంతరం ఈద్గా వద్దకు చేరిన పేదలకు దానాలు చేశారు.

తాళ్లూరు: పలు గ్రామాల్లో రంజాన్‌ను ఘనంగా నిర్వహించారు. రమణాలవారిపాలెం, రజానగరం, మల్కాపురం, రామభద్రాపురం, తూర్పుగంగవరం, నాగంబొట్లపా లెం, బొద్దికూరపాడు, లక్కవరంలో ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. పేదలకు దానాలు ఇచ్చారు.

ఘనంగా పమిడి పుట్టినరోజు వేడుకలు


పమిడికి శుభాకాంక్షలు చెప్తున్న మాగుంట, తాళ్లూరు తమ్ముళ్లు

తాళ్లూరు, ఏప్రిల్ 11 : దర్శి నియోజవర్గ టీడీపీ మాజీ ఇన్‌చార్జి పమిడి రమేష్ పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తాళ్లూరులో కేక్ కట్ చేసిన అనంతరం తెలుగు తమ్ముళ్లు పెద్దసంఖ్యలో ఒంగోలు తరలివెళ్లారు. రమేష్‌కు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర టీడీపీ యువనేత మాగుంట రాఘవరెడ్డి, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, టీడీపీ యువనేత నవులూరి విద్యాసాగర్, మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మానం రమేష్‌బాబు, ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్‌కాలేషావలి, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి జీ వేణుబాబు, టీడీపీ నేతలు పిన్నిక రమేష్, రాచకొండ వెంకట్రావు, వంగపల్లి నాగేశ్వరరావు, కురిచేటి శ్రీనివాసరావు, పాలెపోగుదాసు, నుసుంకృష్ణారెడ్డి, పుట్టానరసింహారావు, ఎజ్రా పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న దొనకొండ టీడీపీ శ్రేణులు

రమేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు

దొనకొండ : ఎన్నికల ప్రచారంలో బాగంగా దొనకొండ విచ్చేసిన దర్శి నియోజకవర్గ టీడీపీ మాజీ ఇన్‌చార్జి పమిడి రమేష్ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, నాయకులు దుగ్గెంపూడి చెంచయ్య విప్పర్ల లక్ష్మీరావు, శృంగా రపు నాగసుబ్బారెడ్డి, మన్నెం గాలయ్య, పత్తి వెంకటేశ్వర్లు, యరగొర్ల బసవయ్య మరికొందరు నేతృత్వంలో పమిడి రమేష్ కేకు కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నవమి వేడుకలు ప్రారంభం

పామూరు ఏప్రిల్ 11 : శ్రీ రామ నవమి నవరాత్రి వేడుకలను రాచూరివారి బజార్‌లోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గురువారం బలిజవారి ఉభయం సందర్భంగా ఉభయదాతలు పూజలు నిర్వహించారు. భక్తులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. నవరాత్రులు సందర్భంగా ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు, లక్కీ డిప్ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



తెలుగుదేశం
ప్రజాగళం
రేపల్లె, వేమూరు నియోజకవర్గం
ఆంధ్రప్రజల భవిష్యత్తుకు భరోసానిస్తూ..
ప్రజాగళం కార్యక్రమానికి నేడు వేమూరు నియోజకవర్గం
కొల్లూరుకు మరియు రేపల్లె నియోజకవర్గానికి విచ్చేయుచున్న
మన ప్రియతమ నాయకులు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
స్వాగత సుమాంజలులు తెలుపుతూ...
ఈ బహిరంగ సభకు విచ్చేయుచున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి అతిరథమహారథులకు,
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు స్వాగతం - సుస్వాగతం
బహిరంగ సభలు : ది.12.04.2024
శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు వేమూరు నియోజకవర్గం కొల్లూరు అనంతబోగేశ్వరస్వామి గుడి (శివాలయం) సెంటర్ వద్ద
శుక్రవారం సాయంత్రం 6 గంటలకు రేపల్లె ఎన్.టి.ఆర్. సర్కిల్ వద్ద జరుగును.
నక్కా ఆనందబాబు
వేమూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి
అనగాని సత్యప్రసాద్
రేపల్లె నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి
తెన్నేటి కృష్ణప్రసాద్
బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఉమ్మడి ఎంపి అభ్యర్థి


● గుంటూరు : ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



భక్తి శ్రద్ధలతో.. రంజాన్

● ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు
● వేలాదిగా తరలి వచ్చిన ముస్లింలు


బాపట్ల ఇస్లాంపేట ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

బాపట్ల, ఏప్రిల్ 11: పవిత్ర రంజాన్ పండుగను గురువారం జిల్లా అంతటా ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బుధవారం రాత్రి నెలవంక దర్శనంతో గురువారం ఈద్ ఉల్ ఫితర్ పర్వ దినాన్ని అట్టహాసంగా చేసుకున్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసిన వారు దీక్ష లు విరమించి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద జరిగే ప్రార్థనలకు చిన్నా పెద్ద తారత మ్యం లేకుండా భారీగా హాజరయ్యారు. ఒకరినొకరు పలక రించుకుంటూ, ఆలింగనాలు చేసుకుంటూ సందడి చేశారు. ఈద్గా మైదానాల వద్దకు పెద్దసంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గాల వద్ద ప్రార్థనల అనంతరం రంజాన్ విశిష్టతను చాటిచెబుతూ మతపె ద్దలు ప్రత్యేక సందేశాలు ఇచ్చారు. పోలీసులు ఈద్గాల వద్ద బందోబస్తు నిర్వహించారు. పేదలకు అన్నదానం, వస్త్రదానం, ఫిత్రా అందజేశారు.

● నరసరావుపేటలోని ప్రకాష్‌నగర్ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణ నలుమూలల నుంచి ముస్లింలు ప్రార్థనలకు వేలాదిగా తరలి వచ్చారు. ప్రకాష్‌నగర్ వీధులు ముస్లింలతో కిటకిట లాడాయి. సాహి ఇమామ్ రజా ప్రత్యేక ప్రార్థనలను చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రార్థనలకు హాజరై ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని పెదతు రకపాలెం, చినతురక పాలెం, ములకలూరు తదితర గ్రామాల్లో రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.

● బాపట్లలోని పలు ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని ఇస్లాంపేట, జమేదారుపేట ఈద్గాలు ముస్లింలతో కిటకిటలాడాయి. కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, వివిధశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ముస్లింలకు రంజాన్ శుభా కాంక్షలు తెలిపారు.


మంగళగిరిలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న నారా లోకేశ్

ఏల్చూరులో వైసీపీ మూకల దాష్టీకం

● టీడీపీ ప్రచార రథంపై దాడి, ధ్వంసం
● డ్రైవర్, అడ్డుకున్న గ్రామస్తుడికి గాయాలు


వైసీపీ దాడిలో ధ్వంసమైన టీడీపీ ప్రచార రథం

సంతమాగులూరు, ఏప్రిల్ 11: మా ప్రాంతంలోనే ప్రచారం నిర్వహిస్తావా అని సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో వైసీపీకి చెందిన రౌడీ మూకలు రెచ్చిపోయాయి. గ్రామంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ప్రచార రథంపై దాడి చేసి ధ్వంసం చేశారు. దాడిలో వాహనం ముందు బంపరు, మైకు సెట్టు, డోర్లను ధ్వంసం చేశారు. డ్రైవర్ అన్నపాటి సునీల్‌కు గాయాలయ్యా యి. ఎన్నికల ప్రచారంలో భాగంగా వీధుల్లో తిరుగు తున్న వాహనం ఏల్చూరు గ్రామానికి చెందిన ఓ సీనియర్ వైసీపీ నాయకుడు నివాసం ఉండే ప్రాంతానికి వెళ్లగా ఆ పార్టీకి చెందిన రౌడీమూకలు ప్రచార వాహనంపై దాడి చేశారు. డ్రైవర్‌పై దాడి చేసి టీడీపీ ప్రచార రథానికి వైసీపీ జెండాలను కట్టి రాక్షసా నందం పొందారు. అదేగ్రామానికి చెందిన విజయరెడ్డి దాడిని అడ్డుకుని డ్రైవర్‌ను కాపాడే ప్రయత్నం చేయగా ఆయనను చిత కబాది, అతడి బైక్‌ను సైడు కాలవలో పడేసి దుర్భాషలాడారు. సమాచారం తె లుసుకున్న టీడీపీ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ప్రజాగళం నేడే

● కొల్లూరు, రేపల్లెలో బహిరంగ సభలు
● చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
● పెద్దసంఖ్యలో హాజరు కానున్న టీడీపీ శ్రేణులు
● ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే అనగాని, ఆనందబాబు



బాబు పర్యటన ఇలా..

శుక్రవారం మధ్యాహ్నం హెలి కాప్టర్‌లో చంద్రబాబు కొల్లూరులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగుతారు. అక్కడి నుంచి రోడ్డు మా ర్గంలో కొల్లూరుకు చేరుకుని ప్రజా గళం సభలో ప్రసంగిస్తారు. అనంత రం రోడ్డు మార్గంలో రేపల్లె ఎన్టీఆర్ సర్కి ల్‌కు చేరుకుని అక్కడ జరిగే సభ లో ప్రసంగిస్తారు. రాత్రికి రేపల్లెలోని టీడీపీ కార్యాలయంలో బస చేస్తారు. శనివారం ఉదయం పార్టీ నేతలతో సమీక్ష అనంతరం మధ్యాహ్నం తాడేపల్లికి రేపల్లెలోని హెలి ప్యాడ్ నుంచి వెళ్తారు.

వేమూరు, రేపల్లె, ఏప్రిల్ 11: ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శుక్రవారం వే మూరు, రేపల్లె నియోజకవర్గాల్లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఆయా కొల్లూరు, రేపల్లెలో జరిగే ప్రజాగళం బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను టీడీపీ నేతలు ఇప్పటికే పూర్తి చేశారు. మధ్యాహ్నం వేమూరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరులో బహిరంగ సభ జరగనుండగా, సాయంత్రం రేపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ప్రజాగళం సభ జరగనుంది. ఒకే రోజు రెండు నియోజకవర్గాల పరిధిలో చంద్రబాబు పర్యటన నేపథ్యంలో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. వేమూరులోని బాపట్ల లోక్‌సభ టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు ఇంటి సమీపంలో హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లను గురువారం మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద 500 మంది మహిళలతో చంద్రబాబుకు స్వాగతం ప లుకుతామని విజయ్‌బాబు తెలిపారు. వేమూరు నుంచి రోడ్డు మార్గంలో చంద్రబాబు కొల్లూరుకు వచ్చి అక్కడ శివాలయ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో ప్రసంగించనున్నారు. ఆయా ఏర్పాట్లను గురువారం ఆనందబాబుతో కలిసి రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య పరి శీలించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలతో పాటు తెనాలి పరిసర ప్రాంతాల నుంచి భారీగా జనసమీకరణ చేయాలని నాయకులకు ఆనంద బాబు సూచించారు. పెద్ద సంఖ్యలో ప్రజాగళం సభకు తరలి వచ్చే కూటమి శ్రేణులు, టీడీపీ అభిమానులకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆనందబాబు తెలిపారు. చంద్రబాబు అనుమతిస్తే వేమూరులో హెలికాప్టర్ దిగిన వెంటనే మహి ళలతో ఇష్టాగోష్ఠిని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజాగళం సభ విజయవంతంపై ఆనందబాబు భట్టిప్రోలు, చుండూరు, అమృతలూరు, వేమూరు తదితర ప్రాంతాల్లో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేశారు.


ఉప్పూడి రోడ్డులోని హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనగాని, చంద్రబాబు భద్రతా సిబ్బంది

రేపల్లెలోనే రాత్రి బస

ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ప్రజాగళం సభ అనంతరం చంద్రబాబు రాత్రి బస రేపల్లె లోనే ఉంటుందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఉప్పూడి రోడ్డులోని హెలిప్యాడ్, ఎన్టీఆర్ సర్కిల్ సభా ప్రాం గణాన్ని గురువారం ఆయన పరిశీలించి ఏర్పాట్లపై నాయకు లకు, కార్యకర్తలకు సూచనలు చేశారు. నాయకులు, కార్యకర్త లు, అభిమానులు భారీగా పాల్గొని చంద్రబాబు పర్యటనను వి జయవంతం చెయ్యాలని కోరారు. సభ అనంతరం టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు రాత్రికి బస చేస్తారని తెలిపారు.

వేమూరులో హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే వెంకట సుబ్బయ్య, అధికార పార్టీ ప్రతినిధి విజయబాబు


పోలీసుల పేరుతో.. సైబర్ క్రైమ్

● టెలికమ్యూనికేషన్స్ నుంచి అంటూ ఓ మహిళ ఫోన్
● సెక్స్ స్కాండల్, మనీ లాండరింగ్ చేసినట్లు అభియోగాలు
● మహారాష్ట్ర పోలీస్ ఐడీ స్కైప్ ద్వారా లైన్‌లోకి తీసుకుని బేరాలు
● చివరి క్షణంలో అప్రమత్తమై ఫేక్ కాల్‌గా గుర్తించిన బాధితుడు




గుంటూరు, ఏప్రిల్ 11: సైబర్ నేరగాళ్లు సరికొత్త మో సాలకు తెర తీశారు. ఓటీపీలు, టాస్కులు వంటి నేరాలపై ప్రజల్లో అవగాహన కలగడంతో రూటు మార్చి పోలీసుల పేరుతో భయభ్రాం తులకు గురి చేసి వీడియో కాల్ చేసి నగదు బదిలీ చేయాలని మోసాలకు పాల్పడు తున్న ఘటన గుంటూరులో తాజాగా వెలుగు చూసింది. లోక్‌సత్తా సంస్థ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న గుంటూరుకు చెందిన కొత్తా సూర్య చివరి క్షణంలో అప్రమత్తమై ఫేక్‌కాల్‌గా గుర్తించి సైబర్ క్రైమ్ నుంచి తప్పించుకున్నారు. ఇందుకు సంబం ధించిన వివరాలు.. ఓ అపరిచిత మహిళ ఫోన్ చేసి తాను డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూని కేషన్స్ (డీవోటీ) నుంచి మాట్లాడుతున్నట్లు సూర్య కు చెప్పింది. ఆధార్ కార్డుతో లింకైన మరో ఫోన్ నెం బరుపై కేసు నమోదైందని చెప్పి కాల్‌ను ముంబై పోర్ట్ పోలీసులకు బదిలీ చేసింది. నగ్న వీడియోల లింకులు పంపారని, మహిళలతో అసభ్యంగా ప్రవర్తించారని, మీ పేరు మీద 24 కేసులున్నాయి తాను మీపై నమోదైన కేసులకు ఇన్‌చార్జినని ఓ వ్యక్తి సూర్యకు చెప్పాడు. అయితే ఆ నెంబర్ తనది కాదని, తానెప్పుడూ ముంబైలో సిమ్ తీసు కోలేదని చెప్పగా మీ పేరుతో ఈ నెంబర్ ఉందని దీని ద్వారానే అనేక నేరాలు జరిగాయని అందు వల్ల మీరు ఒకసారి ముంబై పోర్ట్ పోలీస్‌స్టేషన్‌కు రావాలని చెప్పాడు. అయితే ప్రస్తుతం తాను వేరే పెళ్లి హడావుడి లో ఉన్నందున తర్వాత వస్తానని సూర్య బదులి చ్చారు. స్కైప్ ద్వారా స్టేట్మెంట్ ఇవ్వాలని, మహా రాష్ట్ర పోలీస్ 236 అనే స్కైప్ ఐడీ ద్వారా లైన్‌లోకి రావాలని చెప్పాడు. దీంతో సూర్య ఆ ఐడీ ద్వారా స్కైప్‌లో వారితో వీడియో కాల్‌లోకి వారు చెప్పినట్లు కనెక్ట్ అయ్యాడు. ఈ క్రమంలో వ్యక్తిగత వివరాలు అడుగుతూనే.. నెంబరు మీది కాదంటున్నారు, ఏ నేరం చేయలేదంటున్నారు కాబట్టి ఒకసారి సైబర్ క్రైమ్ వారిని సంప్రదించి కేసు క్లోజ్ చేస్తానని చెప్పి వైర్లెస్ సెట్ ద్వారా పోలీసు అధికారుల తరహాలో మాట్లాడుతున్నట్లు అతడు మాట్లాడాడు.

సూర్య ఆధార్ కార్డు నెం బర్ తీసుకుని మనీ లాండరింగ్ వంటి మరో రెండు కేసులు నమోదయ్యాయని అతడు చెప్పాడు. గతంలో జెట్ ఎయిర్ వేస్ ఎండీ నరేష్ గోయల్ ఆస్తులపై దాడి చేసిన సమయంలో అక్కడ లభించిన వాటిలో మీ ఏటీఎం కార్డు కూడా లభించిందని, మీ పేరుతో ముంబై కెనరా బ్యాంకులో అకౌంట్ ఉందని దాని ద్వారా రెండు కోట్ల లావాదేవీలు జరిగాయని బెదిరించాడు. ఆ కేసుకు తానే ఇన్‌చార్జినంటూ పోలీస్‌స్టేషన్ వివరాలు తీసుకుని నల్లపాడు పోలీసులు వచ్చి అరెస్టు చేస్తారని బెదిరించాడు. తాను పెళ్లి హడావుడిలో ఉన్నానని సూర్య చెప్పగా.. లైన్లో ఉండండని చెప్పిన అతడు పక్కకు వెళ్లి ఓ అధికారితో మాట్లాడినట్లు మాట్లాడి మళ్లీ లైన్‌లోకి వచ్చి సరే మూడు రోజుల వరకు మీకు వెసులుబాటు ఇవ్వాలంటే వెంటనే తాము పంపే అకౌంట్‌కు రూ.50 వేలు సెక్యూరిటీ డిపాజిట్ పంపాలని ఇండస్‌ఇండ్ బ్యాంకు ఖాతా నెంబరు పంపాడు. అయితే తన ఫోన్లో చార్జింగ్ అయిపోతుందని ఇంటికి వెళ్లిన తర్వాత డబ్బు పంపిస్తానని సూర్య చెప్పగా ఫోన్‌లైన్లో ఉన్న వ్యక్తి సరేనన్నాడు. ఆ తర్వాత అనుమానం వచ్చిన సూర్య వెంటనే ముంబైలో ఉన్న తన స్నేహితుడికి ఫోన్ చేసి అడగ్గా ఇదే తరహాలో ఇటీవల అనేక మోసాలు జరిగాయని తనకు కూడా ఇలాంటి ఫేక్ కాల్ వచ్చినట్లు అతను చెప్పారు. దీంతో సూర్య ఇండస్ ఇండ్ బ్యాంకు వారిని సంప్రదించగా ఆ బ్యాంకు ఖాతా ముంబైదే గాని అయితే ఇప్పటికే పలువురు మోసపోయినట్లు చెప్పారు. ఆ ముఠా కేసుల పేరుతో సీబీఐ, ఈడీ అధికారులమని సినిమా సెట్టింగ్‌లు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి ఫోన్లు చేసి డబ్బు దోచుకుంటున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఈ తరహా కాల్స్‌కు ఎవరూ స్పందించవద్దని, అప్రమత్తంగా ఉండాల ని పోలీసులు కోరుతున్నారు.


కొలకలూరులో శివరామయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న భువనేశ్వరి

రాక్షస పాలకులను గద్దె దించాలి

● నిజం గెలవాలి యాత్రలో నారా భువనేశ్వరి
● వేల్పూరు, కొలకలూరులో బాధిత కుటుంబాలకు పరామర్శ

వేల్పూరు(శావల్యాపురం), ఏప్రిల్ 11: రాష్ట్రంలో రాక్షస పాలన ఉంది. రాక్షస ప్రభుత్వం రాజ్యమేలుతుంది. ప్రజలను నరకడం, హింసించడం తప్ప వైసీపీ గూండాలకు మరేదీ తెలియదు. అలాంటి పాలకులను గద్దె దించాలి. బావితరాలు, రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్కరూ ఓటును ఆయుధంగా మలుచుకుని వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి.. అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనే శ్వరి పిలుపునిచ్చారు. నిజం గెలివాలి కార్యక్రమంలో భాగంగా గురువా రం ఆమె శావల్యాపురం మండలం వేల్పూరు, తెనాలి మండలం కొలక లూరులో పర్యటించారు. చంద్రబాబు అరెస్టు సమయంలో గుండెపోటుతో మృతిచెందిన వేల్పూరు గ్రామానికి చెందిన తెలుగుయువత సభ్యుడు బోయపాటి మణికంఠ, కొలకలూరులో దాచేపల్లి శివరామయ్య కుటుంబస భ్యులను భువనేశ్వరి పరామర్శించారు. ఈ సందర్భంగా వేల్పూరు కళా మందిర్ సెంటర్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలను ఉద్దే శించి ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ పులిబిడ్డలే పచ్చసైనికులని, వారంతా సైకిల్‌ను తొక్కుకుంటూ ముందుకెళ్లి టీడీపీ జండాను రెపరెపలాడించా ల్సిన సమయం ఆసన్నమైందన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు నిర్బంధించారని, అందుకే ఎప్పుడూ బయటకు రాని తాను మహిళా శక్తిని చాటేందుకు నిజాన్ని గెలిపించేందుకు కార్యకర్తల మధ్యకు వచ్చానన్నారు. ఇసుక మాఫియాను అడ్డుకున్న టీడీపీ నేత మన్యం సుబ్బయ్యను కిరాతంగా పొట్టనబెట్టుకున్నారన్నారు. జై జగన్ అనమంటే జై చంద్రబాబు అన్నందుకు మాచర్లలో చంద్రయ్యను దారుణంగా చంపా రన్నారు. తాగునీరు అడిగినందుకు హంసవేణి అనే మహిళకు రెండు కళ్ళు పీకేశారని, నందికొట్కూరులో ముస్లిం మహిళను వైసీపీ నాయకులు అవహేళన చేశారన్నారు. వైసీపీ రాక్షస పాలనలో 30,196 మంది మహి ళలు కనిపించకుండా పోయారని తెలిపారు. చంద్రబాబు కోసమో, లోకేశ్ కోసమో తాను కార్యకర్తల మధ్యకు రాలేదని, ప్రజాస్వామ్యం నిలబడాలని, రాష్ట్రాన్ని అరాచకాలకు, అక్రమాలకు అడ్డాగా మార్చిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకే కార్యకర్తల మధ్యకు వచ్చానన్నారు. సూపర్‌సిక్స్ పథకా లతో మహిళలకు, రైతులకు, యువతకు మేలు జరగనుందన్నారు. పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జడ్పీటీసీ పారా హైమావతి, టీడీపీ మండల అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


వేల్పూరులో మణికంఠ కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న భువనేశ్వరి

ప్రజాసంక్షేమం కూటమితోనే సాధ్యం

- చెత్తపై పన్నువేసిన సీఎంకు గుణపాఠం చెప్పాలి
- అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్



రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన తిమ్మనపాలెం వైసీపీ నాయకులు

అద్దంకి, ఏప్రిల్ 11: చెత్తపై పన్ను వేసిన చెత్త సీఎం జగన్మోహనరెడ్డి మాత్రమే అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి అద్దంకి పట్టణంలోని 7వ వార్డులో ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫెస్టో గురించి వివరించారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అద్దంకి పట్టణంలో టీడీపీ హయాంలో 90 శాతం పూర్తయిన టిడ్కో ఇళ్ళకు ఇంతవరకు మోక్షం లేదన్నారు. రూ.82 కోట్లతో చేపట్టిన మంచి నీటి పథకం పనులు ఇంకా పూర్తికాలేదన్నారు. సీఎం జగన్ సిద్ధం అని తిరుగుతున్నారు కాని ప్రజలు మాత్రం ఓడించటానికి సిద్ధం అయ్యారన్నారు. అప్పులలో రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉందని, కొనఊపిరి తో ఉన్న రాష్ట్రాన్ని ఎన్డీఏ కూటమి ఆక్సిజన్‌లా బతికిస్తుందన్నారు. రాజధాని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు కేంద్రం సహకారంతో పూర్తి చేయటంతో పాటు, పాలనను గాడిలో పెట్టడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ నుంచే పెంచిన పెన్షన్ ఇవ్వటం జరుగుతుందన్నారు. వలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదన్నారు. వైసీపీ దుర్మార్గపు పాలనను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మే 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే రవికుమార్ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు చిన్ని శ్రీనివాసరావు, కుందారపు రామారావు, సీతమ్మ, పిన్నింటి శ్రీదేవి, బోడెంపూడి కొండలు, రావిపాటి హరి, మాదాల రామాజంనేయులు, నర్రా శ్రీనివాసబాబు, బిళ్ళపాటి రామాంజనేయులు, ఎనుమల శ్రీను, ఎనిగండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాలలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు స్థానికులు ఘన స్వాగతం పలికారు.



ఎమ్మెల్యే రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన అంబడిపూడి బీసీ కాలనీ వాసులు

టీడీపీలో చేరిన అంబడిపూడి బీసీ కాలనీవాసులు

బల్లికురవ, ఏప్రిల్ 11: మండలంలోని చినఅంబడిపూడి బీసీ కాలనీవాసులు గురువారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను చిలకలూరిపేటలోని ఆయన స్వగృహంలో కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు. కాలనీకి చెందిన కోవూరి ప్రభాకరరావు, సుబ్బారావు, రాజు, రవిబాబు, ఆలకుంట శ్రీనివాసరావు తదితరులు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే రవికుమార్ వారికి పార్టీ కండువాలు మెడలో వేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేతలు దద్దాల అంజయ్య, మందలపు సుధాకర్, పల్లపు కోటిస్వామి, కోవూరి చిన అంకమ్మ, ముత్యాలు, పల్లపు శ్రీను, వీరనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన తిమ్మనపాలెం సర్పంచ్, వైసీపీ నాయకులు

మేదరమెట్ల, ఏప్రిల్ 11: మండలంలోని తిమ్మనపాలెంకు చెందిన వైసీపీ నాయకులు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేశారు. గురువారం తిమ్మనపాలెం సర్పంచ్ సాధినేని లక్ష్మికుమారి శ్రీనివాసరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు ముసులూరి వెంకట్రావు, సాధినేని రఘుబాబు, ముసులూరి రమేష్‌బాబు, నూతలపాటి చలపతిరావు, పణిదం ఏడుకొండలు, బెల్లం రవీంద్రబాబు, తూమాటి హర్షవర్ధన్, సాధినేని బ్రహ్మం, సాధినేని రామకృష్ణ, ముసులూరి అఖిల్, సాధినేని శ్రీధర్‌బాబు, గాడిపర్తి వెంకటేశ్వర్లు తదితరులకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గపు పాలనను అంతం చేయడానికి కూటమికి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని చెప్పారు. సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.



అద్దంకి: టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

పూలే ఆశయసాధనకు కృషిచేయాలి

చీరాలటౌన్, ఏప్రిల్ 11: పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని చీరాల న్యాయవాదుల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం స్థానిక గడియార స్థంభం కూడలిలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రమేష్‌బాబు, కొప్పోలు వాసుబాబు, మస్తాన్‌రావు, తారక్, రామకోటేశ్వరరావు. శంకర్, మణి నాగశయన తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సంతమాగులూరు గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి విద్యార్థులు నివాళులర్పించారు. గ్రంథపాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ అంటరాని తనం నిర్మూలనకు కృషిచేసిన సంఘ సంస్కర్త పూలే అని అన్నారు. మహిళలకు విద్య కోసం ఆయన కృషిచేశారన్నారు.

అద్దంకిటౌన్: మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు వివిధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బంగ్లారోడ్డులోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు అంకం కిరణ్‌కుమార్, నక్కా కాంతారావు, శ్రీనివాసరావు, హనుమంతరావు, నాగయ్య, వీరాంజనేయులు, వెంకట్రావు, అశోక్, పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు అంబేడ్కర్ విగ్రహం సర్కిల్ ఆవరణంలో నిర్వహించారు. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జైభీమ్ పేరుతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు.

చీరాల: మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శనీయుడని వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం గడియార స్థంభం సెంటర్లోని పూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అంతకుముందు వెంకటేష్, ఆయన సతీమణి గీత పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వెంకటేష్ పాల్గొన్నారు.

కూటమి గెలుపు రాష్ట్రానికి అవసరం



దేవినూతల నాయకులను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న కూటమి అభ్యర్థి కొండయ్య

చీరాల, ఏప్రిల్ 11: నియోజకవర్గంలో అందరి మన్ననలు పొందేవిధంగా అడుగులు వేద్దామని టీడీపీ, జనసే, బీజేపీ కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య చెప్పారు. గురువారం నియోజకర్గంలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. టీడీపీ దేవినూతల గ్రామ అధ్యక్షుడు గోనబోయిన ఏడుకొండలు ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. వారి మెడలో కొండయ్య పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక గడియార స్థంభం సెంటర్లోని పూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో కొండయ్య పాల్గొన్నారు. వేటపాలెం మండలం దేశాయిపేటలో జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ డిక్లరేషన్‌తో ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. అంతకుముందు చీరాల ఎంజీసీ మార్కెట్‌లో కొండయ్య శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కొండయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు గెలివాల్సిన చారిత్రక అవసరాన్ని వివరించారు.

ఎన్డీఏ గెలుపు.. అభివృద్ధికి మలుపు

వేటపాలెం(చీరాల), ఏప్రిల్ 11 : కూటమి గెలుపు అభివృద్ధికి మరో మలుపు. అందుకు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్, చీరాల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంఎం కొండయ్యలను గెలపించుకుందామని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని దేశాయిపేట పంచాయితీ పరిధిలో గురువారం రాత్రి నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమానికి కృష్ణప్రసాద్, కొండయ్యలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు నాతాని ఉమామహేశ్వరరావు, సజ్జా వెంకటేశ్వరరావు, నాశిక వీరభద్రయ్య, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

మార్టూరు, ఏప్రిల్ 11: ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ ఇస్తామని గాండీవ రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ పి.శరత్ బాబు అన్నారు. గురువారం రాత్రి మార్టూరులోని విజయలక్ష్మి కల్యాణ మండపంలో కృషి జీవన్ ఆధ్వర్యంలో వ్యవసాయ సుస్థిరతకు ప్రకృతి సేద్య ప్రణాళికపై రైతులతో జరిగిన ఆత్మీయ సమావేశానికి శరత్ బాబు అధ్యక్షత వహించగా, ప్రకృతి వనం ఫౌండర్ ఎంసీవీ ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తక్కువ పెట్టుబడితో ప్రకృతి వ్యవసాయం చేపట్టే విషయంలో రైతులకు అఖిల భారత కిసాన్ సంఘ్ కార్యనిర్వాహకులు ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు అవగాహన కలిగించారు. అనంతరం పలువురు రైతులను సత్కరించారు. కార్యక్రమంలో జలగం కుమారస్వామి, రైతులు పాల్గొన్నారు.

నీటిని పంట పొలాలకు మళ్లిస్తే చర్యలు

పర్చూరు, ఏప్రిల్ 11: వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా మంచి నీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపేవిధంగా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య పేర్కొన్నారు. సాగర్ కాలువ ద్వారా మంచినీటి అవసరాల కోసం విడుదల చేస్తున్న నీటి విషయంపై అధికారులకు గురువారం పలు సూచనలు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల సారథ్యంలో మంచినీటి చెరువులను నింపేవిధంగా ఆదేశాలు జారీచేసినట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా పంట పొలాలకు నీటిని మళ్లిస్తే అట్టివారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు, పశువులకు తాగునీటికి ఇబ్బందిలేకుండా మంచినీటి కుంటలు, చెరువులను నింపే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తహసీల్దార్ పేర్కొన్నారు.

పఠనా నైపుణ్యాభివృద్ధికి పోటీ పరీక్షలు

పంగులూరు, ఏప్రిల్ 11: పాఠశాలస్థాయి నుంచి విద్యార్థుల్లో పఠనా నైపుణ్యం పెంపొందించేందుకు పోటీపరీక్షలు ఎంతో ఉపకరిస్తాయని విద్యావేత్త పేర్ని వీరనారాయణ అన్నారు. మండలంలోని కోటపాడు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో పేర్ని సుబ్బయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం స్పెల్ బి పోటీపరీక్షలు నిర్వహించారు. మండల స్థాయిలో జరిగిన ఈ పోటీ పరీక్షలో రేణంగివరం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉదయ్‌రెడ్డి, లోకేష్‌లు ప్రథమస్థానంలో నిలిచారు. కోటపాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు శ్రావన్‌కుమార్, హేమశ్రీలు ద్వితీయ స్థానం, కొండమంజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు పవన్, గోపి, నవీన్‌లు తృతీయ స్థానం పొందారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేణుబాబు, రామకోటిరెడ్డి, సుబ్బయ్య, శ్రీనివాసరావు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తిని పరామర్శించిన గొట్టిపాటి

పంగులూరు, ఏప్రిల్ 11: మండలంలోని తూర్పుతక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన పాలపర్తి సురేష్‌ను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ గురువారం పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సురేష్ గాయపడి వైద్యచికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. సురేష్ ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట స్థానిక నేతలు కేవీ సుబ్బారావు, పచ్చా శ్రీను, గుర్రం ఆదిశేఖర్, మస్తాన్‌వలి, ఓబుల్‌రెడ్డి, జక్రయ్య, ఎనికపాటి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో బైకిస్టుకు గాయాలు

మార్టూరు, ఏప్రిల్ 11: వాహనం ఢీకొని ద్విచక్రవాహనదారుడు కాకర్ల అంజి గాయపడిన సంఘటన గురువారం మధ్యాహ్నం జాతీయరహదారిపై కోలలపూడి క్రాస్ రోడ్డు వద్ద చోటుచేసుకుంది. ఒంగోలుకు చెందిన అంజి అనే వ్యక్తి స్కూటీపై చిలకలూరిపేట వెళుతుండగా ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొనడంతో గాయపడ్డాడు. సమాచారం అందుకున్న హైవే అంబులెన్సు అతనిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం కొరిశపాడుకు చెందిన 108 వాహనంలో ఒంగోలులోని రిమ్స్‌కు తరలించారు.

వైసీపీకి గుణపాఠం చెప్పాలి

బల్లికురవ, ఏప్రిల్ 11 : అబద్ధపు హామీలతో అన్ని వర్గాలవారిని మోసం చేసిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు సార్వత్రిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని యువనేత గొట్టిపాటి కమల్‌కిషోర్(బాబి) పిలుపునిచ్చారు. గురువారం రాత్రి మండలంలోని కోటవారిపాలెంలో కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం మరలా అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అద్దంకి నియెజకవర్గంలో గతం కంటే అధిక మెజారిటీ సాధించేలా టీడీపీ కార్యకర్తలు పని చేయాలన్నారు. కార్యక్రమంలో నేతలు వడ్లమూడి అరవింద కుమార్, వడ్లమూడి వెంకయ్య, చల్లగుండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను మోసం చేసిన వైసీపీ

సంతమాగులూరు, ఏప్రిల్ 11: ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగ యువతను జగన్‌రెడ్డి మోసం చేశారని టీడీపీ యువనాయకుడు గొట్టిపాటి హర్షవర్ధన్ పేర్కొన్నారు. సంతమాగులూరు మండలం కుందుర్తి గ్రామంలో కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన తనయుడు హర్షవర్ధన్ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గాడిపర్తి వెంకట్రావు, దూపాటి ఏసోబు, తేలప్రోలు రమేష్, చేవూరి వాసిరెడ్డి, జనసేన నాయకులు చల్లా కృష్ణ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితంలేని వ్యక్తి అదృశ్యం

చీరాలటౌన్, ఏప్రిల్ 11: మతిస్థిమితం సరిలేని డొక్కా నవీన్(23) అదృశ్యమయ్యాడు. మునిసిపల్ పరిధిలోని విఠల్‌నగర్‌లో ఉండే కుటుంబసభ్యులు ఇంటి పరిసరాల్లో వెతికి ఆచూకీ లభ్యం కాకపోవడంతో వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి రవికుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మోటార్‌సైకిల్‌ను ఢీ కొట్టిన లారీ.. మహిళ మృతి

అద్దంకి, ఏప్రిల్ 11: మలుపు తిరిగే లారీ మోటార్‌సైకిల్, ట్రాక్టర్‌లను ఢీ కొట్టడంతో భార్య మృతి చెందగా, భర్తకు గాయాలయ్యాయి. మరో వ్యక్తికి కూడా బలమైన గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. అద్దంకి మండలం కలవకూరు పంచాయతీ పరిధిలోని గుర్రంవారిపాలెంకు చెందిన భార్యాభర్తలు పాలపర్తి రేణుక, సుబ్బారావు శింగరకొండ వద్ద భవనాసి చెరువులో గురువారం ఉదయం చేపలు పట్టుకొని అద్దంకి పట్టణంలోకి మోటార్‌సైకిల్‌పై వస్తూ ద్వారకా నగర్ సమీపంలో నామ్ రోడ్డుపై ఆగారు.

పట్టణంలో నుంచి వచ్చిన లారీ ద్వారకానగర్ వద్ద మరలా పట్టణంలోకి వచ్చేందుకు మలుపు తిరుగుతూ మోటార్‌సైకిల్‌తో పాటు సమీపంలో ఉన్న ట్రాక్టర్‌ను కూడా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో భార్య పాలపర్తి రేణుక (36) అక్కడికక్కడే మృతి చెందగా, భర్త సుబ్బారావు, ట్రాక్టర్ సమీపంలో నిలబడి ఉన్న ముండ్లమూరు మండలం ఉమామహేశ్వరపురం అగ్రహారంకు చెందిన గుజ్జుల శ్రీనుకు గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన శ్రీనును ఒంగోలు వైద్యశాలకు తరలించారు. సంఘటనా స్థలాన్ని పోలీస్‌లు పరిశీలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రత్నకుమారి తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో వ్యక్తి మృతి

అద్దంకి, ఏప్రిల్ 11: ఆర్టీసీ బస్టాండ్‌లో వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు .. అద్దంకి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం ఉదయం నుంచి ఓ వృద్ధుడు పడుకొని ఉన్నాడు. సాయంత్రానికి బస్టాండ్‌లోని బల్లల మీద మృతి చెంది ఉన్నాడు. మృతుడి జేబులో జి.వెంకటేశ్వర్లు అనే స్లిప్పు ఉంది. 60 సంవత్సరాలకు పైగా వయస్సు ఉంటుందని భావిస్తున్నారు. వైద్యశాలకు సంబంధించి పత్రాలు ఉన్నాయి. వైద్యం కోసం వచ్చి ఆర్టీసీ బస్టాండ్‌లో అనారోగ్యంతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపాలి

- రాష్ట్ర అభ్యున్నతే కూటమి లక్ష్యం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, ఏప్రిల్ 11: నిరంకుశ అవినీతి పాలన అంతం కోసం ప్రజలందరూ ఏకం కావాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వైసీపీ నిరంకుశ, విధ్వంస ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామన్నారు. గురువారం మార్టూరు మండలం ఇసుకదర్శిలోని క్యాంపు కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.క్షరాష్ట్ర ప్రగతి, అభ్యున్నతి, భావితరాల భవిష్యత్తు కోసం మూడు పార్టీలు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు పోటీ పడాల్సిన అధికార పార్టీ నేతలు డబ్బు సంపాదన కోసం, ఆధిపత్యం కోసం పోటీపడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నామంటూ ప్రకటనలను గుప్పిస్తూ పది రూపాయలు ఇచ్చి వేల రూపాయలను పన్నుల రూపంలో కాజేస్తూ ప్రజలను గుల్లచేస్తుందన్నారు.

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెద్దపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డికి రాజకీయ జీవితం లేకుండా ఇంటికి సాగనంపాలన్నారు. సమన్వయంలో పనిచేసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ఎన్‌డీఏ కూటమి ఆవశ్యకత ఉందన్నారు. పర్చూరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఏలూరి సాంబశివరావును మూడోసారి కూడా గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు జనసైనికులు మద్దతు తెలిపారు. గురువారం ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఇన్‌చార్జ్ పెద్దపూడి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో దుద్దుకూరు గ్రామం నుంచి పలువురు టీడీపీలో చేరారు. పార్టీలో చేరినవారిలో కంచర్లపల్లి వేణు, పసుపులేటి రాంబాబు, వేరువా పోలయ్య కంచనపల్లి హరిష్, వెంకట్రావు, కొక్కిరాల కృష్ణ, గుద్ది దుర్గా వెంకటేష్, తదితరులు ఉన్నారు.

ద్రోణాదుల గ్రామానికి చెందిన జనసైనికులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి మద్దతు తెలిపారు. మద్దతు తెలిపినవారిలో పసుపులేటి వెంకటరావు, పసుపులేటి శ్రీనివాసరావు, కోటగిరి రామకృష్ణ, హరిదాసుల శ్రీనివాసరావు, కోటగిరి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

వైసీపీ ఆర్యవైశ్య నేతలు టీడీపీలో చేరిక

మార్టూరు, ఏప్రిల్ 11: వైసీపీకి చెందిన మార్టూరు గ్రామంలోని ఆర్యవైశ్య నేతలు గురువారం టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ ఆయన పార్టీ కండువాలను మెడలో వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మద్దు హరిసీతారామయ్య (నాని), పద్మనాభుని ఫణీంద్ర కుమార్, అరవపల్లి నాగేశ్వరరావు, నారాయణం జగదీశ్, ఎక్కల విష్ణువర్ధన్, గేట్ల భానుప్రకాష్, కనమర్లపూడి పవన్, కనమర్లపూడి మహేష్, అరవపల్లి మణికంఠ, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో గుర్రం శ్రీను, కామినేని జనార్దన్, కాకోలు వెంకటేశ్వర్లు, గన్నవరం బుడే, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



పర్చూరు మార్కెట్ యార్డులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

అద్దంకి, ఏప్రిల్ 11: ముస్లింలు రంజాన్‌ను గురువారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పలువురు ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు ఉండి గురువారం రంజాన్ పండుగ ను జరుపుకున్నారు. మసీద్‌లు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దాన ధర్మాలు చేశారు. అద్దంకి పట్టణంలోని శింగరకొండ రోడ్డు, ఒంగోలు రోడ్డు తదితర ప్రాంతాలు, మండలంలోని పలు గ్రామాలలో ముస్లింలు ఈద్గాల వద్ద ప్రార్థనల్లో పాల్గొన్నారు.

బల్లికురవలో.. బల్లికురవ, ఏప్రిల్ 11: ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ పండగను గురువారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గత నెలరోజుల నుంచి ఉపవాస దీక్షలు చేసిన పలువురు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలతో ముగించారు. మండలంలోని కొణిదెన, కొప్పెరపాడు, చెన్నుపల్లి, బల్లికురవ, గుంటుపల్లి, ముక్తేశ్వరం, వైదన, కొమ్మినేనివారిపాలెం తదితర గ్రామాలలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పండుగ సందర్భంగా మసీదులను ప్రత్యేకంగా అలంకరించారు.

చినగంజాంలో.. చినగంజాం, ఏప్రిల్ 11: మండల పరిధిలోని ముస్లింలు భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని చినగంజాం, కడవకుదురు గ్రామాల్లోని ముస్లింలు ఈద్గా, మసీదుల వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు, హిందువులు అప్యాయంగా పలకరించుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చినగంజాం గ్రామంలో మసీదుపేట, ఇస్లాంపేటల పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో అధికసంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. మసీదులు, ఈద్గాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.



అద్దంకిలో ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

పర్చూరులో.. పర్చూరు, కారంచేడు, ఏప్రిల్ 11: రంజాన్ పర్వదినాన్ని మండలంలోని ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నాగులపాలెం, ఉప్పుటూరు, పోతుకట్ల, చెరుకూరు, నూతలపాడు, తదితర గ్రామాల్లో మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కారంచేడు మండలంలో రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాలు, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దగ్గుబాడు, కారంచేడు, స్వర్ణ, కుంకలమర్రు తదితర గ్రామాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మార్టూరులో.. మార్టూరు, ఏప్రిల్ 11: రంజాన్ పర్వదినాన్ని మార్టూరు, యద్దనపూడి మండలాల్లో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే మార్టూరులో మండల కాంప్లెక్స్ వద్ద ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేశారు. మార్టూరుకు చెందిన షేక్ ఫరూక్ యువకులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రాగా ఏలూరి సాంబశివరావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, యద్దనపూడి మండలంలోని పూనూరు జడ్పీ హైస్కూల్ ఆవరణలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కోనంకిలో వైసీపీ కోటకు బీటలు

- టీడీపీలో చేరిన చెంగలయ్య వర్గీయులు
- సొంత ఊరిపై పట్టుబిగిస్తున్న ఏలూరి



కోనంకిలో ఏలూరి సమక్షంలో టీడీపీ చేరిన వైసీపీ నేతలు, ఎడ్ల బండిపై ప్రచారం చేస్తున్న ఏలూరి

మార్టూరు, ఏప్రిల్ 11: మార్టూరు మండలం కోనంకి గ్రామంలో వైసీపీ బలహీనపడుతోంది. రోజురోజుకు ఈగ్రామంలో తెలుగుదేశం పార్టీ బలం పుంజుకుంటున్నది. గ్రామంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ డెయిరీ చైర్మన్, సీనియర్ నాయకుడు ఉప్పలపాటి చెంగలయ్య నాయకత్వంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అయితే, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గ్రామంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. గత కొన్నిరోజుల నుంచి వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీ వైపు క్యూ కడుతున్నారు.

కోనంకి ఏలూరి సాంబశివరావు సొంత గ్రామం. 2014, 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏలూరి విజయం సాధించినప్పటికి గ్రామంలో చెంగలయ్య నాయకత్వంలో వైసీపీతో గట్టి పోటీని ఎదుర్కొన్నారు. దాంతో ఈ ఎన్నికల్లో గ్రామంపై ఏలూరి ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలోని టీడీపీ నాయకులు కోటపాటి సురేష్, ఉప్పలపాటి చక్రపాణి, లీలా కృష్ణమూర్తి తదితరుల పర్య వేక్షణలో స్నేహపూర్వ వాతావరణ దిశగా సమాలోచన చేశారు. ప్రస్తుతం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కోనంకి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి వన్‌సైడ్‌గా ప్రజల మద్దతు పొందే దిశగా ఏలూరి ఎక్కుపెట్టిన బాణాలు గురితప్పకుండా లక్ష్యాన్ని చేరుకుంటున్నాయి. .అందుకు నిదర్శనమే గత నాలుగురోజులు క్రితం వైసీపీకి చెందిన వారు, ముఖ్యంగా చెంగలయ్య మద్దతుదారులతోపాటు బంధువులు కూడా ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడమే. అంతేగాకుండా గురువారం రాత్రి గ్రామంలో మాజీ సొసైటీ అధ్యక్షులు జరుగుల సాంబయ్యతో పాటు పెంట్యాల శ్రీనివాసరావు, నాయుడు రమేష్, వరికల్లు నాగేశ్వరరావు, కొర్రపాటి నాగేశ్వరరావు, కొర్రపాటి పెద్దబ్బాయి, నాయుడు స్వామి, నాయుడు శ్రీనివాసరావు, నల్లూరి కొండయ్య, పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు, చెంగలయ్య వర్గీయులు భారీగా ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈనేపథ్యంలో సొంత గ్రామమైన కోనంకి గ్రామంలో వ్యక్తిగతంగా ఏలూరికి, పార్టీ పరంగా తెలుగుదేశం పార్టీకి పట్టు పెరిగిందని రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది

కోనంకిలో ఏలూరి ఎన్నికల ప్రచారం

కోనంకి గ్రామంలో గురువారం రాత్రి ఏలూరి సాంబశివరావు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజానీకం, మహిళలు సాంబశివరావుకు హారతులు ఇచ్చి నుదుట కుంకుమదిద్ది స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్ల బండిపై ఏలూరి ర్యాలీగా గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్థులు అపూర్వ స్వాగతం పలికారు. ఏలూరి ఎన్నికల ప్రచారం తో గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది. కార్యక్రమంలో కొర్రపాటి కాజారావు, వీరవల్లి అప్పారావు, తాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మార్టూరులో.. మార్టూరు, ఏప్రిల్ 11: మార్టూరులో గురువారం రాత్రి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 15, 16వ బూత్‌లలో బాలాజీ అపార్ట్‌మెంట్, ఎస్‌ఆర్ అపార్ట్‌మెంట్‌లలో టీడీపీ కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావును గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కామినేని జనార్దన్, తగెడ్ల ఆంజనేయులు, జంపని శ్రీను, గొట్టిపాటి వెంకట్రావు, రమాదేవి పాల్గొన్నారు.



భలే చిత్రం.. రాజకీయ సమూహం!


వీరంతా ప్రధాన పార్టీల తరఫున ఎన్నికల సమరంలో తలపడుతున్న అభ్యర్థులు. గెలుపే లక్ష్యంగా ప్రత్యర్థులపై నిత్యం విమర్శనాస్త్రాలు సంధించే నాయకులు రంజాన్ పండుగపూట అంతా ఒక చోటకు చేరారు. గురువారం నెల్లూరులోని బారాషహీద్ దర్గాలో ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేసి, 'ఈద్ ముబారక్' అంటూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి (నెల్లూరు ఎంపీ), పొంగూరు నారాయణ (నెల్లూరు సిటీ), కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్), టీడీపీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, వైసీపీ అభ్యర్థులు విజయసాయిరెడ్డి (నెల్లూరు ఎంపీ), అహ్మద్ ఖలీల్ (నెల్లూరు సిటీ), ఆదాల ప్రభాకరరెడ్డి (నెల్లూరు రూరల్), రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి (కావలి), వైసీపీ జిల్లా అధ్యక్షుడు పర్వతనేని చంద్రశేఖరరెడ్డి తదితరులు ప్రార్థనలో పాల్గొన్నారు.

ప్రార్థనలతో రంజాన్

● భక్తిశ్రద్ధలతో జరుపుకున్న ముస్లింలు ● ఈద్గాలు, మసీదులలో సందడి

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 11 : జిల్లా వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ పండుగను గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ పవిత్ర మాసంలో 30 రోజులు ఉపవాస దీక్ష పాటించిన దైవ విశ్వాసకులు, అందుకు సహకరించినందుకు అల్లాహ్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రార్థనలు చేశారు. ఇస్లాం సంప్రదాయ దుస్తులతో చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ మసీదులు, ఈద్గాలకు వెళ్లి సామూహికంగా ప్రార్థనలు జరిపారు. ఇస్లాం విశిష్టతను, ముస్లింలు ఆచరించాల్సిన సన్మార్గాలను మత పెద్దలు వివరించారు. ఉదయం 6.30 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మసీదులు, ఈద్గాలలో పెద్ద ఎత్తున ప్రార్థనలు జరిగాయి. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని, కుటుంబ సభ్యులు, బంధువులతో సందడి చేశారు.





నెల్లూరులోని బారాషహీద్‌దర్గాలో ముస్లింలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఇమామ్ అబూబకర్



ఉదయగిరిలో ప్రార్థనలు



అల్లూరులో..



సంగంలో..



పొదలకూరులో..



కావలిలో చిన్నారుల సందడి

వచ్చిన ఫిర్యాదులు ఏంటి.. ఎలా పరిష్కరించారు!?

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనా ఆరా
- నెల్లూరులో కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన
- ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం
- కోడ్ ఉల్లంఘనపై కఠినంగా ఉండాలని ఆదేశం

నెల్లూరు (హరనాథపురం), ఏప్రిల్ 11 : సీ విజిల్ ఫిర్యాదులు, సోషల్ మీడియా వచ్చిన ఫిర్యాదులు ఏంటి!? వాటిని ఎలా పరిష్కరించారంటూ జిల్లా అధికార యంత్రాంగాన్ని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ప్రశ్నించారు. గురువారం నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎంసీసీ, సీ విజిల్, ఓటర్ హెల్ప్‌లైన్ 1950, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ తదితర బృందాల పనితీరును ఆయన పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీ విజిల్ ఫిర్యాదులు, సోషల్ మీడియా ఫిర్యాదులను ఎలా పరిష్కరిస్తున్నారని అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించారు. కోడ్ ఉల్లంఘనపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? సిబ్బందికి శిక్షణ పూర్తి చేశారా? తదితర విషయాలపైనా ఆరా తీశారు. ఎస్ఎంఎస్‌లు, వాట్సప్, సీ విజిల్, 1950 కాల్ సెంటర్లకు వస్తున్న ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించడం పట్ల జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.



కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీ విజిల్, ఎంసీసీలను పరిశీలిస్తున్న ముఖేష్‌కుమార్ మీనా

● స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగం

ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ ఈ నెల 18న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తిస్థాయిలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. పారదర్శకంగా, స్వేచ్ఛగా ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపడుతున్నట్లు వెల్లడించారు. పైస్థాయి నుంచి కిందిస్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు బాగుందంటూ కితాబిచ్చారు. ఆ తరువాత అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించిన ఆయన జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో భాగమైన మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పక్కాగా అమలు చేయాలని, కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగదు, మద్యం, ఇతర సామగ్రి అక్రమ తరలింపుపై నిఘా పెట్టాలన్నారు. ఎలాంటి ఘర్షణకు తావు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ హరినారాయణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఈఓకు వివరించారు. ఈవీఎంలు పూర్తిస్థాయిలో ఉన్నాయని చెప్పారు.

● అవగాహన మస్కట్ ఆవిష్కరణ

ఓటు హక్కు ఆవశ్యకత, వినియోగం తెలుపుతూ ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన మస్కట్‌ను సీఈఓ ముఖేష్ కుమార్ మీనా ఆవిష్కరించారు. 'ఓటు హక్కును వినియోగిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం, మే 13న ఓటు హక్కును వినియోగించుకుందాం!' వంటి నినాదాలతో రూపొందించిన మస్కట్ అందరినీ ఆకర్షించింది. ఆయన వెంట ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, అదనపు ఎస్పీ సౌజన్య, కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్, నోడ్ అధికారులు శర్మద, ప్రసాదరావు, సదారావు, బాపిరెడ్డి తదితరులు ఉన్నారు.

డైట్ బిల్లులేవీ!?

ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు ఆహారం అందిస్తున్న కాంట్రాక్టర్లు బిల్లుల కోసం లబోదిబోమంటున్నారు. జిల్లావ్యాప్తంగా సుమారు 8 నెలల బిల్లులు రూ.1.25 కోట్లు పెండింగ్ ఉండటంతో అవి ఎప్పుడు మంజూరవుతాయోనని ఆశగా ఎదురుచూస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినా అధికారుల పర్యవేక్షణ ఉండటంతో రోగులకు అందించే డైట్‌లో తేడా లేకుండా సరఫరా చేస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా నెలవారీ ఖర్చులు పెరిగి పోతుండటంతో తెచ్చుకున్న అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నట్లు డైట్ కాంట్రాక్టర్లు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే రూ.1.25 కోట్ల బిల్లులు పెండింగ్ ఉండగా, ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయినప్పుడే చెల్లిస్తామని అధి కారు లు తేల్చి చెబుతున్నారు. కాగా, ప్రస్తుతం ఎన్నికల సీజన్ కావడం తో రాష్ట్రస్థాయి అధికారు లంతా ఆ విధుల్లో నిమ గ్నమై ఉన్నారు. దీంతో 'డైట్' ఫైలు పెండింగ్ లోనే ఉంటోంది.

రూ.1.25 కోట్లకుపైగా బకాయిలు

- 8 నెలలుగా రోగుల ఆహార బిల్లులు పెండింగ్
- బిల్లులు పెడుతున్నా మంజూరు చేయని ప్రభుత్వం
- లబోదిబోమంటున్న కాంట్రాక్టర్లు



నెల్లూరు (వైద్యం), ఏప్రిల్ 11 : నెల్లూరులోని ప్రభుత్వం జనరల్ ఆసుపత్రిలో ప్రతి రోజూ 500 మంది రోగులు ఉంటుండగా, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు పెడుతున్నారు. భోజనంలో అన్నం, సాంబారు, రసం, కూర, చట్నీ, కోడిగుడ్డు, అరటిపండు వడ్డిస్తున్నారు. అయితే మూడు పూటలా ఆహారం పంపిణీకి ప్రభుత్వం ఒక్కో రోగికి చెల్లించేది కేవలం రూ.72 మాత్రమే. రోగులకు ప్రతిరోజు క్రమం తప్పకుండా ఆహారం పెడుతున్నా ప్రభుత్వం ప్రతి నెలా డైట్ బిల్లులు చెల్లించడం లేదు. ఇప్పటికే 7 నెలలుగా రూ.90లక్షలకుపైగా పెండింగ్ ఉంది. ఇక ఆత్మకూరు జిల్లా ఆసుపత్రిలో 100 పడకలు ఉండగా, ప్రతిరోజూ 90 మంది వరకు రోగులకు ఆహారం పంపిణీ చేస్తున్నారు. ఇక్కడా 8 నెలలుగా బిల్లులు రావటం లేదు. రూ.15.12 లక్షల వరకు బకాయి ఉంది. ప్రతి రెండు నెలలకు బిల్లులు పెడుతున్నా ప్రభుత్వం నుంచి నయాపైసా విడుదల కాలేదు. కందుకూరు, కావలి ఏరియా ఆసుపత్రుల్లో ప్రతిరోజూ 42 మంది రోగుల వరకు చికిత్స పొందుతున్నారు. ఇక్కడ కూడా 8 నెలలుగా డైట్ బిల్లులు రూ.9 లక్షల వరకు బకాయి ఉంది. అలాగే జిల్లావ్యాప్తంగా 10 సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతిరోజూ 60 మంది వరకు చికిత్సలు పొందుతుంటారు. వీరికి 11 నెలలుగా డైట్ బిల్లులు ఇవ్వలేదు. దాదాపు రూ.15 లక్షలకుపైగా కాంట్రాక్టర్లకు బకాయి ఉంది.

● వస్తాయో.. రావో!?

ప్రస్తుతం ఎన్నికలు ఉండటంతో ఇప్పట్లో డైట్ బిల్లులు ప్రభుత్వం చెల్లిస్తుందా అన్న అనుమానం కాంట్రాక్టర్ల లో వ్యక్తమవుతోంది. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధులు కూడా ప్రభుత్వం వాడేసుకుంటోంది. దీంతో డైట్ నిధులు కూడా మోక్షం ఎప్పుడు వస్తుందో తెలియక డైట్ కాంట్రాక్టర్లు ఎదురు చూడక తప్పటం లేదు.

ప్రభుత్వం నిధులు విడుదల చేస్తేనే!?



డైట్ బిల్లుల నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. 8 నుంచి 11 నెలల వరకు డైట్ బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ తిరుగుతున్నాడు. ఏది ఏమయినా ప్రభుత్వం నిధులు విడుదల చేయనిదే మేము ఏం చేయలేం.

- డాక్టర్ రమేష్‌నాథ్, ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయకర్త

ఇప్పటికే అప్పుల పాలయ్యాం

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పెడుతున్న ఆహారానికి సంబంధించి రూ.90 లక్షలకు పైగా బిల్లులు రావాల్సి ఉంది. అవి ఎప్పుడు వస్తాయే తెలియడం లేదు. ప్రతి నెల బిల్లులు మాత్రం పెడుతూనే ఉన్నాము. అప్పులు చేసి రోగులకు భోజనం వడ్డించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్నందున అధికారులంతా ఆ హడావుడిలో ఉన్నారు. ఇక మా బిల్లులు ఎప్పుడు ఇస్తారో!?

- అస్రాఫ్, జీజీహెచ్ డైట్ కాంట్రాక్టర్

నేడు ఇంటర్ ఫలితాల విడుదల

- నేటి మధ్యాహ్నం ఆన్‌లైన్‌లో వెల్లడి
- విద్యార్థుల ఉత్కంఠకు తెర

నెల్లూరు (విద్య) ఏప్రిల్ 11 : ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను శుక్రవారం విడుదల చేస్తున్నట్లు ఇంటర్‌బోర్డు ప్రకటించింది. ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి సౌరభ్‌గౌర్ తాడేపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో ఆన్‌లైన్‌లో ఫలితాలను విడుదల చేయనున్నా రు. మార్చి 1 నుంచి 20వతేదీ వరకు ఇంటటర్ పరీక్షలు జరగ్గా, ప్రథమ సంవత్సరం 26,419 మంది, ద్వితీయ సంవత్సరం 25,657 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ తర్వాత అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ జవాబు పత్రాలను స్ట్రోరేజీ పాయింట్‌లో భద్రపరిచి గత నెల 9 నుంచి మూల్యాంకనాన్ని ప్రారంభించా రు. నాలుగు విడతలుగా ఏప్రిల్ 6వతేదీ నాటికి స్పాట్‌ను పూర్తి చేశారు. స్పాట్‌లో విధులు నిర్వహించేందుకు అన్ని సబ్జెక్ట్‌లకు కలిపి 931 మంది అధ్యాపకులను నియమించారు. వేగవం తంగా స్పాట్‌ను పూర్తి చేసి జవాబు పత్రాలను విజయవాడలోని ఇంటర్‌బోర్డు కార్యాలయానికి తరలించారు. శుక్రవారం ఆన్‌లైన్‌లో ఫలితాలు విడుదల కానుండటంతో విద్యార్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ఎవరికెన్ని మార్కులు వస్తాయోనని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు సైతం ఎవరికివారు లెక్కలు వేసుకుంటున్నారు. ఫలితాలకు సంబంధించిన వివరాలు https//results-bie.ap.giv.in వెబ్‌సైట్‌లో మధ్యాహ్నం నుంచే అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.

ఉత్తర కాలువకు నీటి సరఫరా పెంపు

అనంత సాగరం : సోమశిల జలాశయం నుంచి ఉత్తర కాలువకు నీటి విడుదల పెంచారు. కాగా, డ్యాం పూర్తి సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా గురువారం ప్రాజెక్టులో 8.820 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ ఉత్తర కాలువకు 50 నుంచి 320 క్యూసెక్కులకు పెంచారు. డెల్టాకు 300, దక్షిణ కాలువకు 50 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.



కందుకూరు జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘ నాయకులు

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

నెల్లూరు (సిటీ), ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా గురువారం నగర కార్పొరేషన్ కార్యాలయంలోని ఆయన చిత్రపటానికి కలెక్టర్ ఎం హరినారాయణన్, కమిషనర్ వికాస్ మర్మత్‌లు నివాళులు అర్పించారు. సమాజం పట్ల ఆయన అనుసరించిన తీరు, దేశానికి అందించిన సందేశంపై కొనియాడారు. నేటి యువత జ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా కావలి, కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి, అల్లూరు తదితర ప్రాంతాల్లోనూ జ్యోతిబాపూలేకు నివాళులర్పించారు.



జ్యోతిరావు పూలేకు నివాళి అర్పిస్తున్న కలెక్టర్ హరినారాయణన్, కమిషనరు వికాస్

మద్య రహిత ఎన్నికలే లక్ష్యం

● సెబ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు ● అధికారులకు దిశానిర్దేశం

నెల్లూరు (క్రైం), ఏప్రిల్ 11 : మద్య రహిత ఎన్నికలే లక్ష్యమని సెబ్ డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని సెబ్ కార్యా లయంలో జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంటు సూపరింటెండెంట్, ఇన్‌స్పెక్టర్లతో ఆయన సమావేశమై మాట్లాడారు. ఎన్నికలలో ఓటర్లను మద్యం, సారాల ద్వారా ప్రలోభాలకు గురిచేయకుండా అడ్డుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకొని దాడులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి నాటు సారా కేంద్రాలపై దాడులు చేసి 11 కేసులు నమోదు చేశామని, 2100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు చెప్పారు. మద్యం అనధికార విక్రయాలపై 191 కేసులు నమోదు చేసి 194 మందిని అరెస్టు చేశామని చెప్పారు. వారి నుంచి 498 లీటర్ల మద్యం, 349 లీటర్ల బీరును స్వాధీనం చేసుకొన్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్‌ఫోర్సుమెంటు సూపరింటెండెంటు బాబు శ్రీధర్, ఏఈఎస్ ప్రభాకర్, సెబ్ ఇనస్పెక్టర్లు ఆర్. విజయభాస్కర్, ఎస్.రాగమయి, యశోధర, శ్రీనివాసులు, వెంటకరావు, ప్రసాదరెడ్డిలు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న సెబ్ డీసీ శ్రీనివాసులు

● కొనసాగుతున్న తనిఖీలు

ఎన్నికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పోలీసుల తనిఖీలు కొనసాగుతున్నాయి. గురువారం జరిపిన తనిఖీల్లో దుత్తలూరు పరిధిలో రూ.1లక్ష, రాపూరు పరిధిలో 1,99,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరులోని చిన్నబజారు పోలీసు స్టేషన్ పరిధిలో 15, దుత్తలూరులో 15, దగదర్తిలో 16, ఉదయగిరిలో ఎనిమిది, సెబ్ ఆధ్వర్యంలో 124 మద్యం సీసాలను సీజ్ చేశారు.

సౌత్‌మోపూరు రూపురేఖలు మార్చుతాం!

ప్రచారంలో టీడీపీ అభ్యర్థులు వీపీఆర్, కోటంరెడ్డి

నెల్లూరు రూరల్, ఏప్రిల్ 11 : రాజకీయంగా చైతన్యం కలిగిన సౌత్‌మోపూరు గ్రామ రూపురేఖలను తమ పార్టీ అధికారంలోకి వచ్చాక మార్చి చూపిస్తామని టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ టీడీపీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 37వ డివిజన్ మిలటరీ కాలనీ, మండలంలోని సౌత్‌మోపూరులో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి, కోటంరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని ఆయన్ను చూసి పరిశ్రమలు ఏపీకి వస్తాయన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాజధాని లేని ఏపీని పరిపాలించిన జగన్ ప్రభుత్వం చరిత్రకెక్కిందంటూ దుయ్యబట్టారు. ఐదేళ్ల సుదీర్ఘ వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు బాటలు వేయలేని జగన్ సర్కారు ప్రస్తుత ఎన్నికల్లో ఓట్ల కోసం వైసీపీ అభ్యర్థులు ప్రజల వద్దకు ఏ మొఖం పెట్టుకుని వెళ్తారని సూటిగా ప్రశ్నించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే టీడీపీ అభ్యర్థులు కావాలో అప్పుడప్పుడు యాత్రికుల్లా వచ్చి వెళ్లే వైసీపీ అభ్యర్థులు కావాలో తేల్చుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముందుగా నెల్లూరులోని కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ మేయర్ భానుశ్రీ, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, సీపీఐ సీనియర్ నేత పముజుల దశరథరామయ్య తదితరులు పాల్గొన్నారు.



సౌత్‌మోపూరులో ర్యాలీలో పాల్గొన్న వీపీఆర్, కోటంరెడ్డి

భక్తిశ్రద్ధలతో రంజాన్

ఉదయగిరి : మండలంలో గురువారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో రంజాన్‌ను జరుపుకున్నారు. మండలంలోని గండిపాళెం, వెంగళరావు నగర్, దాసరిపల్లి, బిజ్జంపల్లి, అయ్యవారిపల్లి, పుల్లాయపల్లి గ్రామాల్లోని ఈద్గాల వద్ద ఇమామ్‌లు ఖురాన్ ప్రాముఖ్యతను వివరించారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూవులను విందుకు ఆహ్వానించి, పేదలకు దానధర్మాలు చేశారు.

వరికుంటపాడు : మండలంలోని తూర్పుబోయమడగల, వరి కుంట పాడు, జడదేవి, హుస్సేన్‌నగర్, తిమ్మారెడ్డిపల్లి, వేంపాడు, విరు వూరు, కొత్తపల్లి, తోటలచెరువుపల్లి తదితర గ్రామాల్లో వేకువజాము నుంచే ముస్లింలు ఎంతో ఉత్సాహంగా ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే బంధుమిత్రులకు విందు భోజ నాలు ఏర్పాటు చేశారు.

అల్లూరు : మండలంలోని అన్ని మసీదుల్లో గురువారం రంజాన్ నమాజు నిర్వహించారు. అల్లూరు, నార్తుమోపూరు, ఇస్కపల్లిలోని మసీదుల్లో ముస్లింలు అత్యధికంగా పాల్గొని నమాజు చేశారు. అనంతరం తాము చేసుకున్న వంటకాలను స్నేహితులు, శ్రేయోభిలాషులకు పంచిపెట్టారు.

జలదంకి : మండలంలోని జలదంకి, గట్టుపల్లి, చినక్రాక, బీకే అగ్రహారం, క్రిష్టాపాడు, సోమవరప్పాడు, జమ్మలపాలెం, చోడవరం గ్రామాల్లో గురువారం ముస్లింలు రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. చినక్రాకలో జరిగిన ప్రార్థనల్లో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్రెపాటి యలమందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం : రంజాన్‌ను ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. లింగసముద్రంలోని మసీదులో జరిగిన నమాజులో మత ప్రవక్త సందేశమిస్తూ, ప్రతి ఒక్కరూ ప్రేమ, దయ, సహనం కలిగి ఉండాలన్నారు. మండలంలోని మొగిలిచెర్ల, ఆర్‌ఆర్ పాలెం, పెదపవని, చినపవని తదితర గ్రామాల్లోని ముస్లింలు రంజాన్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా లింగసముద్రంలోని ఎస్‌ఎంఎస్ మందుల షాపు యజమాని షేక్ హనీఫ్ 40 నిరుపేదలకు బిర్యానీ పొట్లాలు అందజేశారు.

దుత్తలూరు(ఉదయగిరి రూరల్) : మండలంలో ముస్లింలు రంజాన్ వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుత్తలూరుతోపాటు మండలంలోని నందిపాడు, వెంకటంపేట, నర్రవాడ, ఏరుకొల్లు తదితర గ్రామాల ఈద్గా మైదానాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. బంధుమిత్రులను విందుకు ఆహ్వానించారు.

కావలి : గురువారం కావలిలో రంజాన్ వేడుకలను నిర్వహించా రు. పట్టణంలోని వివిధ మసీద్‌ల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రైల్వేరోడ్డులోని జామియా మసీద్‌లో ముఫ్తీ రషీద్ మౌలానా ప్రార్థనలను జరిపించారు. వైకుంఠపురంలోని మదీనా మసీద్ ఈద్గాలో ముఫ్తీ జలీల్ అహ్మద్ ప్రార్థనలను చేయించారు. అలాగే పట్టణంలోని అన్ని మసీదులు, ఈద్గాలలో ప్రవక్తలు రంజాన్ పండుగ ఆవశ్యకతను వివరించారు. కొందరు మసీదులకు వచ్చి ప్రార్థనలు నిర్వహించగా, మిగిలిన వారు ఇళ్లలో ప్రార్థనలు చేశారు.



కావలి : మదీనా మసీదు ఈద్గాలో ప్రార్థనలు చేయిస్తున్న ముఫ్తీ జలీల్ అహ్మద్

కలిగిరి : మండలంలోని గురువారం ముస్లింలు దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలువురు ముస్లింలు హిందువులను విందు భోజనాలకు అహ్వానించారు. స్వీట్స్ పంచిపెట్టారు.

సీతారామపురం : మండలంలో గురువారం ముస్లింలు, భక్తిశ్ర ద్ధలతో రంజాన్‌ను నిర్వహించారు. స్థానిక మసీదుల నుంచి ఈద్గా వరకు వెళ్లి అల్లాను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ఇమామ్ షేక్ యూసూఫ్ మౌలానా ఖురాన్ సందేశమిచ్చారు.

కందుకూరు : రంజాన్‌ను ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే నూతన వస్త్రాలు ధరించి బంధు వులు, ఆత్మీయుల మధ్య పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకు న్నారు. పట్టణంలోని పెద్దమసీదు, జామియామసీదు, సంతోష్‌నగర్ మసీదులతో పాటు కోటకట్ట వీధి, పామూరు బస్టాండ్ సెంటర్, లుంబీనీవనం వద్ద ఈద్గాలలో పెద్దసంఖ్యలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఎన్నికల ప్రచారంలో భాగంగా రంజాన్ కేకు కట్‌చేసి ముస్లింలకుపంచిపెట్టారు.

బిట్రగుంట : బోగోలు మండలంలోని పలు ఈద్గాల వద్ద ముస్లిం మత గురువులు గురువారం రంజాన్ విశిష్టతను వివరించారు. విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేట, చెంచులక్ష్మీపురం, నాగులవరంలోని ఈద్గాల వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనలో భారీ సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.



జలదంకి : చినక్రాకలో జరిగిన ప్రార్థనలో పాల్గొన్న వంటేరు వేణుగోపాల్‌రెడ్డి.



బిట్రగుంట : ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఘనంగా రంజాన్

ఆత్మకూరు, ఏప్రిల్ 11 : రంజాన్ పండుగను ఆత్మకూరు పట్టణం, మహిమలూరు, కరటంపాడు, అప్పారావుపాళెం, బట్టేపాడు తదితర గ్రామాల్లో ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరులో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, పలువురు వైసీపీ నేతలు ముస్లీం సోదరులతో కలిసి ప్రార్థనలలో పాల్గొన్నారు. పలువురు టీడీపీ నేతలు ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు.



అనంతసాగరం ఈద్గాలో నమాజు చేస్తున్న ముస్లింలు

సంగం: మండలంలోని అన్ని గ్రామాల్లో రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సంగం, దువ్వూరు, సిద్దీపురం, జండాదిబ్బ, తలుపూరుపాడు, మర్రిపాడు తదితర ప్రాంతాల్లో ఈద్గాలో ప్రార్థనలు చేశారు.

అనంతసాగరం : మండలంలోని సోమశిల, అనంతసాగరం, ఉప్పలపాడు, గౌరవరం, పాతదేవరాయపల్లి, కేడీపల్లి, ముస్తాపురం, ఆమనిచిరివేళ్ల తదితర గ్రామాల్లో రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

చేజర్ల : మండల కేంద్రమైన చేజర్లతో పాటు ఆదురుపల్లి చిత్తలూరు, తిమ్మాయిపాళెం, టి.కేపాడు, మాముడూరు, పుట్టుపల్లి, పెరుమాళ్ళపాడు, మడపల్లి, పాడేరు తదితర గ్రామాల్లో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గా, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



చేజర్ల : ఆదురుపల్లి ఈద్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

అరాచక పాలనకు చరమగీతం పాడండి : కాకర్ల

వింజమూరు, ఏప్రిల్ 11: రాష్ట్రంలో నడుస్తున్న అరాచక పాలనకు ప్రజలు సమరగీతం పాడాలని ఉదయగిరి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. పట్టణంలో గురువారం సాయంత్రం వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆయన పట్టణంలోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న దుకాణదారులను కోరారు. కార్యక్రమంలో నాయకులు గొంగటి రఘునాథరెడ్డి, దంతులూరు వెంకటేశ్వరరావు, గూడా నరసారెడ్డి, నరేంద్ర, కొండపల్లి వెంకటేశ్వర్లు, చల్ల వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



వింజమూరులో ప్రచారం నిర్వహిస్తున్న కాకర్ల సురేష్ తదితరులు

రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో కాకర్ల సురేష్

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింలు ఈద్గా దగ్గర నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పాల్గొన్నారు. మత పెద్ద మౌలాసాబ్ పఠించిన దివ్య ఖురాన్ సూత్రాలను ఆలకించారు. రంజాన్ పండుగ అంటే దానాల పండుగ అని అర్థం. కఠిన ఉపవాసాలు ఉంటూ పూర్తిగా అల్లాహ్ మార్గంలో పయనిస్తూ మానవాళికి శాంతి సందేశాన్ని అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పండుగ ప్రార్థనల్లో పాల్గొనడం, పవిత్ర దువాను పొందడం తన అదృష్టంగా భావిస్తున్నానని కాకర్ల సురేష్ తెలిపారు. ప్రార్థనల అనంతరం ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు షేక్.రియాజ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు సయ్యద్ సజీల్, తదితరులు ఉన్నారు.

ఉదయగిరి రూరల్ : రంజాన్ సందర్భంగా గురువారం స్థానిక ఈద్గా మైదానంలో ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఉదయగిరి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్, వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రార్థనల్లో వారితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరిలో జరిగిన రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న కాకర్ల సురేష్

మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘననివాళి

కందుకూరు : ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. కందుకూరు టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకటకృష్ణ, భవనాసి వెంకటేశ్వర్లు, చుండూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పూలే జయంతి కార్యక్రమాన్ని బీసీ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోకి కోవూరు రోడ్డులో ఉన్న ఓ కల్యాణ మండపంలో గురువారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగా రమణయ్య, సంగా మహేంద్ర, పెరుగు ప్రసాదు, శివయ్య, బీవీ రమణ, కె. మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



కందుకూరులో నివాళి అర్పిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు

స్థానిక సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి బి. సురేష్‌బాబు ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వై. ఆనంద్‌మోహన్, ఉప్పుటూరి మాధవరావు, హుస్సేన్, లక్ష్మీనారాయణ, బాలబ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు. టీడీపీ నేత ఇంటూరి రాజేష్ కార్యాలయం నుంచి పలువురు బీసీ నాయకులు ర్యాలీ నిర్వహించి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆవుల నరసింహారావు, కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి : స్థానిక ఆరుంధతీయపాళెంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బకీరు జాషువా మాట్లాడుతూ పూలే ఆశయాలను ప్రతిఒక్కరూ తప్పక పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బెజవాడ బాలగురవయ్య, బకీరు కిరణ్, నల్లిపోగు హజరత్, మధు, చిన్న, కృష్ణ పాల్గొన్నారు.

కావలి : జ్యోతిరావు పూలే జయంతిని గురువారం కావలిలో ఘనంగా నిర్వహించారు. ముసునూరులోని టీడీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పూలే చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కాగా దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ట్రంకురోడ్డులో ఉన్న పూలే విగ్రహానికి సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి, పలువురు సభ్యులు నివాళులు అర్పించారు.

లింగసముద్రం : జ్యోతిరావు పూలే జయంతిని లింగసముద్రంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా నేతలు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ బాలకోటయ్య, పీ బాలకోటయ్య, అడపా నర్సయ్య, యు నాగేశ్వరరావు, వంకాయలపాటి మాల్యాద్రి, గుళ్ళా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరికలు.. ఊరూరా ప్రచారాలు

మర్రిపాడు, ఏప్రిల్ 11: ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి స్వగ్రామం బ్రాహ్మణపల్లికి చెందిన వైసీపీ నేతలు గురువారం టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే బావ బిజివేముల సురేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు నెల్లూరులోని ఆనం రామనారాయణరెడ్డి నివాసానికి వెళ్లారు. వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు.



మర్రిపాడు : ఆనం సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

కావ్య సమక్షంలో టీడీపీలో చేరిక

కావలి : కావలి రూరల్ మండలం చెన్నాయపాలెం వైసీపీ ఎంపీటీసీతో సహా పలువురు వైసీపీ నాయకులు గురువారం టీడీపీలో చేరారు. చెన్నాయపాలెం మాజీ సర్పంచి మర్రి అంజయ్య, మర్రి శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ మానం విజయనిర్మల, ఆమె భర్త రమేష్‌లు, అన్నగారిపాలెంకు చెందిన కాకు బాబూరావు, సురేష్‌మాలి వారి అనుచరులు టీడీపీలో చేరారు. కావలి 31వ వార్డు వైసీపీ నాయకుడు గన్నవరం దశరథరామయ్య, 18వ వార్డు బీసీ కాలనీకి చెందిన పాశం ఏడుకొండలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరందరికి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఆనం గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

అనంతసాగరం : మండలంలో కలసికట్టుగా పనిచేసి ఆత్మకూరు అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి గెలుపు కోసం పనిచేద్దామని మండల నూతన టీడీపీ అధ్యక్షురాలు మునగపాటి సునీత తెలిపారు. గురువారం చిలకలమర్రిలో ఆగ్రామ నాయకులతో సమావేశం నిర్వహించి పలుసూచనలు చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాలోని నాయకులను, కార్యకర్తలను కలుపుకొనిపోయి పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మునగపాటి సుబ్బారాజు, వెంకటరాజు, సీనియర్ నాయకులు సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

సింగణపల్లిలో టీడీపీ ఇంటింటి ప్రచారం

మర్రిపాడు : మండలంలోని సింగణపల్లిలో టీడీపీ నేతలు గురువారం టీడీపీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరిగి బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలను పంచి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆనం రామనారాయణరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఆరికట్ల జనార్దన్‌నాయుడు, మాజీ ఎంపీపీ కటారి రమణయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు

● **కొండాపురంలో..**

కొండాపురం : ఉదయగిరి నియోజకవర్గ ఎన్డీయే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం మండలకేంద్రంలోని బీసీ కాలనీలో టీడీపీ నేత నర్రా శివన్నారాయణ ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో నాయకులు పోలినేని రమేష్, పీ.చంద్రబాబునాయుడు, బద్దిపూడి మాచర్ల, వీ.మణికుమార్, పీ.వెంకట నరసింహం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి

బిట్రగుంట : టీడీపీ బలోపేతానికే తాము పని చేస్తున్నామని కాంద్ర యువనేస్తం వ్యవస్థాపకుడు కాంద్ర సతీష్‌నాయుడు అన్నాడు. గురువారం ఆయన నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. కావలి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై వీపీఆర్‌తో మాట్లాడినట్లు సతీష్ తెలిపారు. కార్యక్రమంలో మాలేపాటి సుబ్బానాయుడు, గంగినాయుడు, రామసుబ్బానాయుడు, మల్లికార్జున, సురభి శ్రీను, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంద్ర యువనేస్తం సభ్యులు, నాగులవరం, అల్లిమడుగు, ఎస్వీపాలెం, జువ్వలదిన్నె పంచాయతీల నుంచి పలువురు పెద్దలు కూడా వేమిరెడ్డిని కలిసినట్లు సతీష్‌నాయుడు తెలిపారు.

భవిష్యత్ మారాలంటే టీడీపీకి ఓటేయండి

ఉలవపాడు, ఏప్రిల్ 11 : రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీకి ఓటు వేయాలని గురువారం టీడీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టాయి. ఉలవపాడులోని దర్గా సెంటర్‌లో కార్యకర్తలు, నాయకులు కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పొడపాటి సుధాకర్, రాచగల్లు సుబ్బారావు, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, తొట్టెంపూడి మాల్యాద్రి, వాసు,వార్డు మెంబర్ శివ, దాసరి వెంకట్రావు, ఎస్‌కే జిలానీ బాషా, ఎస్‌కే బాబు తదితరులు పాల్గొన్నారు.

కావలి రూరల్‌లో ప్రచారం

కావలి రూరల్ : కావలి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి గురువారం రాత్రి కావలి మండలం కొనదిన్నె, మోర్లవారిపాలెం, మన్నంగిదిన్నెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి మండల పరిశీలకుడు కండ్లగుంట మధుబాబు నాయుడు, జనసేన నాయకుడు సిద్దూ, టీడీపీ నాయకులు ఆవుల రామక్రిష్ణ,ఉప్పాల వెంకట్రావు, వాయిల శీనుబాబు, జంపాని శ్రీనివాసులు, దాసు, ఉప్పాల నారాయణ, దినేష్, మోర్ల సురేష్, మోర్ల వెంకట్రావ్, నాశిన ప్రసాద్, కోసూరి వెంకటేశ్వర్లు, జంపాని వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఇంటూరి సౌజన్య

కందుకూరు : పట్టణంలోని 8వ వార్డు కోటారెడ్డినగర్‌లో గురువారం టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటూరి నాగేశ్వరరావును ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని ఎంపీగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముచ్చు శ్రీను, రావి రాంబాబు, కొచ్చర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు : ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఇంటూరి సౌజన్య



అనంతసాగరంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సునీత



మర్రిపాడులో కరపత్రాలు పంచుతున్న టీడీపీ నేతలు

బంధువుల నుంచి రక్షణ కల్పించండి

జలదంకి, ఏప్రిల్11: తన మామ, బావమరిది కుట్టుబోయిన బాలయ్య, శివక్రిష్ణ, మరికొంతమంది కుటుంబ సభ్యుల నుంచి తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని జలదంకి బీసీకాలనీకి చెందిన మారుబోయిన మధు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 8న తాను ఇంట్లో లేని సమయంతో తన తల్లి రమణమ్మ, పిన్నమ్మ అలివేలమ్మలపై బాలయ్య, శివక్రిష్ణ, చెంచమ్మ, భార్య శివనందినిలు వచ్చి మారణాయుధాలతో దాడి చేసి గాయపరిచారని పేర్కొన్నారు. దాడి చేసిన వారిపై కేసుపెట్టినా చర్యలు తీసుకోలేదన్నారు. ఎస్‌ఐ ఆదిలక్ష్మి విచారించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు.ఈ విషయమై ఎస్‌ఐని వివరణ కోరగా కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

ఆదరిస్తే.. అభివృద్ధికి కృషి చేస్తా!

అల్లూరు, ఏప్రిల్ 11 : తనను గెలిపిస్తే కావలి అభివృద్ధికి కృషి చేస్తానని రిపబ్లిక్ పార్టీ ఇండియా అంబేద్కర్ రిస్ట్ అభ్యర్థి ఎల్లు సాల్మన్‌రాజు అన్నారు. గురువారం ఆయన మండలంలోని ఇందుపూరు గిరిజనకాలనీ, బీసీ కాలనీల్లో పర్యటించి, ప్రచారం చేశారు. కార్యక్రమంలో కోవూరు బాబు, నక్కా గిరి, కప్పల నవీన్ కుమార్, పెండెం మస్తానయ్య, సంతోష్‌కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

'రాకేష్‌పై దాడి గర్హనీయం'

కందుకూరు, ఏప్రిల్ 11: టీడీపీ వాణిజ్య విభాగం నాయకుడు దూండి రాకేష్‌పై మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అనుచరులు దాడిచేయటం గర్హనీయమని టీడీపీ వాణిజ్యవిభాగం కందుకూరు నియోజకవర్గ అధ్యక్షుడు మోదడుగు వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. పోలీసులు సైతం రాకేష్‌నే కొట్టుకుంటూ పోలీస్‌స్టేషన్‌కు తరలించటం దారుణమన్నారు. పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేస్తామన్నారు.

మలిశెట్టి ఈశ్వరమ్మకు పలువురి నివాళి



మలిశెట్టి ఈశ్వరమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కావ్య క్రిష్ణారెడ్డి, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు

కావలి, ఏప్రిల్11: టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు మాతృమూర్తి ఈశ్వరమ్మ ఉత్తరక్రియలు గురువారం కావలి నార్త్ జనతాపేటలోని ఆయన స్వగృహంలో జరిగాయి. కార్యక్రమంలో టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ కావలి మాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడితోపాటు పలువురు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొని ఆమెకు నివాళులు అర్పించారు. అనంతరం మలిశెట్టి వెంకటేశ్వర్లును పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

గుండెమడకలలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

వింజమూరు, ఏప్రిల్ 11 : మండలంలోని గుండెమడకలలో గురువారం అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పూలే జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కిష్టయ్య, పెంచలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సురేష్ మాదిగ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు స్వేచ్ఛ తీసుకొచ్చిన అంబేడ్కర్ విగ్రహాన్ని గ్రామాల్లో నెలకొల్పడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్, ఉదయ్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో పాల్గొన్న నేతలు

ఆదరిస్తే రాళ్లపాడు ఎడమ కాలువ పనులు పూర్తిచేయిస్తా : ఇంటూరి

వలేటివారిపాలెం ఏప్రిల్ 11: రానున్న ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదిస్తే రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగింపు పనులు పూర్తిచేయించేందుకు కృషిచేస్తానని టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని శాఖవరంలో గురువారం ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామదేవత అంకమ్మ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎడమకాలువ పొడిగింపు పనులు పూర్తయితే గ్రామంలోని చెరువుకు సంవృద్ధిగా నీరువచ్చి పంటలు బాగా పండుతాయన్నారు. ఆయన వెంట మాదాల లక్ష్మీనరసింహం, వడ్లమూడి వెంకటరావు, గుర్రం మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

స్వార్థపరులకు జనసేనలో చోటులేదు..

సీతారామపురం, ఏప్రిల్ 11 : స్వార్థపరులకు జనసేనలో చోటులేదని జనసేన ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి బోగినేని కాశీరావు అన్నారు. సీతారామపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఇన్‌చార్జ్ మనుక్రాంత్‌రెడ్డి తన స్వార్థం కోసం వైసీపీలో చేరడం దారుణమన్నారు. అతను వెళ్లిపోవడం వల్ల పార్టీకి వచ్చిన నష్టమేమీ లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు పాలిశెట్టి శ్రీను,విటల నారాయణ,కాశీరత్తయ్యపవన్, మహేష్, పిడుగు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శకునాలపల్లిలో ఆరోగ్య సురక్ష

ఉదయగిరి : మండలంలోని శకునాలపల్లి సచివాలయం వద్ద శుక్రవారం ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి కరీముల్లా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

మద్యం అక్రమ నిల్వలపై నిఘా ఉంచండి

కావలి రూరల్, ఏప్రిల్11: ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మద్యం అక్రమ నిల్వలపై నిఘా ఉంచాలని సెబ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. పట్టణంలోని సెబ్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మద్యం అమ్మకాలు, నిల్వలపై నిఘాపెట్టి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల్లో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ అక్రమ నిల్వలను గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. సమీక్షలో ఏఈఎస్ ప్రభాకర్‌రావు, కావలి, కందుకూరు సెబ్ సీఐలు లక్షణస్వామి, వెంకటేశ్వర్లు, కావలి సెబ్ ఎస్‌ఐ రాజేశ్వరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సెబ్ అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న సెబ్ డిప్యూటీ కమిషనర్

● **మద్యం అక్రమ నిల్వలపై ఉక్కుపాదం**

కలిగిరి : ఎవరైనా మద్యం అక్రమ నిల్వలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సెబ్ రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ ఎన్‌సీ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సెబ్ కార్యాలయంలో కలిగిరి, ఆత్మకూరు, ఉదయగిరి పరిధిలోని సెబ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అధిక సంఖ్యలో మద్యం సీసాలు కలిగి ఉన్నవారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే ప్రభాకరరావు, కలిగిరి, ఆత్మకూరు, ఉదయగిరి సెబ్ సీఐలు వై వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, రమణమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీతారామస్వామి బ్రహ్మోత్సవాల ప్రారంభం

సంగం, ఏప్రిల్ 11: మండలంలోని సిద్దీపురంలో ఉన్న సీతారామస్వామి ఆలయంలో గురువారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అంకురార్పణ, పల్లకీసేవతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.


ఒంగోలులో నమాజ్ చేస్తున్న ముస్లింలు

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ముస్లింలకు అతి ముఖ్యమైన రంజాన్ పండుగను వారు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. బుధవారం సాయంత్రం నెలవంక దర్శనంతో గురువారం రంజాన్ పర్వదినంగా ముస్లిం పెద్దలు నిర్ణయించారు. దీంతో ఉదయం నుంచే జిల్లావ్యాప్తంగా మసీదులు, దర్గాల వద్దకు ముస్లింలు పెద్దసంఖ్యలో చేరుకుని ప్రార్థనలలో పాల్గొన్నారు. ఆయా మసీదులు, దర్గాలకు చెందిన ఇమాంలు వారితో ఖురాన్ పఠనం చేయించారు. ఈ సందర్భంగా చిన్నా పెద్దా వయోభేదం లేకుండా అందరూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అదేవిధంగా పేద ముస్లింలకు వారి శక్తికొద్దీ దానాలను చేశారు.

-ఒంగోలు (కల్చరల్)


మాట్లాడుతున్న స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా

ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు

● స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్‌మిశ్రా

ఒంగోలుక్రైం,ఏప్రిల్ 11 : ప్రజలు ఓటుహక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా పేర్కొన్నారు. గురువారం శాంతిభద్రతల అదనపు డీజీపీ శంఖబ్రత బాగ్చీ, గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిలు కలిసి ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నోడల్ అధికారులు, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నియోజకవర్గాల నైసర్గిక స్వరూపం, భౌగోళిక పరిస్థితులు పోలింగ్ స్టేషన్ల వివరాలు తెలియజేశారు. అనంతరం మిశ్రా మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా చూడాలని కోరారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈవీఎంల రవాణా భద్రత, సిబ్బంది సౌకర్యాలపై పలు సూచనలు చేశారు.

దర్శిలో డిష్యుం..డిష్యుం

● వైసీపీ నాయకుల మధ్య వివాదం

● అభ్యర్థి సమక్షంలోనే మాజీ ఎంపీటీసీపై దాడి

దర్శి ఏప్రిల్ 11 : మండలంలోని జముకులదిన్నె గ్రామ వైసీపీ నాయకుల మధ్య వివాదం ముదిరి గురువారం గొడవకు దారితీసింది. దర్శిలోని వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సమక్షంలోనే ఈ ఘటన జరిగింది. స్థానికుల కథనం మేరకు.. ఎన్నికల విషయమై చర్చించేందుకు జముకులదిన్నె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గోరంట్ల చినకోటేశ్వరరావు, గోగినేని శ్రీనివాసరావు, మాగం రామారావు, బీరం వెంకటేశ్వరరెడ్డి తదితరులు దర్శిలోని వైసీపీ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ బూచేపల్లి ఇరు వర్గాలతో మాట్లాడుతుండగా వెంకటేశ్వరరెడ్డి అనే యువకుడు మాజీ ఎంపీటీసీ గోరంట్ల చినకోటేశ్వరరావుపై దాడిచేశారు. ఈ ఘటనతో నాయకులు ఉలిక్కిపడ్డారు. అభ్యర్థి శివప్రసాద్‌రెడ్డి అతనిని మందలించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

అందుకే నేను ఎమ్మెల్యేగా పోటీచేస్తున్నా..

టంగుటూరు, ఏప్రిల్ 11 : "ఆ నలుగురు నాపై అన్యాయంగా దాడి చేశారు. నాపై దాడి చేసి, ఉద్యోగం పీకివేయడంతో నా బతుకు వీధి పాలైంది. ఇందుకు మూలకారకుడు మంత్రి ఆదిమూలపు సురేష్. అందుకే కొండపి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నా' అని విజ్జం సుజాత చెప్పారు. టంగుటూరు అంబేడ్కర్‌నగర్‌లోని స్వగృహంలో గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. టంగుటూరులోని బీసీ గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్ట్ హిందీ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న తనపై అన్యాయంగా దాడి చేశారని వాపోయారు. తాను గత ఏడాది ఫిబ్రవరి 14న అరగంట ఆలస్యంగా పాఠశాలకు వచ్చానని, అదే రోజు పథకం ప్రకారం మా పాఠశాల వంటపనివారు నలుగురు నాపై మూకుమ్మడిగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై జరిగిన దాడి వెనుక ప్రిన్సిపాల్ కొమ్ము రాజారావు, గురుకుల పాఠశాల భవనం యజమాని ఉన్నారని తెలిపారు. దాడికి ప్రధాన కారణం పాఠశాలల్లో జరిగే ప్రతి సమావేశంలో తాను విద్యార్థుల పక్షం వహించి పాఠశాలలో మౌలిక వసతులపై ప్రశ్నించే దాననని, దానినే వారు పెద్దనేరంగా భావించారని గుర్తు చేశారు. తనపైనే దాడి చేసి తిరిగి తనపైనే ప్రిన్సిపాల్ కౌంటర్ కేసు నమోదు చేయించాడని తెలిపారు. తనపై జరిగిన దాడి, నిందితులకు రక్షణ కల్పిస్తున్న మంత్రి సురేష్ వ్యవహారాన్ని ఎన్నికల ప్రచారంలో ఎండగడతానన్నారు.


మాట్లాడుతున్న సుజాత


సింగరాయకొండ జాతీయ రహదారి పక్కన ఉన్న జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును పరిశీలిస్తున్న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా

వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా

సింగరాయకొండ, ఏప్రిల్ 11 : జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. గురువారం పాతసింగరాయకొండ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై పెరల్స్ డిస్టలరీ వద్ద ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును ఆయన పరిశీలించారు. చెక్‌పోస్ట్ వద్ద ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.. ఎన్ని షిఫ్ట్‌లు పనిచేస్తున్నారు.. రోజుకు ఎన్ని వాహనాలు తనిఖీ చేస్తున్నారు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంటైనర్లను తనిఖీలు చేస్తున్నారా, ఇప్పటి వరకు ఏమైనా నగదును సీజ్ చేశారా.. అని చెక్‌పోస్ట్ సిబ్బందిని ప్రశ్నించారు. లేదని తెలపడంతో ప్రతి కంటైనర్‌ను కూడా ఖచ్చితంగా తనిఖీ చేయాలని ఎస్ఈసీ ఆదేశించారు. వాహనాల తనిఖీలను వీడియో రికార్డింగ్ చేయించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా రూ. 100 కోట్ల విలువైన నగదు, మద్యం, ఇతర సామగ్రిని సీజ్ చేసినట్లు ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, జేసీ ఆర్. గోపాలకృష్ణ, నియోజకవర్గ ఆర్వో కుమార్, కందుకూర్ సబ్ కలెక్టర్ విద్యాధరి, కావలి ఆర్డీవో సీనానాయక్, తహసీల్దార్ భవానీ శంకర్, ఎంపీడీవో నగేష్‌కుమారి, సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై టి. శ్రీరామ్ పాల్గొన్నారు.

ఇదేం పోలీసింగ్

బరితెగించిన అధికారపార్టీ నాయకులు

వంతపాడుతున్న పోలీసులు, అధికారులు

దాడులకు పాల్పడిన వారిపై దాటవేత ధోరణి

బాధితులపైనే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

రిమ్స్‌లో అద్దాలు పగులకొట్టడంపై మరో కేసు

ప్రభుత్వ ఆస్పత్రి వర్గాలపైనా అధికార ఒత్తిళ్లు



ఒంగోలులో వైసీపీ రౌడీ రాజకీయం రోజురోజుకు శ్రుతిమించుతోంది. బుధవారం రాత్రి నగరంలో టీడీపీ నాయకులతోపాటు, సామాన్యులపైనా దాడి చేసి, నానాబీభత్సం చేశారు. ఏకంగా రిమ్స్‌లోనే వీరంగం సృష్టించారు. పైగా ఆ పార్టీ నేతలు తిరిగి తెలుగుదేశం పార్టీ వారిపైనే కౌంటర్‌గా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించారు. దీనికి పోలీసులు వత్తాసు పలుకుతూ వారు ఫిర్యాదు ఇచ్చిందే తడవుగా కేసు నమోదు చేయడం విమర్శలకు తావిస్తోంది. ఇదంతా చూస్తుంటే దొంగే.. దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఒంగోలు(క్రైం), ఏప్రిల్ 11 : ప్రచారంలో వలంటీర్ ఎందుకున్నారని ప్రశ్నించినందుకు సామాన్య కుటుంబాన్ని చితకబాది కౌంటర్ ఎటాక్ చేయడం నగరంలో చర్చనీయాంశంగా మారింది. బాధితులతోపాటు వారికి అండగా ఉండేందుకు వచ్చిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఒంగోలులో బుధవారం రాత్రి జరిగిన దౌర్జన్యకాండపై పోలీసులు తీసుకున్న చర్యలు విమర్శలకు తావిస్తున్నాయి. కొందరు పోలీసు అధికారుల ఒంటెత్తు పోకడలు, అధికారపార్టీ స్వామిభక్తి పరాయణం మితిమీరిపోయాయి అనడానికి రిమ్స్ రగడే ఉదాహరణ. వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు కావ్యారెడ్డి ప్రచార నిమిత్తం స్థానిక సమతానగర్ వెళ్లారు. అక్కడ హేమశ్రీ అపార్ట్‌మెంట్‌లో సీహెచ్.ప్రభావతి ఇంటికి వెళ్లగా వారి వెంట వలంటీర్ సుజనప్రియ ఉన్నారు. వలంటీర్‌గా పనిచేస్తున్న మీరు ఎలా రాజకీయ పార్టీలకు ప్రచారం చేస్తారు అని కుటుంబం ప్రశ్నించింది. దీంతో వలంటీర్ 'నా ఇష్టం నేను ప్రచారం చేస్తాను, నేను పోస్టుకు రాజీనామా చేశాను. అయితే ఏంది' అంటూ ఆమె దురుసుగా సమాధానం ఇచ్చింది. అంతేకాదు మీకు పథకాలు ఎలా వస్తాయో చూస్తానంటూ ప్రభావతిని బెదిరించింది. అయితే తాము ఉద్యోగులమని, ఏ పథకం తమకు రాదని చెప్పడంతో పక్కనున్న వారు రెచ్చిపోయారు. అదేసమయంలో 38వ వార్డు కార్పొరేటర్ భర్త గోలి తిరుపతిరావు, వైసీపీ నేత గంటా రామానాయుడు, వర్డు శేషయ్య, తమ్మినేని మాధవి, బాంబుల సాయితోపాటు సుమారు ముప్పై మంది అనుచరులు ఒక్కసారిగా ఆ కుటుంబంపై దాడి చేసి గాయపరిచారు. అదేసమయంలో అక్కడకు చేరుకున్న టీడీపీ నాయకుడు మేడికొండ మోహన్‌రావుపైనా వైసీపీ మూకలు విచక్షణా రహితంగా దాడిచేసి గాయపరిచారు.

గాయపడ్డ వారిని పట్టించుకోకుండా..

ఈ మేరకు దాడి విషయం తెలిసి ఒంగోలు టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్‌రావు ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. వారిని వెంటపెట్టుకొని ఎస్పీ సుమిత్ గరుడ్‌ని కలిసి దాడి గల కారణాలను వివరించారు. వైసీపీ నాయకుల వలన తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని ప్రభావతి కోరారు. అనంతరం రిమ్స్‌లో చేరి అవుట్ పోస్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే సమతానగర్‌లో దాడి చేసిన వైసీపీ మూకలు ముందుగానే రిమ్స్‌కు చేరి అడ్మిట్ అయ్యాయి. టీడీపీ నాయకులైన మేడికొండ మోహన్‌రావు , క్యాట్‌రాము, దుర్గ, ప్రభావతి, మంత్రి శ్రీనివాసరావు, మరి కొందరు వచ్చి వలంటీర్ సుజన ప్రియ మరో ముగ్గురు యువకులపై దాడిచేసి కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రక్తగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి కంటే ముందుగా వలంటీర్ సుజనప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాధితులపైన ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడం విమర్శలకు తావిస్తోంది. బుధవారం రాత్రి జరిగిన ఘటనపై మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. వలంటీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 36మంది టీడీపీ నాయకులపైన ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. అదేవిధంగా రక్తగాయాలతో ఆసుపత్రికి వెళ్లిన ప్రభావతి, మోహన్‌రావులు ఇచ్చిన ఫిర్యాదులకు సంబంధించి 30మంది వైసీపీ వారిపై దాడి కేసు నమోదు చేశారు. బాధితులు తీవ్రంగా గాయపడిన సరే వారి ఇచ్చిన ఫిర్యాదును కేవలం కొట్లాట కేసుగా పెట్టారు. అందుకు కౌంటర్‌గా వలంటీర్ ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్సీ, ఎస్టీ కేసుగా ఒంగోలు తాలూకా పోలీసులు నమోదు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రిమ్స్‌లో అద్దాలు పగులగొట్టడంపై మరో కేసు

బాధితులకు చికిత్స చేయించడానికి దామచర్ల రిమ్స్‌కు వెళ్లారు. కొద్దిసేపు తరువాత తమ కార్యకర్తలకు దెబ్బలు తగిలి ఆసుపత్రిలో ఉన్నారని బాలినేని శ్రీనివాసరెడ్డి తన అనుచరులతో అక్కడకు చేరుకున్నారు. దీంతో ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. బాలినేని, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి దౌర్జన్యంగా క్యాజువాలిటీలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. వందలసంఖ్యలో తన అనుచరులతో దూసుకురావడమే కాకుండా అక్కడ క్యాజువాలిటీ ప్రధాన ద్వారం వద్ద ఉన్న అద్దాలను పగులగొట్టారు. ఈ మేరకు జీజీహెచ్ సూపరింటెండెంట్ నాయక్ ఒంగోలు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్యాజువాలిటీ వద్ద అద్దలు పగలడానికి కారణం వైసీపీ, టీడీపీ నాయకులు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా తమ విధులకు ఆటంకపరిచారని తెలిపారు.

విచారణాధికారిగా దిశ డీఎస్పీ

సమతానగర్ వద్ద జరిగిన ఘటనపై ఇరువర్గాలు ఇచ్చిన కేసులు నమోదు చేశామని ఎస్పీ జి.సుమిత్ సునీల్ తెలిపారు. ఈ రెండు కేసులు సమగ్ర విచారణ కోసం దిశ డీఎస్పీని ప్రత్యేక అధికారిగా నియమించామన్నారు. అదేవిధంగా రిమ్స్ వద్ద జరిగిన ఘటనపై అక్కడ విధులలో ఉన్న డాక్టర్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒంగోలు వన్‌టౌన్‌లో కేసు నమోదు అయిందని, ఆ కేసుకు సంబంధించి చీమకుర్తి సీఐని విచారణాధికారిగా నియమించినట్లు పేర్కొన్నారు.


రిమ్స్ ఘటనపై ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నేతలు

ఆడవాళ్లను అడ్డుపెట్టుకుని రాజకీయాలా!

సానుభూతి కోసం దిగజారుడు పనులు

బాలినేని విమర్శలపై మీడియా సమావేశంలో దామచర్ల ధ్వజం

పాల్గొన్న ఎంపీ మాగుంట

ఒంగోలు (కార్పొరేషన్), ఏప్రిల్ 11 : ఓటమి తప్పదన్న భయంతో ప్రజల్లో సానుభూతి కోసం ఆడవాళ్లను అడ్డుపెట్టుకుని దిగజారుడు రాజకీయాలు చేయడం బాలినేనికి అలవాటుగా మారిందని, మహిళలను అవమానించి, కించపరిచి మాట్లాడటం తెలుగుదేశం పార్టీ సంస్కృతి కాదని టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ స్పష్టం చేశారు. గురువారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎంపీ మాగుంటతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఒంగోలులో బుధవారం జరిగిన గొడవలకు వైసీపీ మూకలే కారణమన్నారు. సమతానగర్‌లో బాలినేని కోడలు ఇంటింటి ప్రచారం చేస్తున్న సంగతి కూడా తమకు తెలియదన్నారు. తాము 21వ డివిజన్‌లో పార్టీ చేరికల్లో ఉండగా, తమ పార్టీ నాయకుడు మేడికొండ మోహన్‌రావుపై ఉద్దేశపూర్వకంగా దాడి చేశారని ఆయన అన్నారు. స్థానిక హిమశ్రీ అపార్ట్‌మెంట్‌లోకి ప్రచారం కోసం వైసీపీ శ్రేణులు వెళ్లగా, వారితో పాటు వలంటీర్ ఉండటాన్ని అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే ప్రభావతి గుర్తించి ప్రశ్నించారన్నారు. అయితే దీనిని అవమానంగా భావించిన వారు ప్రభావతి కుటుంబ సభ్యులపై దాడి చేయడంతో గందరగోళ పరిస్థితి ఎదురైందన్నారు. అయితే విషయం తెలుసుకున్న మోహన్‌రావు పరామర్శించేందుకు ఆ సమీపంలో ఉండగా, ఒక్కసారిగా వైసీపీ కార్యకర్తలు ముప్పై మంది దాడి చేశారని ఆ విషయాన్ని అక్కడున్న వారందరు గుర్తించారన్నారు. వాస్తవాలు తెలియకుండా నోరు పారేసుకుని మాట్లాడితే సహించేది లేదని తెలిపారు. రౌడీయిజం చేస్తే ఓట్లు రాలుతాయని భ్రమలో బాలినేని ఉన్నాడని ఆయన అన్నారు. గత ఎన్నికల సమయంలో కమ్మపాలెం ఘటన వైసీపీ ట్రాప్ అన్నారు. రెచ్చగొట్టి ఘర్షణకు దారితీసేలా చేశారన్నారు. ఘటన జరిగే సమయంలో తాను ఒంగోలులో లేనని, తాను వుంటే తమ పార్టీ వారికే సర్దిచెప్పి పంపేవాడినన్నారు, అప్పుడు గొడవలు సృష్టించి, టీడీపీపై నిందలు మోపి, జనాన్ని నమ్మించిన సానుభూతి పొందిన బాలినేని మరోసారి అదేతరహా కుల రాజకీయాలు చేస్తే ప్రజలు నమ్మరని ధ్వజమెత్తారు. సమతానగర్, రిమ్స్ వద్ద జరిగిన ఘర్షణలో వైసీపీ చేసిన అరాచకం ప్రజలు గమనిస్తున్నారన్నారు. తమ పార్టీ వాళ్లు బాలినేని కోడలిని అవమానపరిచారు అని నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమన్నారు. మహిళలను గౌరవించే సంస్కృతి తమదన్నారు. అవసరమైతే అదే ఇంటి వద్దకు తాను కూడా వస్తానని, తమపై చేస్తున్న ఆరోపణలు నిరూపించాలన్నారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని దామచర్ల హెచ్చరించారు. ప్రజలు కూడా వాస్తవాలను గుర్తించాలని, ఇలాంటి గూండా పార్టీలకు ఓటు వేస్తే భవిష్యత్‌లో ఎదురయ్యే పరిణామాలు ఎలా ఉంటాయో ఒక్కసారి గమనించాలని దామచర్ల ఓటర్లకు హితవుపలికారు. సమావేశంలో మాజీ మునిసిపల్ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, పలువురు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దామచర్ల, పక్కన మాగుంట

ఆ ఇద్దరు సీఐలపై చర్యలు తీసుకోండి

ఒంగోలు ఘటనలో వైసీపీకి అండగా నిలిచిన భక్తవత్సల్‌రెడ్డి, లక్ష్మణ్‌లు

ఎన్నికల ప్రధాన అధికారి మీనాకు ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు

బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎస్ఈసీ హామీ

సింగరాయకొండ, ఏప్రిల్ 11 : ఒంగోలులో టీడీపీ నేతలపై వైసీపీ మూకల దాడి, రిమ్స్ వద్ద బుధవారం రాత్రి చోటుచేసుకున్న ఘటనలను నియంత్రించడంలో తాలూకా, వన్‌టౌన్ సీఐలు భక్తవత్సల్‌రెడ్డి, మర్రి లక్ష్మణ్‌లు వైఫల్యం చెందారని.. పైగా వైసీపీ నాయకులకే వారు అండగా నిలిచారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్‌మీనాకు టీడీపీ ఒంగోలు నియోజకవర్గ రిప్రజెంటేటర్ పొనకల అనిల్‌కుమార్ ఫిర్యాదు చేశారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన ఇరువురు సీఐలను విధుల నుంచి తొలగించాలని, దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు. గురువారం సింగరాయకొండ జాతీయ రహదారిపై జిల్లా సరిహద్దు చెక్‌పోస్టు తనిఖీ చేయటానికి వచ్చిన మీనాను ఒంగోలు టీడీపీ బృంద సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఈసీకి ఆ వరుస ఘటనల గురించి వివరించారు. సమతానగర్‌లోని చప్పిడి ప్రభావతి కుటుంబ సభ్యులపై, అనంతరం మేడికొండ మోహన్‌రావుపై వైసీపీ చేసిన విచక్షణారహిత దాడిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ దాడిలో గాయపడిన వారిని తీసుకొచ్చి రిమ్స్‌లో వైద్యం చేయిస్తున్న తరుణంలో 400 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు రిమ్స్‌లోకి చొచ్చుకొచ్చారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ పోలీస్ సిబ్బంది ఉన్నా వారిని నియంత్రించలేదని, అలాగే సీఐలు భక్తవత్సల్ రెడ్డి, లక్ష్మణ్ దగ్గర ఉండి వైసీపీ మూకలను లోపలకు పంపించారని మీనాకు వివరించారు. ఆసుపత్రి అద్దాలను పగలగొట్టి, టీడీపీ నాయకులను అసభ్యకరంగా తిడుతూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి నానా దుర్భాషలాడుతున్నా కనీసం ఆపే ప్రయత్నమూ చేయలేదన్నారు. రిమ్స్ లోపల తమ పార్టీ నేతలు ఉన్న సమయంలోనే వైసీపీ నేతలను లోపలకు పంపించారని చెప్పారు. విధి నిర్వహణలో వైఫల్యం చెందిన ఇరువురిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మీనా స్పందిస్తూ జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సమిత్ సునీల్‌తో ఒంగోలు ఘటనపై మాట్లాడామన్నారు. ఎన్నికల స్టేట్ స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపిక్ మిశ్రా ఘటనపై పూర్తి విచారణ చేపడతారని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

టీడీపీలోకి ఊళ్లకు ఊళ్లు

» హనుమంతునిపాడు, సీఎస్‌పురం మండలాల్లో భారీగా చేరికలు

» వైసీపీని వీడిన వందలాది కుటుంబాలు

» ఉగ్ర కోసం ఒక్కటైన మామా, అల్లుడు

కనిగిరి, ఏప్రిల్ 11 : కనిగిరి నియోజకవర్గంలో వైసీపీని వీడి కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో వందలాది కుటుంబాలు చేరుతున్నాయి. డాక్టర్ ఉగ్ర ఎంతో వ్యూహంగా అడుగులు వేస్తున్నారు. పాతవారిని కలుపుకొని పోతూనే కొత్తవారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. కనిగిరి ప్రాంతాభివృద్ధి జరగాలంటే ఉగ్ర గెలవడం ఎంతో అవసరమని భావించిన రాజకీయ ఉద్ధండులు కూడా డాక్టర ఉగ్ర చెంతకు చేరుతున్నారు. ఆయన గెలుపుకు కృషి చేస్తామని బాహాటంగా ఏ పదవులు ఆశించకుం డా సంపూర్ణ మద్దతు ప్రకటించడం రాష్ట్రంలోనే కనిగిరి నియోజకవర్గం ప్రత్యేక చర్చగా మారింది. దీంతో వైసీపీ క్యాంపు టెంట్‌లో గుబులు మొదలైంది. నాలుగు నెలలుగా స్వచ్ఛందంగా వేలాది కుటుంబాలు వైసీపీని వీడి ఉగ్రకు మద్దతు పలుకుతున్నాయి. చేరినవారంతా బాధ్యతగా గ్రామాల్లో తిరుగుతూ టీడీపీ పథకాలపై ప్రచారం చేస్తున్నారు.


వైసీపీని వీడి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన మహ్మదాపురం గ్రామస్థులు

హనుమంతునిపాడు, సీఎస్‌పురంలో ..

హనుమంతునిపాడు మండలంలోని మహ్మదాపురంలో బుధవారం రాత్రి మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి (ఎస్టీఆర్) ఆధ్వర్యంలో వైసీపీని వీడి ఉగ్ర సమక్షంలో 100 కుటుంబాలు, సీఎస్‌పురం మండలంలోని 73 కుటుంబాలు టీడీపీలో చేరాయి. అదేవిధంగా సీఎస్‌పురం మండలంలోని రేగచెట్లపల్లి గ్రామానికి చెందిన 10కుటుంబాలు, లక్ష్మీనరసాపురం గ్రామానికి చెందిన 63కుటుంబాలు వైసీపీని వీడి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి డాక్టర్ ఉగ్ర పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

ఉగ్ర గెలుపునకు కృషి చేస్తాం

సుదీర్ఘ అనుభవం ఉన్న రాజకీయ నేత మాజీ ఎంపీపీ, పోతు కొండారెడ్డి బుధవారం రాత్రి డాక్టర్ ఉగ్ర సమక్షంలో వైసీపీని వీడి టీడీపీకి మద్దతు ఇస్తూ ఆయన గెలుపుకు కృషి చేసామని ప్రకటించారు. టీడీపీలో బలమైన నేతగా ఉన్న మండలపార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, పోతుకొండారెడ్డి మామా అల్లుళ్లు కాగా ఒకే ప్రాంతానికి చెందిన వారు కావడం విశేషం. ప్రస్తుతం మామా అల్లుళ్లు ఒక్కటై డాక్టర్ ఉగ్ర గెలుపునకు కృషి చేస్తామని ముందు కొచ్చారు.

దళితుల సంక్షేమం టీడీపీతోనే..

అంబేడ్కర్ నగర్‌లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వామి

టంగుటూరు, ఏప్రిల్ 11 : దళితుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చెప్పారు. టంగుటూరు అంబేడ్కర్ నగర్‌లో గురువారం నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ సామాజిక వర్గాల పిల్లల నుంచి పెద్దల వరకు అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం తీవ్రంగా పాటుపడిందని, వారి భవిష్యత్ ప్రణాళిక సాధనకు కృషి చేసిందని చెప్పారు. షెడ్యూల్ కులాల పిల్లల విద్యాభ్యాసానికి ప్రత్యేక సొసైటీని నెలకొల్పి కృషి చేసిందన్నారు. పెరిగిన ఎస్సీ జనాభా కోసం అప్పటి వరకు ఉన్న 14శాతం రిజర్వేషన్లను 15శాతానికి పెంచింది టీడీపీ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అరాచకాలను అరికట్టేందుకు కోర్టులోని కేసులు త్వరగా పరిష్కరించేలా టీడీపీ ప్రభుత్వం 22 మొబైల్ కోర్టులు, 23 ప్రత్యేక కోర్టులను మంజూరు చేసిందన్నారు.. దళిత యువతను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, సబ్‌ప్లాన్ నిధుల వినియోగం, భూమి కొనుగోలు పథకం, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల నియామకం, ఎస్సీ, ఎస్టీ కారుణ్య నియామకాలు, ప్రమోషన్లలో రిజర్వేషన్లు, భవన నిర్మాణ కార్మికులకు ప్రోత్సాహకాలు, జగ్జీవన్ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం అమలు పరిచి దళితుల ఉద్ధరణకు పాటుపడినట్లు తెలిపారు


ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో హారతి అందుకుంటున్న ఎమ్మెల్యే స్వామి, జయంత్‌బాబు, చంద్ర, విజయకుమార్